



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 3 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 162

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బ. దశమి రా.8.30, శతభిష రా.9.35, వర్జ్యం ఉ.5.53 నుంచి 7.23 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.08.05 నుంచి 8.56 వరకు తిరిగి మ 12.21 నుంచి 1.12



ఏపీలో పోలింగ్‌కు

## ఏర్పాట్లు పూర్తి

- ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా
- ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు
- ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు
- రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు
- 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు

2లో

మండుతున్న ఎండలు

## భానుడి ప్ర'కోపం'



- నిర్మానుష్యంగా హైదరాబాద్ రోడ్లు
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు

2లో

రాహుల్‌ను పిఎం చేసేందుకు

# పాకిస్తాన్ ప్రయత్నాలు

- అందుకే పాకిస్తాన్ మాజీ మంత్రి ప్రశంసలు
- కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ అభిమాని అని తేటతెల్లం
- బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రువు కోరుకుంటోంది
- గుజరాత్‌లోని ఆనంద్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ ఆగ్రహం



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పాకిస్తాన్ మాజీ మంత్రి చౌదరి ఫవాద్ హుసేన్ ప్రశంసలు కురిపించడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు

6లో

# సీబీఐపై మా కంట్రోల్ లేదు

- సుప్రీం కోర్టుకు తేల్చి చెప్పిన కేంద్రం
- సీబిఐ దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదు
- రాజ్యాంగంలో ఆర్టికల్ 131 ప్రకారం మా అనుమతి తప్పనిసరి
- కేంద్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్



6లో

సీబీఐపై తమ కంట్రోల్ ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తేల్చిచెప్పింది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 131 ప్రకారం ఈ కేసు వేసింది. సీబీఐకి ఇచ్చిన సాధారణ సమ్మతిని రాష్ట్రం ఉపసంహరించుకున్నా దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమ రాష్ట్రంలో కేసులను దర్యాప్తు చేస్తోందని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం తరవున సుప్రీంకోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనానికి రాజ్యాంగంలోని 131వ అధికరణం రాజ్యాంగంలోని అత్యంత పవిత్రమైన అధికార పరిధి అని, అందులోని నిబంధనలు ఉండవని చెప్పారు.



## నెలలో ప్రజా ప్రభుత్వం వస్తోంది

- 5కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం
- అప్పుడు బాబాయి శవం... ఈసారి ఎవరి శవం లేస్తుందో!
- టైమ్, డేట్ ఫిక్స్ చేయి... ఎవరు ముసలోడో తేల్చేద్దాం
- చిత్తూరు జిల్లాను క్యాన్సర్‌లా పీడిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబం
- చంద్రగిరి యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

2లో

## ప్రజ్వల్ ఓ మాస్ రేపిస్ట్

- 400 మంది మహిళలపై అఘాయిత్యం
- రాహుల్ సంచలన ఆరోపణలు
- అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరుతున్న ప్రధానమంత్రి
- దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

బీజేపీకి వేసే ప్రతి ఓటు

## రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది



- రాజ్యాంగాన్ని సమూలంగా మార్చు చేయాలని బీజేపీ చూస్తోంది
- రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదు
- విద్యాభివృద్ధికి బీజేపీ ఎటువంటి కృషి చేయలేదు
- కేంద్ర మంత్రివర్గంలో గోండులకు బీజేపీ స్థానం ఇవ్వలేదు : సీఎం రేవంత్ రెడ్డి

6లో

దిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆటలు, తెలంగాణలో సాగవని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు.

ముస్లింల 4 శాతం

## రిజర్వేషన్ కాపాడతాం



- కూటమి మేనిఫెస్టో కళ కళ.. జగన్ మేనిఫెస్టో వెలవెల
- మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నేరవేర్చానన్న జగన్ మద్యం నిషేధం అమలు చేశాడా?
- సీపీఎస్ రద్దు చేశాడా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? అంటూ 2019 వైసీపీ మేనిఫెస్టో చూపిస్తూ ప్రశ్నించిన చంద్రబాబు
- పీఎం బటన్ నొక్కినా ఏనాడు జగన్‌లా ప్రచారం చేసుకోలేదు
- రాయచోటి ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

2లో

కడప ఎవరి ఇలాకా కాదు. ఏ పెత్తందారు కింద బానిసలుగా పని చేయాల్సిన అవసరం లేదు. మే 13న గెలువు మనదే. అభివఎద్ధికి వునాది వేసుకోవాలి. సైకో జగన్ రాయచోటికి ఏమైన పనులు చేశారా? కనీసం కడపలో స్టీల్ ప్లాంట్ వచ్చిందా? కడప జిల్లాల్లో ఒక్క సాగు నీటి ప్రాజెక్టునైనా పూర్తి చేశాడా? కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి మేలు చేసిన వ్యక్తి. ఎంపీ అయితే కేంద్రంలో ఉండి పనులు చేస్తారు. కడప జిల్లాలో కరువు ఉందని అధికారులు చెబితే పట్టించుకోలేదు. 99 శాతం హామీలు అమలు చేయలేదు. జగన్మోహన్ రెడ్డికి సున్నా మార్కులు ప్రజలు వేశారు. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? ఆదాయం పెరిగిందా? ఖర్చులు తగ్గాయా? జీవన ప్రమాణాలు పెరిగాయా? ఇది ఒక కూతలు ప్రభుత్వం.

## అంతా ఇంతే!




పాక్ ఫండ్స్ ఇస్తున్నారని కూడా ప్రచారం చేసుకుందాం సార్

పాలకొండను

## బంగారు కొండగా మారుస్తా

- జగన్‌కు ఒక్కచాన్సు ఇచ్చారు కదా.... మళ్లీ ఇవ్వొద్దు
- అభ్యర్థిస్తున్నా... అర్థిస్తున్నా
- కూటమి అభ్యర్థులను గెలిపించండి
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

రానున్న స్వార్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పాలకొండను బంగారు పాలకొండగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. గురువారం పాలకొండ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో, సభకు పవన్ హజరయ్యారు. విపి రాజుపేట జంక్షన్ దగ్గర హెలీప్యాడ్లు దిగి అక్కడ నుంచి రోడ్ షోలో వడమ జంక్షన్కు చేరుకుని మాట్లాడారు. సిక్కోలు యాస, భాష మనుషుల్లో జీవన సరిళిలో కలుస్తుంది.. స్వచ్ఛమైన మాటతో.. విప్లవం రగల్చే యాష సిక్కోలది.. ఈ జిల్లాలోనే స్ఫూర్తి నాయకుడు కోడి రామ్మూర్తి వుట్టిన గెడ్డ అని ఈ జిల్లాలోనే



2లో

## రేవంత్ రెడ్డికి శిక్ష తప్పదు

- అమిత్ షా ఫేక్ వీడియో పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే... వదిలే ప్రసక్తే లేదు: కిషన్ రెడ్డి
- ఫేక్ వీడియోలో ఎవరి ప్రమేయం ఉన్నా ఊచలు లెక్కపెట్టక తప్పదని హెచ్చరిక
- కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు నాలుగు నెలల్లోనే విసిగిపోయారన్న కిషన్ రెడ్డి
- తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప ఏమీ ఇవ్వనన్న రేవంత్ రెడ్డి నెత్తిన పెట్టుకున్నారని ఎద్దేవా
- తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్న



6లో



## మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూడను

● అండగా ఉంటా-పని చేసి చూపుతా
● ముస్లిం సంఘాల నేతలకు సుజనా హామీ
● సుజనాకు మద్దతు ప్రకటించిన మైనారిటీ నేతలు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మైనారిటీలను తాను ఓటు బ్యాంకుగా చూడబోనని, వారిలో ఒకడిగా ఉండి అన్ని సమస్యలను పరిష్కరి స్తానని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. సుజనా చౌదరిని ముస్లిం సంఘాల నేతలు కలుసుకున్నారు. సుజనాను అభినందిం చారు. వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజక వర్గంలో ముస్లింల కోసం చేపట్టబోయే కార్యాచరణను సుజనా వివరిం చారు. ప్రతి డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేసి. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మైనారిటీ మహిళలు సొంతంగా ఎది గేలా రుణాలు ఇప్పించే చర్యలు తీసుకుంటామని, ప్రతిభ ఉన్న మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లేలా సాయం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కరి స్తానని భరోసా ఇచ్చారు. తాను మాట తప్పి పని చేయకపోతే ఎవరైనా ప్రశ్నిం చవచ్చని సుజనా స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కొన్ని పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి ముస్లిం,, క్రిస్టియన్, ఎండోమెంట్ ఆస్తులను కాపాడతామన్నారు. తనను గెలిపిస్తే, పని చేసి చూపిస్తానన్నారు. ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా నిలిచేలా ముస్లిం సమాజానికి అండగా ఉంటామని సుజనా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, పలువురు మైనారిటీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ముస్లింల 4 శాతం రిజర్వేషన్ కాపాడతాం

● కూటమి మేనిఫెస్టో కళ కళ..జగన్ మేనిఫెస్టో వెలవెల ● మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నేరవేర్చానన్న జగన్ మద్యం నిషేధం అమలు చేశాడా? ● సీపీఎస్ రద్దు చేశాడా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? అంటూ 2019 వైసీపీ మేనిఫెస్టో చూపిస్తూ ప్రశ్నించిన చంద్రబాబు ● పీఎం బటన్ నొక్కినా ఏనాడు జగన్‌లా ప్రచారం చేసుకోలేదు
● రాయచోటి ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు
● పట్టాదారు పాస్ పుస్తకాలపై నీ బొమ్మ ఎందుకు జగన్ అంటూ ప్రశ్నించిన చంద్రబాబు



రాయచోటి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి. : కడప ఎవరి ఇలాకా కాదు. ఏ పెత్తందారు కింద బానిసలుగా పని చేయాల్సిన అవసరం లేదు. మే 13న గెలువు మనదే. అభివృద్ధికి వునాది వేసుకోవాలి. సైకో జగన్ రాయచోటికి ఏమైన పనులు చేశారా? కనీసం కడపలో స్టీల్ ప్లాంట్ వచ్చిందా? కడప జిల్లాల్లో ఒక్క సాగు నీటి ప్రాజెక్టునైనా పూర్తి చేశాడా? కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి మేలు చేసిన వ్యక్తి. ఎంపీ అయితే కేంద్రంలో ఉండి పనులు చేస్తారు. కడప జిల్లాలో కరువు ఉందని అధికారులు చెబితే పట్టించుకోలేదు. 99 శాతం హామీలు అమలు చేయలేదు. జగన్మోహన్ రెడ్డికి సున్నా మార్కులు ప్రజలు వేశారు. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? ఆదాయం పెరిగిందా? ఖర్చులు తగ్గాయా? జీవన ప్రమాణాలు పెరిగాయా? ఇది ఒక కూతలు ప్రభుత్వం.

**2019 ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి తరువాత గుద్దులు గుద్దారు:** నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయి. ఐదేళ్లల్లో 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. క్వార్టర్ రూ.60 నుంచి రూ.200కి అమ్ముతున్నారు. అంటే రూ.140 ఎవరి జేబులోకి వెళుతుంది. సైకో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలస్ కి పోతుంది. నాశిరకం మద్యం అమ్ముతున్నారు. తమిళనాడు, తెలంగాణలో నాణ్య మైన మద్యం ఇక్కడ దొరకడం లేదు. అంతా జే బ్రాండ్లు వచ్చేశాయి. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చానని జగన్ చెబుతున్నారు. మద్యపాన నిషేదం చేశాకో ఓటు అడుగుతానన్నాడు? చేశాడా? మేనిఫెస్టోలో కూడా పెట్టారు. ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానన్నాడు. పీఆర్సీ, ఇంటిరీయమ్ రిలీఫ్ ఇస్తానన్నాడు చేశాడా? జాబ్ క్యాలెండర్, డీఎస్సీ పెట్టాడా? ఉద్యోగాలు వచ్చాయా? జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలి. రాష్ట్రాన్ని గంజాయి మయం చేసిన దుర్మార్గుడు జగన్. జర్నలిస్టులు, ఉద్యోగస్థులకు ఇళ్లు కట్టిస్తానన్నాడు కట్టించాడా? ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టిలకు పనుల్లో 50 శాతం రిజర్వేషన్ అన్నాడు ఇచ్చాడా? 2019 ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి వరాలు ఇచ్చాడు అధికారంలోకి వచ్చాక బాధుడే బాదుడు, గుద్దుడే గుద్దుడు.

**భూమి మీది బొమ్మ జగన్ దా?:** పట్టాదారు పాస్ వుస్తకంపైన ఏ నాడైనా ఏ ముఖ్యమంత్రి అయినా బొమ్మలు వేసుకున్నామా? కాని జగన్ మాత్రం పట్టాదారు పాస్ వుస్తకంపై బొమ్మ వేసుకుంటున్నాడు. పత్రాలు ప్రజలవి బొమ్మలు జగన్ వా? ఆస్తి నాదా జగన్ దా అని వైసీపీ నాయకులను ప్రశ్నించాలి. జగన్ లాండ్ గ్రాబియింగ్ యాక్ట్ తీసుకువస్తున్నారు. ఇది వస్తే మీ భూమి మీది కాదు. అన్ని కంప్యూటర్ ఉంటాయి. ఒరిజినల్ కాపీలు తన దగ్గర ఉంచుకొని డూప్లికేట్లు ప్రజలకు ఇస్తారంటా అవి ఇస్తే తగలబెట్టండి మేం అధికారంలోకి వచ్చాక వాటన్నింటిని వెనక్కి ఇప్పిస్తాం.

**అవినాష్ రెడ్డి పిల్లాడైతే బడికి పంపాలి గాని పార్లమెంట్ కి ఎందుకు?:** హూ కిల్డ్ బాబాయ్. ఎవరు చంపారో ప్రజలందరికి తెలుసు. పక్కనే నిందితుడిని పెట్టుకొని పాపం పిల్లవాడు అని జగన్ అంటున్నారు. పిల్లవాడు అయితే పలకా, బలపం ఇచ్చి బడికి పంపాలి గాని పార్లమెంట్ కి పంపిస్తారా? మళ్లీ జగన్ వస్తే మీ ఊరికి గొడ్డలి వస్తుంది. ఒంటిమిట్టలో చేనేత కార్మికుడి భూమి రికార్డులు మార్చేస్తే ఎవ్వరూ సమాధానం చెప్పకపోవడంతో ఏం చేయలేక కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల ప్రాణాలకు భద్రత లేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి సైకో జగన్.

**పీఎం బటన్ నొక్కినా ఏనాడు జగన్ లా ప్రచారం చేసుకోలేదు:** ఎన్నికల ప్రజా మేనిఫెస్టో తెచ్చాం. సకల జనులకు న్యాయంతో గలగలలాడుతుంది. జగన్ మేనిఫెస్టో వెలవెలబోతుంది. దమ్మున్న మేనిఫెస్టో మనది. ఏమీ లేకుండా ఎత్తిపోయిన మేనిఫెస్టో సైకో జగన్ ది. సంపద సృష్టించడం తెలియాలి. ఆదాయం తెచ్చి ప్రజలకు పంచాలి. కానిజగన్ మాత్రం బటన్ నొక్కాలి అంటున్నారు. ఆ మాత్రం బటన్ నొక్కేందుకు జగన్ రెడ్డి కావాలా? ముఖ్యమంత్రి అయితే పేదల జీవన ప్రమాణాలు పెంచాలి, పిల్లలను బాగా చదవించాలి, ప్రాజెక్టులు కట్టించాలి. ప్రధాన మంత్రి కూడా బటన్ నొక్కుతూనే ఉంటూరు కాని ఆయన ఎక్కడా చెప్పలేదు.

**ఆరోగ్య శ్రీకి బకాయిలు పెట్టడంతో ఆసుపత్రులు పేషెంట్లని చూడని పరిస్థితి:** ప్రతి ఒక్కరికి పింఛన్ తెచ్చాం. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకు పింఛన్ ఇస్తాం. రూ.200 పింఛన్ చేసింది టిడిపి. ఇప్పుడు రూ.3వేల నుంచి రూ.4వేలు చేస్తున్నాం. కాని 2028కి రూ.250, 2029కి రూ.250 పెంచుతానని జగన్ అంటున్నారు. ఏప్రిల్ నుంచే రూ.4వేల పింఛన్ మొదటి తారీఖునే ఇంటి దగ్గరే ఇస్తాం. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తాం. కాళ్లు, చేతులు లేకుండా అవస్థలు పడుతున్న వారికి రూ.15వేలు పింఛన్. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తాం. చంద్రన్న బీమాతో చనిపోతే రూ.5 లక్షలు, ప్రమాదశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తాం. మట్టి ఖర్చులకు డబ్బులు ఇస్తాం. ఆరోగ్య శ్రీ డబ్బులు రాని పరిస్థితి. రూ.1500 కోట్లు డబ్బులు కట్టకపోవడంతో పేషెంట్లు చూడమని ఆసుపత్రులు పడకేశాయి. ఆరోగ్య బీమా కింద రూ.25 లక్షలు ఇచ్చే బాధ్యత మాది. మండల హెడ్ క్వార్టర్ లో జనరిక్ మెడికల్ షాపులు పెట్టి తక్కువ ధరలకు ఇస్తాం. బీపీ, షుగర్ పేషెంట్లకు మందులు ఇంటికి ఉచితంగా పంపిస్తాం.

**కడప హజ్ హౌస్‌కి 10 శాతం పనులు పూర్తి చేయలేదు:** తెలుగు దేశం పార్టీ హాయంలో ఎప్పుడైనా ముస్లింలకు అన్యాయం జరిగిందా? మిథున్ రెడ్డి ఎంపీగా ఉండి సీఏఏ, ఎన్ఆర్సీలకు మద్దతు తెలిపారు. ఎన్డీఏ తెలుగుదేశం భాగస్వామ్యంలో 1995 ఉర్దూ విశ్వవిద్యాలయం, హజ్ హౌస్ కట్టాం. విభాజిత రాష్ట్రంలో కడపలో హజ్ హౌస్ లు 90 శాతం పూర్తి చేస్తే జగన్ మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయలేదు. హజ్ యాత్రికులకు రూ. లక్ష సాయం అందిస్తాం. దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్యను జగన్ రెడ్డి ఎందుకు తీసేశారు? మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం, షాదీఖానాలు, మసీదులను నిర్మించి, మరమ్మత్తులకు నిధులు ఇస్తాం. నూరుభాషా కార్పొరేషన్ ద్వారా రూ.100 కోట్లు ఇస్తాం, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తాం. ఇమామ్, మౌజన్ లకు రూ.10వేలు, రూ.5వేల గౌరవ వేతనం ఇస్తాం. 4 శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టులో పోరాడి కాపాడతాం. మేం మసీదులు కట్టిచ్చాం. కాని జగన్ పట్టించుకోలేదు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి కావడానికి కవషి చేస్తే కాని జగన్ అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారు. ముస్లింలకు రక్షణ లేదు. ఎవరి ఆస్థికి రక్షణ లేదు. మైదకూరులో ముస్లిం భూమిని ఆక్రమిస్తే ఎవ్వరూ పట్టించుకోలేదు. మళ్లీ దుల్హన్, విదేశ విద్య, రంజాన్ తోఫా ఇస్తాం.

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి భూగర్భ డ్రైనేజి పేరుతో కోట్లు కొట్టేశారు. ముబారక్ నగర్, భారత్ పెట్రోల్ బంక్, చిత్తూరు రింగ్ రోడ్ లో లాండ్ కబ్జా, రూ.200 కోట్లు కొట్టేశారు. వీళ్ల ఆటలు సాగనివ్వం. రాయచోటి జిల్లాగా ఉండి హెడ్ క్వార్టర్ గా ఇదే ఉంటుంది. వెల్లిగల్లలో శ్రీనివాస వురం జరికోన రిజర్వాయర్లు పూర్తి చేస్తాం. 10 శాతం పనులు చేయలేని దద్దమ్మలు వైసీపీ నాయకులు. రాయచోటిలో ఇంటింటికి మంచి నీరు ఇస్తాం. మైనారిటీ జూనియర్ కాలేజీ ఇస్తాం. మైనారిటీల కోసం పాలిటెక్నిక్ కాలేజీ పెడతాం. మైనారిటీ కోసం ప్రసూతి కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాయచోటికి పరిశ్రమలు తెస్తాం, వ్యవసాయం అభివృద్ధి చేస్తాం. సంపద పెంచి ఆదాయం పెంచి బాధ్యత మాది. గెలువు మనదే, విజయం మనదే, భవిష్యత్ మనదే అన్నారు.



### చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై
## ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు

**5 అంశాలను లేఖలో ప్రస్తావించిన వైసీపీ**

వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల బహి రంగ సభలలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈమే రకు గురువారం వెలగపూడి సచివాలయం నందు అడిషనల్ సీఈవో హరీంద్ర ప్రసాద్ ను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన నాటి నుంచి కూటమి నేతలు మరీ సంస్కార హీనంగా మాట్లాడుతున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. ముఖ్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల అనుచితంగా మాట్లాడుతూ.. ఆయనను మానసికంగా కుంగదీసేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అర్రులు చాస్తూ నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో ప్రజల మన్ననలు అందుకున్న ముఖ్యమంత్రిని పట్టుకుని గూండా, నయవంచకుడు, దోపిడీదా రుడు అంటూ పెందుర్తి సభలో జనసేన అధినేత మాట్లాడటంపై తీవ్రంగా స్పందించారు. రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు హుందాగా ఉండాలి తప్ప వ్యక్తిత్వ హననం ఏమాత్రం సరికాదన్నారు. 2019 తర్వాత జరిగిన ప్రతిఒక్క ఎన్నికలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మ్రోగించడంతో.. కూటమి నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. సిగ్గు, రోషం లేదని ప్రజలను కించపరిచేలా గుంటూరు సభలో టీడీపీ అధినేత మాట్లాడటం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనూ ఇదే విధంగా విజయవాడ ప్రజలను బాబు కించపరిచారని గుర్తుచేశారు. ఇప్పటివరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘం దృాష్టికి తీసుకువెళ్లాలని కోరినట్లు తెలియజేశారు. వ్యవస్థలను తప్పుబట్టడం తెలుగుదేశంకి షరామామూలైందని మల్లాది విష్ణు అన్నారు. వాహనాలలో మనీ తరలిస్తున్నారంటూ పోలీస్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం తెలుగుదేశం నాయకులకు తగదన్నారు. ఇప్పటికే చీఫ్ సెక్రటరీ, డీజీపీ సహా ఉద్యోగ సంఘాలపై బురదచల్లి ప్రజాక్షేత్రంలో కూటమి నేతలు అభాసుపాలయ్యారని.. అయినా తీరు మారలేదన్నారు. మరోవైపు తెలుగుదేశం, నిమ్మగడ్డ రమేష్ కుట్రల వల్ల రాష్ట్రంలో 64 లక్షల మంది పింఛన్ దారులు ఇంటి వద్దనే పింఛన్ అందుకునే భాగ్యానికి దూరమయ్యారని మల్లాది విష్ణు ఆరోపించారు. ఆవేదనతో ఇవాళ కూడా కొందరు అవ్వాతాతలు ప్రాణాలు కోల్పోయారని, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## నెలలో ప్రజా ప్రభుత్వం వస్తోంది



చంద్రగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : చంద్రగిరిలో నేను పాదయాత్ర చేసినప్పటి నుంచి ఇక్కడ మార్పు వచ్చింది. యువగళం సభతో వాతావరణం మారిపోయింది. జరుగు జగన్ జగన్... నెలలో వచ్చేది ప్రజా ప్రభుత్వమేనని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరిలో జరిగిన యువగళం సభకు ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్త, 30కిపైగా నూతన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ పవన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సభలో లోకేష్ మాట్లాడుతూ.... జగన్ మన జీవితాలతో మూడుముక్కలాట ఆడి రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకున్నారు. విశాఖ లో ఒక్క వ్యక్తి బతికేదానికి 500 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టారు. అదే డబ్బు పెడితే వేలమంది నిరుపేదలకు ఇళ్లు కట్టించొచ్చు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి పనులు ప్రారంభిస్తాం. 5కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధానిని నిర్మిస్తాం. ఈ మధ్య సైకో జగన్ చంద్రబాబును ముసలి వాడంటూ హేళన చేస్తున్నారు. టైమ్, డేట్ ఫిక్స్ చేయండి, నేను చంద్రబాబును తీసుకువస్తా. తిరుమల కొండ నువ్వు ముందు ఎక్కుతావా, చంద్రబాబు ఎక్కుతారా చూద్దాం. ఎవరు ముసలోడో ప్రజలే తేలుస్తారు. 10 కి.మీ.ల దూరానికి హెలీకాప్టర్ లో వెళ్లేవాడు, బస్ నుంచి స్టూలు లేకుండా దిగలేని వాడు, అయిదేళ్లుగా ప్యాలెస్ నుంచి బయటకు రాని ముసలోడు జగన్. చంద్రబాబు పాలనలో రాష్ట్రం పెట్టుబడులు, సంక్షేమంలో నెం.1గా ఉంటే...సైకో పాలనలో గంజాయి, డగ్స్, బూమ్ బూమ్, ఆంధ్రా గోల్డ్, కోడికత్తి, గులకరాయిలో నెం.1గా నిలిపారు. రాష్ట్రానికి చెందిన కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేయడంలో, పన్నుల బాదుడు, ధరల పెంపులో జగన్ రాష్ట్రాన్ని నెం.1గా నిలిపారు. ఇటీవల ఆయనపై ఎవరో ఇంపోర్టెడ్ గులకరాయి వేశారంట. నాకు కూడా బాధేసింది. అయితే అది విచిత్రంగా జగన్ తో పాటు వెల్లంపల్లి రెండుకళ్లకు తగిలి పక్కన ఉన్న మరో ముగ్గురికి కూడా తగిలింది. మరో ముగ్గురికి తగిలిందట. ఇదంతా డ్రామా. గతంలో కోడికత్తి డ్రామా రాష్ట్రప్రజలంతా చూశారు. అప్పుడు కడపలో బాబాయి శవం లేచింది, ఇప్పుడు తాడేపల్లి కొంపనుంచి ఎవరి శవం లేస్తుందోనని నాకు భయంగా ఉంది. తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలంతా ఆలోచించాలి.

★జగన్ విధ్వంసక పాలనతో రాష్ట్రానికి తీరని నష్టం★

గత ప్రభుత్వంలో ఉద్యోగాల కల్పన బాధ్యతగా భావించి 15లక్షల కోట్ల పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం. 2 డిఎస్సీలు ఏర్పాటుచేసి 32వేల టీచర్ ఉద్యోగాలు భర్తీచేశాం. టిడిపి ప్రభుత్వాల హయాంలో 1.5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, రాష్ట్రంలో మిగిలిన అందరు సిఎంలు కేవలం 80వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీచేశారు. వైసిపి వచ్చాక 2.3 లక్షల పోస్టులు భర్తీచేస్తామన్నారు, వాస్తవంలో భర్తీచేసింది సున్నా. ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదు. జగన్ విధ్వంసక పాలనలో పిపిఎల రద్దు చేశారు, అమర్ రాజా, రిలయన్స్, హెచ్ ఎస్ బిసి తరలిపోయాయి. రాష్ట్రంలో అత్యధిక పన్ను కట్టే అమర్ రాజా బ్యాటరీపై పొల్యూషన్, లేబర్ డిపార్ట్ మెంట్ , అన్ని ఏజన్సీలను పంపి వేధించారు. దీంతో అమర్ రాజా లిథియమ్ యూనిట్ తెలంగాణాకు వెళ్లింది.

## పాలకొండను బంగారు కొండగా మారుస్తా

● జగన్‌కు ఒక్కచాన్సు ఇచ్చారు కదా.... మళ్లీ ఇవ్వొద్దు ● అభ్యర్థిస్తున్నా... అర్థిస్తున్నా
కూటమి అభ్యర్థులను గెలిపించండి ● జనసేన అధినేత పవన్ కళ్యాణ్



పాలకొండ, మేజర్ న్యూస్: రానున్న స్వాత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పాలకొండను బంగారు పాలకొండగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. గురువారం పాలకొండ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో, సభకు పవన్ హాజరయ్యారు. విపి రాజుపేట జంక్షన్ దగ్గర హెలీప్యాడ్ను దిగి అక్కడ నుంచి రోడ్ షోలో వడమ జంక్షన్కు చేరుకుని మాట్లాడారు. సిక్కోలు యాస, భాష మనుషుల్లో జీవనసరిళిలో కలుస్తుంది.. స్వచ్ఛమైన మాటతో.. విప్లవం రగల్చే యాష సిక్కోలది.. ఈ జిల్లాలోనే స్ఫూర్తి నాయకుడు కోడి రామ్మూర్తి వుట్టిన గెడ్డ అని, .. ఆయన స్ఫూర్తితోనే... పాలకొండను అభివృాఎద్ధి బాటలో నడిపించుకోవాలని.. కూటమి అభ్యర్థులకు ఒక్క చాన్సు ఇవ్వండి.. మీమల్ని అభ్యరిస్తున్నా..



అర్థిస్తున్నా.. బంగారు పాలకొండగా తీర్చిదిద్దుతా.. నాది బాధ్యత అంటూ పాలకొండ సభలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యనించారు. ఉత్తరాంధ్రను రెడ్డిలు దోచుకున్నారని, వూర్తిగా ఇసుక దందాను భూ కబ్జాలు, మైనింగ్ యాఫియాలకు నిలయమైందని,వాటిన్నింటిని తరిమికొట్టాలని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వాటి పని పడతానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. పిఠాపురంలో తాను ఎమ్మెల్యేగా గెలుస్తానని, పాలకొండ జనసేన అభ్యర్థి నిమ్మక జయకృాఎష్ణను గెలిపిస్తే పాల కొండను అభివృాఎద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. జయకృాష్ణతో దగ్గరుండి పని చేయించే బాధ్యత తాను తీసుకుం టానన్నారు. ఉత్తరాంధ్రలో అవినీతికి వై.వి సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డిలు సూత్రదారులన్నారు. తాను ఒక ఉద్యోగి కొడుకునని, ఉద్యోగస్థులు కష్టాలు తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిపిఎస్తో సరిసమానమైన ప్రత్నామ్యాయం చర్యలు చేపడతానన్నారు.

శ్రీకాకుళం యాస, భాష తనకు ఎంతో ఇష్టమని, ఉత్తరాంధ్రలో పాటలు పాడి ఆలరించారు. రూ.25 కోట్లు ప్రజాధనాన్ని ఈ ప్రభుత్వం వృాధా చేసిందని, రంగులు వేయడానికి ఖర్చు చేసిన డబ్బులతో సాగు నీటి ప్రాజెక్టులు జీవనాధారమైన తోటపల్లి, జంపరకోట ప్రాజెక్టులు వూర్తి చేస్తానన్నారు. ఆయన మాట్లాడుతున్న దగ్గర ముఖ్యమంత్రి జగన్ సిద్ధం కట్‌అవుట్ చూసి దేనికి సిద్ధమని వ్యాఖ్యనించారు. ఎన్నికల కమి షన్కు ఇది కనిపించలేదన్నారు. మద్యపాన నిషేదం చేస్తామని అధికా రంలోకి వచ్చిన జగన్ రెడ్డి మద్యం వ్యాపారం చేస్తూ రూ.40లు బాటిల్ రూ.200లకు విక్రయించి ఐదేళ్లులో 40 వేలు కోట్లు జేబుల్లో వేసు కున్నారని ఆరోపించారు. చంద్రబాబు పోలవరం 70 శాతం వూర్తి చేసి, జగన్ ఆ ఊసే ఎత్తలేదన్నారు. పాలకొండ నియోజకవర్గంలో సరైనా వస తులు కూడా లేవన్నారు. సీతంపేట సూపర్ స్పెషల్ ఆసుపత్రిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఏజెన్సీలో ఉన్న ఏనుగులు సమస్యలు పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రితో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూవుతామన్నారు. ఇంత వరకు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. జీవో 3 అమలు చేసి గిరిజనులకు న్యాయం చేస్తామన్నారు. నిమ్మక జయకృాఎష్ణ తండ్రి గోపాలరావు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసి మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఆయన వారసత్వమైన జయకృాఎష్ణకు మద్దతు ఇవ్వాలని కోరారు. కూటమి అధికారంలోకి వస్తే పాలకొండను బంగారుకొండగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

అభ్యర్థిస్తున్నా.. అర్థిస్తున్నా.. కూటమికి మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన అభ్యర్థి నిమ్మక జయకృాష్ణతో నియోజకవర్గ అభివృాఎద్ధికి గట్టిగా పని చేస్తానని ప్రయాణం చేయించారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉంటానని జయ కృాష్ణ జనాలకు మాట ఇచ్చారు. ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత మాట్లాడు తూ గిరిజనులు అభివృాఎద్ధి కోసం పాటుపడతానని, ఏనుగుల సమ స్యలు పరిష్కారానికి కేంద్ర మంత్రి మాట ఇచ్చారని, తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవీ టిక్కెట్ను త్యాగం చేశారని, ఆమెకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి అరుకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలికురాలు పాలవలస యశ్విస్విని, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, పరిశీలికులు గంగులయ్య, మాజీ ఎఎంసి ఛైర్మన్ పొదిలావు క్రిష్ణమూర్తి, డాక్టర్ దానేటి శ్రీదర్, కొరికాన రవి, పాలకొండ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవీ తదితరులు ఉన్నారు.

## నారా లోకేష్ సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరికలు

**పార్టీలో చేరిన చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు నాయకులు**



చంద్రగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజా ప్రభుత్వ స్థాపనకు కలిసి రావాలన్నా నారా లోకేష్ పిలువునకు విశేష స్పందన లభి స్తోంది. చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు నియో జకవర్గాలకు చెందిన పలువురు వైసీపీ ప్రము ఖులు తొండవాడ జీబీఎస్ కల్యాణ మండపం లోని యువగళం క్యాంపులో లోకేష్ సమక్షం లో టీడీపీలో చేరారు. చంద్రగిరి నియోజ కవర్గం పాకాల మండలం మొగరాల సర్పంచ్ బుట్టా మధునాయుడుతో పాటు 100 మంది అనుచరులు, చినకూరపాడుకు చెందిన గుంటూరు గజేంద్రనాయుడు, వంశీతో సహా 100 మంది అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

వీరితో పాటు చిత్తూరు కార్పొరేషన్ వైసీపీ కోఆర్డినేటర్ ఎల్ బీఐ లోకేష్ రెడ్డి సహా 25 మంది, గుడిపాల మండల ఎంపీటీసీ జి.హరిప్రసాద్ చౌదరితో సహా ఐదుగురు, తిరుపతి నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆల్ ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి రఫీ హిందూస్థానీ సహా 30 మంది ముస్లీం మతపెద్దలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ యువనేత పసువు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మరో పది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో విధ్వంస పాలనకు ముగింపు పడుతుంది. పార్టీలో చేరిన వారు తెలుగుదేశం భారీ విజయానికి కృాఎషిచేయాలని కోరారు.

## ఏపీలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

● ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ● ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు ● రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు
● 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.




అంరావతి... ఏపీలో పోలింగ్కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఒకే విడతలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో ఎలాంటి అవాంఛ నీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా అన్ని రకాలా ఏర్పా ట్లు చేశామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు ఉందని.. వీరి కోసం మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన కేసుల్లో మొత్తం 864 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని తెలిపారు. జనవరి నుంచి ఈ రోజు వరకు 382 కోట్ల రూపాయలు సీజ్ చేశామని వివరించారు. రాష్ట్రంలో 14 నియోజకవర్గాల్లో పోలింగ్ను పూర్తి గా వెబ్ కాస్టింగ్ చేయడంతో పాటు అక్కడ భద్రతా కోసం ఎక్కువగా కేంద్ర బలగాలను వినియోగించబోతున్నామని తెలిపారు.

ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. అందులో వురుష ఓటర్లు 2,03,39,851 కాగా మహిళా ఓటర్లు 2,10, 58,615 ఉన్నట్లు తెలిపారు. ఏపీలో 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పా టు చేసినట్లు వివరించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలో ఇప్పటి వరకు మొత్తం 864 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు ప్రకటించారు. అలాగే ఈరోజు వరకు రూ. 382 కోట్లు సీజ్ చేశామన్నారు. 14 నియోజకవర్గాల్లో పూర్తిగా వెబ్ కాస్టింగ్ నిఘాలో పోలింగ్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు ముకేష్ కుమార్ మీనా. ఈ నియోజకవర్గాల్లో భద్రత కోసం ప్రత్యేక కేంద్ర బలగాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ పరిధిలోకి వచ్చిన ఎలాంటి కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన అంశాన్నైనా సి విజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఈ ప్రత్యేక యాప్ లో కంప్లైంట్ ఇచ్చిన గంటల వ్యవధిలో చర్యలు తీసుకుంటామన్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

ఎక్కడైతే పత్రికా స్వేచ్ఛ ఉంటుందో అక్కడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ప్రజాస్వామ్యానికి పత్రికలు నాలుగో స్తంభమని చెబుతారు. పత్రికలు, ప్రసార మాధ్యమాలు స్వేచ్ఛగా పనిచేయగల సమాజంలోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. దేశంలోని మీడియా సంస్థలు అనేక సవాళ్లను ఎదుర్కొంటు న్నాయి. జర్నలిస్టులు బెదిరింపులు, దాడులు, హత్యలకు గురికావడం సర్వ సాధారణంగా మారిపోయింది.ప్రపంచంలోని ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా సమాజంలో జరుగుతున్న సంఘటనలు, పరిణామాల సమగ్ర సమాచారాన్ని పౌరులకు పత్రికలే అందజేస్తాయి. ఆ సమాచారం ప్రాధాన్యతను విశ్లేషించి వాటికి భాష్యం చెప్పాలి. సంపాదకీయాలు, వ్యాసాలు పత్రికలే ప్రచురించాలి. వర్తమానంలో అందిన సామాజిక వారసత్వాన్ని రానున్న తరాలవారికి అందజేయాలి. వినోదాన్ని కలిగిస్తూ మానసిక ఒత్తిడిని తగ్గించడం పత్రికల సామాజిక బాధ్యతగానే పరిగణించాలి. దీనికి పత్రికలకు స్వేచ్ఛ కూడా అత్యవసరం. భారతదేశంలో పత్రికల పాత్ర పరిశీలిస్తే.. స్వాతంత్రోద్యమ కాలం నుంచి నేటి వరకూ ప్రజలను చైతన్యం చేసే ముఖ్య సాధనాలు పత్రికలే.

నేడు గాడి తప్పుతున్న ప్రజాస్వామ్యానికి కాపలాదారుగా వ్యవహరిస్తున్న మీడియా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వ్యవస్థల్లో, సమాజం లో వేళ్లూనుకొన్న అవినీతి, అక్రమాలు వెలుగులోకి రాకుండా మీడియా సంస్థల గొంతు నులిమే చర్యలు ఉద్ధృతమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. పెరుగుతున్న దాడులు

## పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం

దేశంలో పాత్రికేయులపై దాడులు, కేసులు, హత్యలు సర్వసాధారణంగా మారిపోయాయి. అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశంగా ప్రపంచంలో గుర్తింపు పొందినా, పత్రికా స్వేచ్ఛలో మాత్రం మన దేశం దాదాపు అట్టడుగు స్థానంలోనే ఉంది. రాచరిక పాలనలో ఉన్న దేశాలు, నేపాల్, భూటాన్ వంటి చిన్న చిన్న పొరుగు దేశాలు, చివరకు వెనుకబడిన ఆఫ్రికన్ దేశాల్లో కొన్ని సైతం పత్రికా స్వేచ్ఛలో మనకంటే మెరుగైన పరిస్థితిలోనే ఉన్నాయి.

ప్రభుత్వ సంస్థల నుంచే కాకుండా రాజకీయ నాయకులు, నేరస్థులు, అవినీతి పరుల నుంచీ వారికి బెదిరింపులు వస్తున్నాయి. కొన్ని పాలక పక్షాలు జర్నలిస్టులను తమ దారికి తెచ్చుకొనేందుకు పోలీసు, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వంటి వ్యవస్థలను వారిపైకి ఉసిగొల్పుతున్నట్లు ఆరోపణలున్నాయి. కొన్ని సార్లు వారిని నిర్బంధించి వేధిస్తున్నారు. ఒక్కోసారి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేందుకు పాత్రికేయులు ప్రాణాలకు తెగించి మరీ సాహసించాల్సి వస్తోంది.ప్రభుత్వ నిర్ణయాలను, వ్యవస్థల్లో జరిగే అవినీతిని, అపారదర్శకతను, నేర ఘటనలను వెలుగులోకి తీసుకురావడమే ఇటువంటి దాడులకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అక్కసుతో మీడియా సంస్థలు, జర్నలిస్టులపై చేసే దాడులు అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు చేస్తాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌లో అధికారికంగా 1,46,045 పత్రికలు, 905 శాటిలైట్ టీవీ చానెళ్లు నమోదయ్యాయి. తుపానులు, వరదలు వంటి విపత్తులు ఘర్షణల్లో సమాచార సేకరణకు వెళ్ళి ఎంతోమంది పాత్రికేయులు ప్రాణాలు కోల్పోతున్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ కు అద్దం పట్టాల్సిన మీడియా సంస్థలు నేడు అనేక దేశాల్లో ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేయాల్సి వస్తోంది. భారత్లోనూ పత్రికా స్వేచ్ఛ 'నేతిబీరలో నెయ్యి' అన్న చందంగానే ఉందని ప్రపంచ పత్రికా స్వే చ్ఛా సూచీ (డబ్ల్యూ పీఎఫ్ఐ) చాటుతోంది. 180 దేశాలతో కూడిన ఈ ర్యాంకింగ్ జాబితాలో భారత్ స్థానం 161. పొరుగునున్న పాకిస్థాన్ (150), తాలిబన్ పాలనలోని అఫ్గానిస్థాన్ (152)లు మనకంటే మెరుగైన స్థానాల్లో నిలిచాయి. 2022లో 150వ స్థానం లో నిలిచిన ఇం డియా ఈసారి 11 స్థానాలు దిగజారిపోవడానికి పలు కారణాలను డబ్ల్యూ పీఎఫ్ఐ విశ్లేషించింది. ముఖ్యంగా జర్నలిస్టులపై దేశద్రోహం కేసులు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు.. పలు ఆన్‌లైన్ వార్తాసంస్థలపై కఠిన చర్యలకు దిగడం , కశ్మీర్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను వెలుగులోకి తీసుకురాకుండా పాత్రికేయులపై ఆంక్షలు, దాడులు, రాజకీయ పరమైన ఒత్తిళ్లు వంటివి చోటుచేసుకున్నాయని ఆ వేదిక పేర్కొంది. ఎన్నో సమస్యలు, సవాళ్లు తలెత్తుతున్ననూ వాటన్నింటినీ జర్నలిస్టులు సమర్థవంతంగా అధిగమిస్తూనే మరింతగా ముందుకు సాగుతూనే ఉన్నారు. ఈ దృగ్విషయాలు వారి వృత్తిపట్ల అంకిత భావానికి నిదర్శనంగా నిలుస్తుంది. ప్రభుత్వ విధానాల విశ్లేషణలు, విమర్శలు, అనుకూల ప్రతికూలతలు, అవినీతిపరుల బండారాల్ని బయట పెట్టడం, మానవ హక్కుల పరిరక్షణ సేవలు, విజ్ఞాన, వినోద, క్రీడ, రాజకీయ సమాచార వితరణలు, ప్రజా సమస్యలకు గళం కలపడం లాంటి అంశాల్లో పత్రికలు అద్వితీయ సేవలు అనుదినం అందిస్తున్నాయి. ఆందోళనకర పరిస్థితుల్లో జీవన చక్రం సజావుగా సాగేలా చూడడం, ప్రజలకు నిరంతరం అత్యవసర సమాచారాన్ని. సేవలను అందించడం లాంటి సేవలను పత్రికలు, సమాచార సాధనాలు బాధ్యతగా అందిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛను హరించిన ఏ ప్రభుత్వం కూడా ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, మేధావులు అప్రమత్తంగా ఉండి రాజ్యాంగం ప్రసాదించిన ఆర్టికల్ 19(1 ఏ)ను కాపాడుకోవాలి. మీడియా సంస్థలు, పాత్రికేయుల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ సంకెళ్లు తెంచుకున్న నాడే దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. పత్రిక, మీడియా స్వేచ్ఛగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ముస్లింల మీద అంత కోపం దేనికి?

- దేశ పౌరులుగా గర్వంగా జీవించే హక్కు వారికీ ఉంది
- వారికి దొరకని భాషా,సంస్కృతి పరిరక్షణ,జీవన భద్రతా హామీ
- ఆహార, సంస్కృతీ రీతులపై కల్పిత విష ప్రచారాలు
- వారి .ఇళ్ళను, దుకాణాలను, మసీదులను బుల్డోజర్లతో కూలగొడుతున్న తీరు
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సాక్షాత్తు దేశ ప్రధాని మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు



డా.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

భారత రాజ్యాంగం ప్రకారం ఇతర పౌరులకు ఉన్నట్లుగానే ముస్లింలకు కూడా ఈ దేశ పౌరులుగా గౌరవంగా, గర్వంగా జీవించే హక్కు ఉంది.ఈ విషయంలో ఎవరికీ ఇసుమంతైనా సందేహాలు ఉండనక్కర్లేదు. సంప్రదాయ బద్ధంగా భక్తి, విశ్వాసాల విషయంలో ఎవరి నమ్మకాలు, ఆరాధన విధానంలో, మతపరమైన భిన్నత్వం కలిగి ఉండవచ్చు. వారు ఈ దేశ పౌరులుగా ఉండటానికి 100 శాతం సంపూర్ణమైన హక్కు ఉంది. వారు ఈ నేలపై పుట్టారు. ఇక్కడే పెరిగారు.ఇక్కడే మరణిస్తారు.ఈ దేశం ఇతర మతాల వారితో పాటు వారిది కూడా.ప్రపంచంలో ప్రతి దేశంలోనూ భిన్న మతస్తులు ఉంటారు.ఆయా దేశాల్లో వారు సంపూర్ణ పౌరులుగానే ఉంటారు గాని రెండవ శ్రేణి పౌరులుగా ఉండరు.అంతే కానీ మత ప్రాతిపదికన దేశాలు విడివిడిగా ఉండవు.నిజానికి ఏ దేశంలోనైనా జనాభాపరంగా మైనార్టీ మతస్తులకు రాజ్యాంగపరంగా, పాలనపరంగా, మరిన్ని అదనపు హక్కులు సదుపాయాలు, భాషా,సంస్కృతి పరిరక్షణ,జీవన భద్రతా హామీ ఉంటుంది. అయితే,మన దేశంలో దానికి భిన్నంగా గత పదేళ్ళుగా బీజేపీ పాలనలో ముస్లీలకు వ్యతిరేకంగా... బీజేపీ దాని అనుబంధ సంస్థలు వారిలో భయాందోళన కలిగిస్తూ,వారి ఉనికిపై,డ్రస్ పై ఆహార, సంస్కృతీ రీతులపై అనేక కల్పిత విష ప్రచారాలు చేస్తున్నారు.వారిని వలసవాదులుగా, చిత్రీకరిస్తున్నారు. తీవ్రవాదులుగా ముద్రవేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో వారిపై భౌతిక దాడులు జరుగుతున్నాయి .ఇళ్ళను,దుకాణాలను,మసీదులను బుల్డోజర్లతో కూలగొడుతున్నారు.ముఖ్యంగా గత పదేళ్ళుగా మనదేశంలో మైనార్టీ మతస్థులు ప్రత్యేకంగా ముస్లింలు ఈ దేశ పౌరులుగా ధైర్యంగా తలెత్తుకొని నిలబడలేకపోతున్నారు.ప్రతి దినం ఏదో ఒక చోట ఇబ్బందులు పడుతున్నారు. వారి బ్రతుకులపై, భావ ప్రకటనా స్వేచ్ఛ పై అభద్రతను ఎదుర్కుంటున్నారు.దానికి తరస్థాయిగా ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో బలి పశువులు అవుతున్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సాక్షాత్తు దేశ ప్రధాని మాట్లాడుతున్నారు. పౌరులను ఒకేలా చూడాలని చెప్పాల్సిన హోం మంత్రి కూడా అదే బాటలో నడుస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని లేని విషయాలను వక్రీకరించి అసత్యాలను ప్రచారం చేస్తున్నారు.దేశంలో కాంగ్రెస్‌ను ఓడించడానికి ముస్లింలను పావులుగా చేసుకొని వాడుకుంటున్నారు.మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్‌పై సోనియా,రాహుల్ గాంధీల పై వ్యక్తిగతంగా నిందలు మోపుతున్నారు.కాంగ్రెస్ ఈ సారి అధికారంలోకి వస్తే, హిందువుల ఆస్తులు లాక్కొని ముస్లింలకు పంచుతారని, హిందువుల ఇంట్లో రెండు ఉద్యోగాలు ఉంటే ఒకటి ముస్లింలకు అప్పగిస్తారని,హిందూ మహిళల బంగారం,మంగళ సూత్రాలు లాక్కొని వలసవాదులకు పంచుతారని మొన్న రాజస్థాన్ ఎన్నికల సభలో ఈ దేశ ప్రధాని నోట పలకడం విస్మయాన్ని కలిగిస్తుంది.ముస్లీంలు పరాయివాళ్ళన్న అర్థం, సూచనప్రాయంగా ఈ మాటల్లో దాగి ఉంది. ఇలా సామాన్య హిందూ జనం మెదళ్ళలో భయాన్ని, ముస్లీంల పట్ల ద్వేషాన్ని పెంచేలా రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు పలకటం ఘోరమైన విషయం. మత ప్రాతిపధికన ఉద్యోగ,విద్యా అవకాశాల్లో ఎవరికీ రిజర్వేషన్లు ఉండకూడదు అనేది బిజెపి వాదన. అయితే ముస్లింలలోని పేదలకు కూడా దేశంలో మిగతా పేదల్లా అవకాశాలు కల్పించాలి. గంపగుత్తలా ముస్లిం అన్న వాడికి దేశంలో ఇలాంటి రాయితీలు ఉండకూడదు అనే వాదనలు సరైనవికావు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు వారిని వెనుకబడిన తరగతులుగా భావించి రిజర్వేషన్ కల్పించాయి. ప్రస్తుతం ఆ సదుపాయాలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఉంది. దీనిపై ఆయా రాష్ట్ర ప్రజలకు ఎలాంటి అభ్యంతరం లేదు.కానీ ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్రమంత్రులకే ఇది నచ్చడం లేదు. కాంగ్రెస్ పాలనలో 2004లో ఆనాటి ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశపెట్టిన 4 శాతం రిజర్వేషన్లను చూపి కాంగ్రెస్ ను గెలిపిస్తే దేశమంతటా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తుందని బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తుందని ప్రధాని మోదీ మధ్యప్రదేశ్ లోని సభలో అన్నారు. నిజానికి కర్ణాటకలో ముస్లింలకు రిజర్వేషన్లు 1995లోనే దేవగౌడ హయాంలోనే ప్రవేశపెట్టారు.

ఇప్పుడు కర్ణాటకలో దేవగౌడ పార్టీ జేడీఎస్ తో బిజెపి ఎన్నికల పొత్తుకట్టింది.అన్ని విషయాలు తెలిసి కూడా ప్రధానమంత్రి కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పుడు తెలంగాణలో కొనసాగుతున్న రిజర్వేషన్లుపై కూడా అమిత్ షా అభియోగాలు మోపుతున్నారు . ఈ మాటలనుబట్టి ముస్లీంలపై వారికి ఎంత అకారణ ద్వేషం ముందో అర్థం అవుతుంది.నిజానికి రిజర్వేషన్ల నేపథ్యంలోకి వెళితే వాటి ఆరంభం, మనదేశంలో 1906లో ముస్లింలు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులతో మొదలైంది.ఇంగ్లాండ్ కౌన్సిల్ ఆక్ట్ 1892 ప్రకారం బ్రిటిష్ ఇండియా పాలనలో భారతీయుల ప్రమేయం కూడా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలా ఏర్పడిన లెజిస్లేటివ్ కౌన్సిల్ లో ముస్లింలకు విడిగా ప్రాతినిధ్యం ఉండాలని ముస్లిం లీగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసుకుంది. వారి అభ్యర్థనను మన్నించిన బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని సీట్లను ముస్లింలకు రిజర్వ్ చేసింది. 1930 ప్రాంతంలో డా.బి.ఆర్.అంబేద్కర్ రౌండ్ టేబుల్ సమావేశంలో దేశంలోని అంటరాని జాతులకు కూడా కౌన్సిళ్ళలో కొన్ని సీట్లు కేటాయించాలని కోరారు. ఈ ప్రతిపాదనను గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ముస్లింలు వేరే మతస్థులు కాబట్టి వారు అవసరాలు వేరే ఉంటాయి. అంటరాని జాతులు హిందువుల్లో భాగమే కాబట్టి వారికి విడిగా సీట్లు ఉంటే మతాన్ని విడదీసినట్లు అవుతుంది,దాని ద్వారా మత భేదాలు వస్తాయి అని గాంధీ వాదించారు. చివరికి 1932 లో పూనా ఒడంబడిక ప్రకారం గాంధీ, అంబేద్కర్ మధ్య ఒక రాజీ కుదిరింది. అలా అణగారిన వర్గాలకు పాలనా మండలిలో 18 శాతం సీట్లు దక్కాయి. దేశంలోని హిందువులు మాదిరే ముస్లీంలలో కూడా కులాలు ఉన్నాయి. హిందువులకు ఓబీసీ రిజర్వేషన్లు కల్పించినప్పుడు ఆయా రాష్ట్రాలలో ఉన్న ముస్లిం ఉపజాతులకు కూడా కేంద్ర ఓబీసీ జాబితాలో చోటు దక్కింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రంల్లో ఓబీసీలుగా కొన్ని ముస్లిం కులాలు గుర్తించబడినప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ముస్లిం రిజర్వేషన్ల పై బీజేపీ నేతలు ప్రత్యేకంగా అభ్యంతరం చెప్పడమెందుకు? మతపరంగా ముస్లింలకు రిజర్వేషన్లు వ్యతిరేకిస్తున్నప్పుడు వారిని కేంద్ర జాబితా ప్రకారం వర్గీకరించి రాష్టాల్లో కూడా వారికి తగిన రిజర్వేషన్లు కల్పించవచ్చు.అదేది లేకుండా దేశంలోని పౌరులకు దక్కే ఏ సదుపాయం కూడా ముస్లిం అనే వాడికి దక్కకూడదనే ఆలోచన కొందరు బీజేపీ నేతలు ఆయా సందర్భాలలో చేసిన ప్రకటనల్లో,మాటల్లో కనబడుతుంది.

రాష్ట్రాల్లో రిజర్వేషన్ లేని గుజరాత్, మధ్యప్రదేశ్, యూపీల్లో కూడా పెద్ద మొత్తంలో ముస్లింలకు కేంద్ర జాబితాలో విద్యా, ఉద్యోగ విషయాల్లో రిజర్వేషన్ లభిస్తుంది.ఇదే ప్రాతిపదికన ముస్లింలలో కూడా పేద,వెనుకబడిన వారిని కూడా కులాల వారీగా గుర్తించి రిజర్వేషన్లు అందించవచ్చు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు వద్దనుకున్నప్పుడు వారిని కూడా వర్గీకరించి అర్హులకు ఈ సదుపాయాన్ని అందించవచ్చు. ఇడబ్ల్యూఎస్ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ లభిస్తుంది కదా ! అనడం కూడా అన్యాయమే. జనాభా రిత్యా దేశంలో ఉన్నత కులాల వారి సంఖ్య, ముస్లీంల సంఖ్య దాదాపు సమానమే అయినా అగ్రకుల హిందువుల్లో పేదల కన్నా ముస్లింలలో పేదలు ఎక్కువగా ఉంటారు. అందువల్ల ముస్లింలు ఇడబ్ల్యూఎస్ కోటాలో హిందూ అగ్రకుల పేదలతో పోటీ పడలేరు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులకు బీసీ రిజర్వేషన్లే సరిపోతాయి. ఓబీసీ జాబితాను ఆధారం చేసుకుని రాష్ట్రంలో కూడా ముస్లిం ఉపజాతుల గణన చేపట్టి రాష్ట్ర రిజర్వేషన్లలో వారికి స్థానం కల్పించాలి. దేశ జనాభాలో ముస్లింలు అంతర్గత భాగం. వారి సమస్యలను కూడా పరిష్కరించే దిశగా పాలన ఉండాలి అనే ఆలోచన పాలకులకు రావాలి. దేశాన్ని పాలించడం కన్నా మత సామరస్యం దేశ సమైక్యత ముఖ్యమైనవి. ఓట్ల కోసం మనుషుల్లో మత వైషమ్యాలను రెచ్చగొడితే గెలుపు సంగతేమో కానీ దేశం అల్లకల్లోలం అవుతుంది.

# మేనిఫెస్టోలపై తండోపతండాలుగా చర్చలు

- అన్ని పార్టీల అభ్యర్థుల ప్రచారం ఉధృతం
- భానుడు బగబగలాడుతున్నా... వెనక్కి తగ్గని అభ్యర్థులు
- పింఛన్లు, విద్యా కానుకలు, ఉచిత బస్సు ప్రయాణం ఆకర్షించే మంత్రాలు
- పార్టీల మేనిఫేస్టోలకు తోడుగా అభ్యర్థులు కూడా పోటాపోటీగా హామీలు
- అన్ని పార్టీల అధినేతలూ రైతుల సంక్షేమానికి పెద్ద పీట

టి.వి. రమణమూర్తి
9441567516

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. ఆయా పార్టీల అగ్రనేతలు తమ ప్రచారాలను ఉధృతం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య సుస్పష్టమైంది. అందువల్ల ఎన్నికల్లో తాడోపేడో తేల్చుకునేందుకు అభ్యర్థులు తమ సర్వశక్తులూ వినియోగిస్తున్నారు. రేయింబవళ్ళు ప్రచార హోరు కొనసాగిస్తున్నారు. ఈ ప్రచార హోరుకు తగ్గట్టుగా భానుడు బగబగలాడుతున్నాడు. అభ్యర్థుల శక్తికి, సహనానికి ఎన్నికల ముందే పెద్ద పరీక్ష పెడుతున్నాడు. ఈ నేపథ్యంలో విజయమే ధ్యేయంగా ఎన్నికల బరిలో నువ్వా - నేనా అంటూ సవాల్ విసురుతున్న అధికార వైసీపీ , విపక్ష కూటమి తమ మేనిఫెస్టోలను ప్రకటించాయి. తాము అధికారంలోకి వస్తే ప్రజలకు, రాష్ట్రానికి ఏ విధమైన ప్రయోజనం చేకూర్చుతామని స్పష్టీకరించాయి. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏ నలుగురు ఒకచోట కలిసినా వీటిపైనే చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి కూటమి మేనిఫెస్టోలోని అంశాలకు, వైసీపీ పార్టీలో హామీలకు తేడా ఏంటీ ? ఏయే హామీల్లో సారూప్యత నెలకొందనే అంశాలపై ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది. వైసీపీ తన మ్యానిఫెస్టోలో వృద్ధాప్య పెన్షన్లను ప్రస్తుతం ఉన్న రూ.3 వేల నుంచి వచ్చే ఐదేళ్లలో రూ.3500కు పెంచుతామని హామీ ఇచ్చింది. 2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో మరో రూ.250 పెంచుతామని పేర్కొంది. ఇక ఎన్డీయే కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలో వృద్దులకు పెద్దపీట వేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. వికలాంగుల పెన్షన్లు రూ.6 వేలకు, పూర్తిగా వికలాంగులైతే రూ.10 వేల పింఛన్ అందిస్తామని స్పష్టం చేసింది. వైసీపీ తన మ్యానిఫెస్టోలో విద్యార్థుల చదువుల కోసం ప్రస్తుతం ఇస్తున్న అమ్మఒడి మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు ఇస్తామన్నది. కూటమి తన మేనిఫెస్టోలో తల్లికి వందనం పేరిట కుటుంబంలో ముగ్గురు పిల్లల వరకూ రూ.15 వేల చొప్పున అంటే గరిష్ఠంగా రూ.45 వేల వరకూ ఇస్తామని హామీ ఇచ్చింది. వైసీపీ మ్యానిఫెస్టోలో రైతులకు పెద్ద పీట వేసింది. రైతు భరోసా కింద ఇచ్చే సొమ్ము రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతామని ప్రకటించగా, టీడీపీ జనసేన, బీజేపీ కూటమి మాత్రం ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని ప్రకటించింది. ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తామని తెలిపింది. 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మహిళలకు చేయూత పథకం ద్వారా ఇచ్చే మొత్తం ఐదేళ్లలో 75 వేలు కొనసాగిస్తామని వైసీపీ హామీ ఇవ్వగా, కూటమి మాత్రం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామని పెద్ద ప్రకటన చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ప్రకటించింది. కళ్యాణ మస్తు, షాదీ తోఫా కొనసాగిస్తామని అధికార పార్టీ సుస్పష్టం చేసింది. వైసీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో మూడు రాజధానులు అమల్లోకి తెస్తామని ప్రకటించగా.. ఎన్డీయే కూటమి అమరావతే రాజధాని అని ఖరాఖండిగా తెలిపింది. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామనీ, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు 3 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని పేర్కొంది. ఏటా జాబ్ క్యాలెండర్ వంటి హామీలు ప్రకటించింది. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ , బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం. చేనేత, మరమగ్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, చట్ట సభల్లో



బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు, ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి సరైన పరిష్కార మార్గం సూచిస్తామని కూటమి పేర్కొంది. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల గౌరవ వేతనం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. వడ్డెరలకు క్వారీల్లో 15 శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు కల్పించనున్నట్లు తెలిపింది. స్వర్ణకారుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కూటమి పేర్కొంది. వేరొక వైపు వైసీపీ తన మేనిఫెస్టోలో చేనేతలకు ఏడాదికి రూ.24 వేలు చొప్పున, ఐదేళ్లలో రూ.లక్షా 20 వేల సాయ అందిస్తామని ప్రకటించింది. ఆటో, ట్యాక్సీ, లారీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ, ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తామని ప్రకటించింది. లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు, వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంపుతామని ప్రకటించింది. వైసీపీ మ్యానిఫెస్టోలో లా నేస్తం, కాపునేస్తం, వాహనమిత్ర పథకాలు కొనసాగిస్తామని, అలాగే ఈబీసీ నేస్తాన్ని రూ.45 వేల నుంచి లక్షా 5 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఓటర్లు ఏ పార్టీ మేనిఫెస్టోకు జెయ్ కొడతారో, దేనిని పక్కన పెడతారో కొద్దిరోజులు వేచి చూద్దాం.

# నీరు - కారుతున్న కన్నీరు

ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన మానవుని విధ్వంసంతో వాతావరణంలో చోటుచేసుకున్న పెను మార్పులు ప్రపంచవ్యాప్తంగా పెను విధ్వంసాలు సృష్టిస్తూ, అయితే అతీవృష్టి, లేకుంటే అనావృష్టివల్ల ఉష్ణతాపంతో భూగోళం నిప్పుల ఉప్పెనలు కురిపిస్తోంది. సునామీలు, టోర్నడోలు, భూకంపాలతో తన విధ్వంసానికి కారణమైన మనిషిపై పగతీర్చుకుంటోంది. ఏప్రిల్‌లోనే 45 డిగ్రీలు దాటుతున్న ఎండలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. చాలాచోట్ల బిందె నీటికోసం పరుగులు పెట్టాల్సి వస్తోంది.శాశ్వతంగా అధికారం అనుభవించడానికి నిరంతరం పటిష్టమైన ప్రణాళికలు రచించగలిగిన రాజకీయ యంత్రాంగాలు, ప్రకృతి వనరులను కాపాడడం కోసం అందులో పదిశాతం సమయం కూడా కేటాయించటం లేదనేది వాస్తవం. పాలకులెవరు మారినా ప్రజల ప్రారబ్ధం మాత్రం మారదు. వరుసగా రెండు సంవత్సరాలు వానలు పడకపోయినా పంటలెండకుండా, భూగర్భజలాలు నిండుకునేలా నీటి నిల్వలకు శాశ్వత ప్రణాళిలులేక థాబ్దాలు గడుస్తోంది. దేశవ్యాప్తంగా నీటికోసం విచక్షణారహితంగా వందల అడుగుల లోతుకు బోర్లు తవ్వుతూ భూమిని నిలువునా బద్దలు చేస్తున్నారు. బోరుబావులు పసిపిల్లలకు మృత్యు కుహరాలుగా మారడం తప్ప ప్రయోజనం లేదు. చాలా రాష్ట్రాల్లో ఇప్పటికీ మైళ్ళదూరం నడిచి కావళ్ళతో నీళ్ళు తెచ్చుకుంటున్న దుస్థితి. వాటర్ ఫిల్టరింగ్, బాటిలింగ్, ప్యాకింగ్, ఎక్స్‌పోర్టింగ్ విధానాలు వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాల్లో డబ్బులు పెట్టి కొనుక్కోవడానికి తాగునీరు దొరుకుతున్నా, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కరువు కన్నీరు పెట్టిస్తోంది. చాలాచోట్ల రెండు మూడు రోజులకొకసారి మున్సిపల్స్ వాటర్ సప్లై చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు ట్యాంకర్లద్వారా నీటిని కొనుక్కుంటున్న పరిస్థితి ఎప్పుడో మొదలైంది. పిల్లలను నులకమంచాల మీద కూర్చోపెట్టి స్నానాలుచేయించి ఆ నీరు వేస్టుకాకుండా క్రింద బేసిన్‌లో పట్టుకుని ఇతరత్రా కొన్ని అవసరాలకు వాడుతున్న విధానం చూస్తుంటే వారు నీటికి ఇచ్చే ప్రాధాన్యత తెలుస్తుంది. వరషపు నీరు సముద్రంపాలు కాకుండా ఒడిసి పట్టుకున్న వాళ్ళే పాలకులు. నీటి నిల్వ ప్రణాళికలే లేక యాభై శాతం నీరు ప్రతి సంవత్సరం వ్యర్థంగా సముద్రం పాలవుతున్న తీరు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అనేక రాష్ట్రాల మధ్య జలవివాదాలు నడుస్తున్నా, రాజకీయ ఎజెండాలే లక్ష్యంగా కేంద్రం వాటిని త్వరితగతిన పరిష్కరించడం లేదు. భారీ, మధ్యతరహా, చిన్న నీటిప్రాజక్టులు ఎన్నికల ఎజెండాలుగా మారి నిర్మాణానికి థాబ్దాల సమయం పట్టడం మన దౌర్భాగ్యం.రకరకాల ప్రాజెక్టులతో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయని గమనించిన పెద్దలు కొంతమంది చెరువులను, కాలువలను సైతం ఆక్రమించి నీటినిల్వ సామార్ధ్యాలకు గండికొడుతున్నారు. దిగుడు బావులు, కుంటలు, చెరువులు పూడికతీతలకు నోచుకోక మట్టి నిండిపోయి భూమిలో కల్సిపోతున్నాయనేది కాదనలేని సత్యం. ప్రతి రాష్ట్రంలోను అధికారిక లెక్కల్లో వేల చెరువులు కాగితాల మీదుంటాయి, కానీ క్షేత్ర స్థాయిలో వందలు కూడా ఉండవు. బ్రిటిష్ వారి పరిపాలనలోనే సర్‌ఆర్థర్ కాటన్ నదుల అనుసంధానాన్ని ప్రతిపాదించినా నాటికి ఇంతగా ఇంజనీరింగ్ ప్రమాణాలు పెరగకపోవడం, పాలకులకు ఈ రంగంపై అవగాహన, శ్రద్ధ లేమితో కూడుకున్న అలసత్వం, అన్నిటికి మించి ఆర్థిక వనరులు సమీకరించలేకపోవడం వల్ల ప్రతిపాదలన్నీ కాగితాలకే పరిమితమై పూర్తిస్థాయి అమలుకు నోచుకోలేదు. కొన్నిచోట్ల వరదలు మరి కొన్ని ప్రాంతాల్లో కరువులు, దీని పరిష్కారానికి నదులను అనుసంధానం చేస్తే అన్ని ప్రాంతాలకు



సమానంగా నీటి సౌకర్యం కలిగిస్తూ వరదలను కూడా అరికట్టవచ్చునేది పెద్దలు చెప్పింది. కానీ దురదృష్టవశాత్తు నదులను అనుసంధానం చేస్తున్నామంటేనేమో బిందెలతో నీళ్ళు, నదీ స్నానాలు చేయాలంటే జల్లులతో తడిసే ఒళ్ళు, పొలానికి నీళ్ళందించడమంటే నీటిబిందువులతో తడులు, ఇదీ మన పరిస్థితి. నదులను చెరువులకు, కుంటలకు కాలువల ద్వారా లింక్ చేస్తూ పూర్తి సామర్థ్యంతో వరషపు నీటిని నిల్వ చేస్తేనే మూడు పంటలు పండేందుకు, తాగునీటికి సంవత్సరం మొత్తం పుష్కలంగా నీరు లభ్యమవడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. నీటి వృధాను అరికట్టేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. అధునాతనమైన స్విమ్మింగ్ పూల్స్‌కు, వాటర్ ఫౌంటైన్‌లకు అనుమతులు నిరాకరించాలి. నీటి కాలుష్యాన్ని నివారించి ప్రతి నీటిబొట్టును విలువైనదిగా పరిగణించాలి. వృక్షాలు, జీవరాశులతో కూడిన ప్రకృతిని పరిరక్షించిననాడు వైపరీత్యాలు సంభవించకుండా భూతాపానికి విముక్తి కలుగుతుంది. లేకుంటే వెనుకటి కాలంలో నీటి కరువు సంభవించినప్పుడు తట్టుకోలేని ఓ కవి "పరమేశా గంగవిడుము, పార్వతి చాలున్" అన్నట్లుగా ఆ శివుణ్ణి ప్రార్థించడం తప్ప చేయగిలిగిందేమీ లేదు

- జోస్యుల వేణుగోపాల్,
9440436806

## పిఎటిలో జియోజీత్ 48% వృద్ధి

కోచి, : తమ పిఎటి 2024 ఆర్థిక సంవత్సరంలో 48 శాతం వృద్ధి సాధించిందని జియోజీత్ ఫైనాన్సియల్ సర్వీస్ ప్రకటించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ. 149 కోట్లు వృద్ధి సాధించింది, గత ఏడాది ఇది రూ. 101 కోట్లు. పన్ను తీసేయకుండా కంపెనీ లాభం రూ. 52 కోట్లు, అంటే 73 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. ముఖ విలువ రూ. 1గా ఉన్న ఒక్కో ఈక్విటీ షేర్ కి 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 1.50(150 శాతం) చొప్పున ఫైనల్ డివిడెండ్ ఇవ్వాలని బోర్డ్ సూచించింది. క్యాపిటల్ మార్కెట్ వ్యాపారాన్ని విస్తరించడం కోసం దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ సెంటర్ (డిఐఎఫ్ సి)లో 10 లక్షల డాలర్ల వ్యయంతో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయడానికి బోర్డు అనుమతించినట్టు పత్రిక ప్రకటనలో తెలియజేశారు. మొత్తం ఆదాయం 39 శాతం మేర అంటే రూ. 448 కోట్ల నుంచి రూ. 624 కోట్లకు పెరిగింది. ఇబిఐటిడిఎ లో 53 శాతం పెరుగుదల నమోదై రూ. 244 కోట్లకు పెరిగింది. ఈ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ. 209 కోట్లు, అంటే 79 శాతం వృద్ధి రేటు నమోదైంది.

మార్చి 31 నాటికి, కంపెనీ నియంత్రణ, నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ. 93,000 కోట్లు గా ప్రకటించారు.


GEOJIT
PEOPLE YOU PROSPER WITH


## స్వల్ప లాభాలతో ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. రికార్డు జీఎస్టీ వసూళ్లు, త్రైమాసిక ఫలితాలు సూచీలను ముందుకు నడిపించాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం మరో పాజిటివ్ అంశం. ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ షేర్లు రాణించగా.. బ్యాంక్, రియల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాలకే పరిమిత మయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 74,391.73 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత కోలుకుంది. ఒడుదొడుకులు ఎదుర్కొన్నా రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,812.43 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 128.33 పాయింట్ల లాభంతో 74,611.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 37.80 పాయింట్ల లాభంతో 22,642.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.46గా ఉంది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎన్టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, యాక్సిస్ బ్యాంక్, విప్రో, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు ధర 84.21 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**52 వారాల కనిష్ఠానికి కోటక్ షేర్లు**


ప్రైవేటు రంగ బ్యాంక్ కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు గురువారం కుంగాయి. కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎస్ మణియన్ తక్షణమే ఆ బాధ్యతల నుంచి వైదొలిగినట్లు ఆ బ్యాంక్ ప్రకటించడం ఇందుక్కారణం. దాదాపు మూడు దశాబ్దాలుగా కోటక్ మహీంద్రా బ్యాంక్‌కు మణియన్ సేవలందిస్తున్నారు. మరో వైపు ఆన్‌లైన్ ద్వారా కొత్త కస్టమర్లు చేర్చుకోవడం, క్రెడిట్ కార్డుల జారీపై ఆర్‌బీఐ ఇప్పటికే ఆంక్షలు విధించిన సంగతి విదితమే. ఈ క్రమంలో కోటక్ షేరు ఓ దశలో 4 శాతం మేర క్షీణించి 52 వారాల కనిష్ఠానికి చేరింది. చివరికి బీఎస్ఈలో 2.78 శాతం నష్టంతో 1578.65 వద్ద ముగిసింది

## 12 ఆఫ్రికా దేశాలలో వి పోస్ట్‌పెయిడ్ రోమింగ్ ప్యాక్

అజర్‌బైజాన్, నిర్దిష్ట ఆఫ్రికా దేశాలలో వి పోస్ట్‌పెయిడ్ రోమింగ్ ప్యాక్ కేవలం రూ. 749/- నుండి ప్రారంభమయ్యే అంతర్జాతీయ రోమింగ్ ప్యాక్. గత కొన్నాళ్లుగా అజర్‌బైజాన్‌ను సందర్శించే భారతీయ టూరిస్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇటీవలి అధ్యయనం ప్రకారం 2023లో అజర్‌బైజాన్‌ను సందర్శించిన భారతీయ పర్యాటకుల సంఖ్య దాదాపు రెట్టింపై 1,20,000గా నమోదైంది. ఇది అంతక్రితం సంవత్సరంతో పోలిస్తే 100 శాతం అధికం.

ఈ నేపథ్యంలో అజర్‌బైజాన్ సహా మరో 12 ఆఫ్రికా దేశాల కోసం దిగ్గజ టెలికం ఆఫరేటర్ వి సరికొత్త ఇంటర్నేషనల్ రోమింగ్ ప్యాక్‌లను ప్రకటించింది. ఇప్పుడు అజర్‌బైజాన్‌కు, అలాగే కామెరూన్, సూడాన్, రువాండా, ఐవరీ కోస్ట్, లైబీరియా (ఈక్వెటోరియల్) గినియా, స్వాజిల్యాండ్, సౌత్ సూడాన్, బెనిన్, ఉగాండా, జాంబియా, గినియా బిసావు వంటి ఆఫ్రికా దేశాలను సందర్శించే వి పోస్ట్‌పెయిడ్ యూజర్లు, కేవలం రూ. 749 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ రోమింగ్ ప్యాక్‌లతో నిరాటంకమైన కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు. విదేశాల్లో పర్యటించేటప్పుడు విపోస్ట్‌పెయిడ్ యూజర్లకు 24 గంటల ప్యాక్, 10 రోజుల ప్యాక్, 14 రోజుల ప్యాక్, 30 రోజుల ప్యాక్ అందుబాటులో ఉంటాయి. ప్యాక్ గడువు ముగిసిపోయాక వినియోగించిన పక్షంలో అధిక ఇంటర్నేషనల్ రోమింగ్ చార్జీల నుంచి యూజర్లకు రక్షణ కల్పించేలా వి లో ప్రత్యేకంగా 'ఆల్వేజ్ ఆన్' ఫీచర్ కూడా ఉంది.

## వివో వి30ఈని ఆవిష్కరించిన వివో



వివో, వినూత్న గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, ఈ రోజు భారతదేశంలోని వి-సిరీస్ లైనప్‌కి సరికొత్త జో డిం ఎ ు న ు ప్రారంభించింది. వివో వి30ఈ, ఇది 5500 మెగా వ్యా బ్యాటరీతో భారతదేశపు అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్. సెగ్మెంట్-లీడింగ్ 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 ఓఐఎస్ ప్రధాన కెమెరా, స్టూడియో క్వాలిటీ ఆరా లైట్ మరియు ముందు మరియు వెనుక కెమెరాల కోసం 4కె వీడియో రికార్డింగ్ సామర్థ్యాలను కూడా కలిగి ఉంది.

వి30ఈ మెరుగైన ఇన్-హ్యాండ్ అనుభూతి కోసం అల్ట్రా-స్లిమ్ 3డి-కర్వ్ డిస్‌ప్లేతో శుద్ధి చేయబడిన డిజైన్ సౌందర్యాన్ని కలిగి ఉంది. ఇది వెల్వెట్ రెడ్ మరియు సిల్క్ బ్లూ అనే రెండు రంగులలో లభిస్తుంది. ఇది స్మార్ట్‌ఫోన్ విలాసవంతమైన డిజైన్‌ను మెరుగుపరుస్తుంది. 8 జిబి o128 జిబి వేరియంట్ ధర రూ 27,999 మరియు 8 జిబిం256 జిబి వేరియంట్ ధర రూ 29,999, ఈ స్మార్ట్‌ఫోన్ మే 9, 2024 నుండి ఫ్లిప్ కార్ట్ వివో ఇండియా ఇ-స్టోర్ మరియు అన్ని పార్టనర్ రిటైల్ స్టోర్‌లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది.

## భారతీయ విద్యార్థుల కోసం న్యూజిలాండ్‌లో స్కాలర్‌షిప్‌లు




న్యూజిలాండ్ ఎ జులై 2024కి సంబంధించి మనాపౌ కి టె అవో యొక్క న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ స్కాలర్ షిప్‌లు ఇప్పుడు ప్రత్యక్ష ప్రసారం చేయబడ్డాయి! దీని కోసం దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 19 మే 2024. న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ అనేది భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రత్యేకమైన స్కాలర్‌షిప్ పథకం. అవి ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ మరియు న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల ఉమ్మడి చొరవ, ఇవి ప్రపంచంలోనే అత్యుత్తమమైనవి. %ఖూ% వరల్డ్ ర్యాంకింగ్స్ 2024 ప్రకారం, అవన్నీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 3% విశ్వవిద్యాలయాలలో ఉన్నాయి.

న్యూజిలాండ్‌లోని ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలలో చదువుకోవడానికి అర్హత కలిగిన భారతీయ విద్యార్థులకు న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ గా పాక్షిక స్కాలర్‌షిప్‌లను అందిస్తాయి.

ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ (ఈఎన్‌జెడ్) గురించి వెబ్‌లో తెలుసుకోవచ్చు. ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ మనాపౌ కి టీ అవో అనేది న్యూజిలాండ్ విద్యా అనుభవాలను ప్రపంచానికి తీసుకెళ్లే బాధ్యత కలిగిన ప్రభుత్వ సంస్థ. ఈఎన్‌జెడ్ ఒక న్యూజిలాండ్ విద్యను ప్రోత్సహిస్తుంది, ఇది విద్యార్థులకు విమర్శనాత్మక ఆలోచనాపరులుగా, సమస్యలను పరిష్కరించేవారు మరియు జీవితకాల అభ్యాసకులుగా బోధిస్తుంది, ఇది వారి భవిష్యత్ వృత్తిలో విజయం సాధించడంలో మరియు ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడంలో వారికి సహాయపడుతుంది. 2019లో, ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ద్వారా భవిష్యత్తు-కేంద్రీకృత విద్యను (50 ఆర్థిక వ్యవస్థలలో) అందించడంలో న్యూజిలాండ్ విద్యా విధానం ఇంగ్లీష్ మాట్లాడే దేశాలలో మొదటి స్థానంలో ఉంది మరియు ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది.

ప్రపంచవ్యాప్తంగా 18 స్థానాల్లో సుమారు 100 మంది సిబ్బందితో, ఈఎన్‌జెడ్‌పాఠశాలలు, ఆంగ్ల భాషా ప్రదాతలు, ప్రైవేట్ శిక్షణా సంస్థలు, ఇన్‌స్టిట్యూట్‌లు ఆఫ్ టెక్నాలజీ మరియు పాలిటెక్నిక్‌లు, విశ్వవిద్యాలయాలు మరియు అంతర్జాతీయంగా ఎన్‌జెడ్ ఐఎన్‌సి ఏజెన్సీలు, ప్రభుత్వ ఏజెన్సీలతో సహా న్యూజిలాండ్ విభిన్న విద్యా రంగానికి దగ్గరగా పని చేస్తుంది. స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించడానికి మరియు అవకాశాలను గుర్తించడానికి విద్యా ప్రదాతలుగా ముందుంది.

## నంద్ ఘర్ ఉద్యమంలో చేరిన మనోజ్ బాజ్‌పేయి




భారతదేశం అంతటా 14 లక్షల మంది అంగవాడీలను మార్చే లక్ష్యంతో నంద్ ఘర్ జాతీయ ఉద్యమాన్ని ఆవిష్కరించారు %-% అగర్ బచ్‌పన్ సే పూచా ఖానా ఖయా, తోహ్ దేశ్ కా కల్ బనాయా తో నటుడు మనోజ్ బాజ్‌పేయి. నంద్ ఘర్ యొక్క ఈ ఉద్యమం సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన పౌష్టికాహారం మరియు పిల్లలకు అత్యుత్తమ ప్రీస్కూల్ విద్యను అందించడం ద్వారా భారతదేశ భవిష్యత్తు తరాన్ని పోషించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యమంలో చేరిన మనోజ్ బాజ్‌పేయిని స్వాగతిస్తూ, వేదాంత ఛైర్మన్ శ్రీ అనిల్ అగర్వాల్ మాట్లాడు తూ, "ప్రాజెక్ట్ నంద్ ఘర్ అనేది ఆరోగ్యం మరియు పోషకాహారంపై దృష్టి సారించి పిల్లలు మరియు మహిళల మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే జాతీయ ఉద్యమం. పెరుగుతున్న ఈ ఉద్యమానికి మనోజ్ బాజ్‌పేయి తన మద్దతును అందించినందుకు మేము సంతోషిస్తున్నాము. అని అన్నారు. మనోజ్ బాజ్‌పేయి యువ నాటక నటుడిగా తన వ్యక్తిగత ప్రయాణాన్ని వివరిస్తూ నటన కలను కొనసాగించేటప్పుడు అతనికి క్రమం తప్పకుండా పోషకమైన భోజనాన్ని అందించడంలో అతని స్నేహితుల అమూల్యమైన మద్దతును వివరించారు. ఒక కళాకారుడి పోరాటాన్ని బాజ్‌పేయి ఉద్వేగభరితంగా వివరిస్తాడు, ఒకరి కలలను సాకారం చేసుకునే శక్తి కడుపు నిండా మరియు ఆరోగ్యకరమైన ఆహారం నుండి వస్తుంది. విరాళం ఇవ్వడానికి, స్వచ్ఛందంగా లేదా నంద్ ఘర్‌తో భాగస్వామిగా ఉండాలని బాజ్‌పేయి ప్రజలను కోరారు.

"ఆకలితో జీవించిన వ్యక్తిగా, శారీరక, మానసిక మరియు మానసిక శ్రేయస్సుపై దాని ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందో నేను అర్థం చేసుకున్నాను. అందుకే ప్రాజెక్ట్ నంద్ ఘర్ వంటి కార్యక్రమాలు ఇది పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందజేయడమే కాకుండా ఉజ్వల భవిష్యత్తుకు ఆశ, అవకాశాలను కూడా అందిస్తుంది. ప్రకాశవంతమైన భారతదేశం కోసం. ఉంబాలన్నారు.

## ఇసుజు మోటర్స్
## 'లైఫ్‌స్టైల్ పికప్' మోడల్ విడుదల



చెన్నై: శక్తివంతమైన మరియు ఔత్సాహిక భారతీయ వినియోగదారులకు, జీవనశైలి స్ఫూర్తిని పెంచేందుకు ఆకర్షణీయమైన ఉత్పత్తి శ్రేణిని అందించే ప్రయత్నంలో, ఇసుజు తన సుసంపన్నమైన వ్యక్తిగత ప్యాసింజర్ పికప్‌లను పరిచయం చేసింది, ఇవి భారతదేశం కోసం భారతదేశంలో తయారు చేయ బడినవి. భారతదేశంలో మార్గదర్శకంగా ఉన్న జీవనశైలి పిక్-అప్ విభాగంలో ట్రెండ్‌నుసెట్ చేయడానికి ఇసుజు నిబద్ధతను నేటి ఆవిష్కరణ వెల్లడిస్తుంది. సరికొత్త వి -క్రాస్ 4-4 టాప్ వేరియంట్‌లు ఎక్స్‌టెరియర్ ల పరంగా సొగసైనప్పటికీ ఇంకా క్లాస్సి ఎలిమెంట్‌లను కలిగి ఉంది, ఆకర్షణీయతను పెంచుతాయి. ముదురు బూడిద రంగులో స్టైలింగ్ అంశాలు ఫినిషింగ్ కలిగి ఉండటం తో ఈ కాలాతీత ఆకర్షణ సాధించబడింది. ఇవి సూక్ష్మమైనప్పటికీ విజువల్ డైనమిజమ్‌ని మరియు వైవిధ్యమైన రోడ్ ఉనికిని కలిగి ఉండటం చేత ఈ వాహనాలు మరింత దూకుడుగా కనిపించినప్పటికీ ఇంకా స్పోర్టీగా ఉంటాయి. దజనుకు పైగా సాహసోపేత స్టైలింగ్ ఎలిమెంట్‌ల ను కలిగి ఉండటం తో , 'సైబోర్గ్ - ఓర్కా' స్ఫూర్తితో తీర్చిదిద్దబడిన వాహనం యొక్క అసలు డిజైన్‌కు, ఒక ప్రత్యేక క్యారెక్టర్ ను జోడిస్తుంది.

## మాస్టర్ చెఫ్ ఇండియా తెలుగు సెట్‌లో చెఫ్ ఆశ్రిత దగ్గుబాటి



మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ఇటీవల వినూత్నమైన 'లిక్విడ్ టు డెజర్ట్' ఛాలెంజ్‌ను ప్రవేశపెట్టింది, ఇందులో పోటీదారులు తమకు ఇష్టమైన పానీయాలను రుచికరమైన డెజర్ట్‌లుగా మార్చే పనిలో ఉన్నారు. ఈ ఛాలెంజ్‌ను ప్రముఖ అతిథి న్యాయమూర్తి చెఫ్ ఆశ్రిత దగ్గుబాటి ఆధ్వర్యంలో జరిగింది, ఆమె బేకింగ్, ఫుడ్ బ్లాగింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో నైపుణ్యం మరియు ప్రయాణం మరియు పాకశాస్త్ర అన్వేషణ పట్ల ఆమెకున్న అభిరుచి, మరియు బహుముఖ వ్యక్తిత్వానికి ప్రసిద్ధి చెందింది. 2019 నుండి బార్సిలోనాలో నివసిస్తున్నప్పటికీ, చెఫ్ ఆశ్రిత గ్లోబల్ సిటిజన్‌గా తన మూలాలకు లోతుగా కనెక్ట్ అయి ఉంది, ఆహారం, ప్రయాణం మరియు ఫోటోగ్రఫీ పట్ల ఆమెకున్న ప్రేమను నిరంతరం కొనసాగిస్తుంది.

ఈ ఛాలెంజ్ సమయంలో, హోమ్ కుక్‌లు తమ డెజర్ట్‌లలో ప్రసిద్ధ పానీయాల రుచులను చేర్చే పనిలో ఉన్నారు, అదే సమయంలో అసలు పానీయం యొక్క రుచి, ఆకృతి చెక్కుచెదరకుండా ఉండేలా చూసుకోవాలి. కేటాయించిన పానీయాలలో పానీ పూరీ, ఫిల్టర్ కాఫీ, షిర్లీ టెంపుల్, పచ్చి పులుసు, ఆమ్ పన్నా, పిన కోలాడా, పానకం మరియు రాగి జావా ఉన్నాయి.

చెఫ్ ఆశ్రిత మరియు ఆమె తోటి చెఫ్‌లు సంజయ్ తుమ్మా, నికితా ఉమేష్ మరియు చలపతి రావు ఆనాటి అత్యుత్తమ మరియు దిగువ రెండు వంటకాలను ఎంచుకోవడంలో చాలా బాధ్యత వహించినట్లు అనిపిస్తుంది. ఈ రకమైన పోటీ పోటీదారులకు అదనపు ఒత్తిడిని జోడిస్తుంది, వారి వంటకం వారికి ప్రయోజనాన్ని అందించగలదు లేదా భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ల నుండి వారిని అనర్హులుగా చేయగలదు. పోటీదారులు తమ ఉత్తమ ప్రయత్నాలను ముందుకు తెచ్చేలా ప్రోత్సహిస్తూ అత్యుత్తమ వంటకాలు మాత్రమే ముందుకు సాగేలా చూసేందుకు ఇది కఠినమైనదే కానీ న్యాయమైన మార్గం.

కాబట్టి ఆ రోజులో ఏ వంటకం బెస్ట్ డిష్ అని పేరు పెట్టబడిందో మరియు ఏ రెండు వంటకాలు దిగువకు వస్తాయో చూసేందుకు వేచి ఉండండి. ఈ హోమ్ కుక్‌లు వారి గాస్ట్రోనామికల్ డ్రీమ్స్ మరియు మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు యొక్క గౌరవనీయమైన టైటిల్‌ను సాధించేందుకు ఒక ఆహ్లాదకరమైన ప్రయాణంలో ముందుకు సాగుతున్నప్పుడు వారిని అనుసరిస్తూ ఉత్సాహపరచడం మర్చిపోవద్దు.

## హైదరాబాద్‌లో అవెవా కస్టమర్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్



హైదరాబాద్ : అంతర్జాతీయంగా పారిశ్రామిక సాఫ్ట్ వేర్ రంగంలో నాయకత్వస్థానంలో ఉన్న అవెవా సంస్థ.. హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక కస్టమర్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. డిజిటల్ పరివర్తన, సుస్థిరత దిశగా భారతదేశ పయనానికి ఇది ఒక నిదర్శనం. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికి ఇలాంటి సెంటర్లు ఆరుమాత్రమే ఉన్నాయి. వాటిలో ఇది ఒకటి. ఇది అవెవా వారి అతిపెద్ద, అడ్వాన్స్ డ్ ఆర్ అండ్‌డీ ల్యాబ్. ఇందులో 1200 మందికి పైగా టెక్నాలజిస్టులు పనిచేస్తారు.

ఈ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా అవెవా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సూ క్వెన్స్ మాట్లాడుతూ, "అవెవా ప్రపంచ వ్యాపారంలో భారతదేశానికి గణనీయమైన ప్రాముఖ్యత ఉంది. హైదరాబాద్, బెంగళూరు నగరాలు తమ బలమైన టాలెంట్ పూల్, వ్యూహాత్మక ప్రయోజనాలకారణంగా అగ్రశ్రేణి ప్రదేశాలుగా నిలిచాయి. హైదరాబాద్ కస్టమర్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్ మా అధునాతన పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధిని ప్రదర్శిస్తుంది. భవిష్యత్తులో మరింత ముందుకు సాగే వ్యాపారాల కోసం డిజిటల్ ఆవిష్కరణలను ప్రదర్శిస్తుంది. అదే సమయంలో స్థిరమైన వృద్ధి, అభివృద్ధి, శ్రేయస్సును ప్రోత్సహించడం ద్వారా భారతదేశపు వికసిత భారత్ విజన్‌కు ఇది దోహదం చేస్తుంది" అని చెప్పారు.

కొత్త అవెవా కేంద్రాన్ని సందర్శించే వినియోగదారులు వేగవంతమైన పారిశ్రామిక పరివర్తన సమయంలో స్థిరమైన వ్యాపార ఫలితాల కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ ట్విన్లను ఉపయోగించడంలో కనెక్టెడ్ ఎకోసిస్టమ్స్ పరివర్తన పాత్రను ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు. సెంట్రలైజ్డ్ కమాండ్ అండ్ కంట్రోల్ సామర్థ్యాలు, ఆర్ అండ్ డీ ఇంజినీరింగ్ సర్వీసెస్, క్లౌడ్ దెవ్ ఆప్స్, టెక్నికల్ సపోర్ట్ వంటి అద్భుతమైన ప్రదర్శనలు ఉన్నాయి. అదనంగా, సందర్శకులు అవెవా వారి సస్టెయినబిలిటీ-ఫోకస్డ్ ఇన్నోవేషన్ ల్యాబ్ తో నిమగ్నం కాగలుగుతారు.

ఈ సెంటర్‌లో పింప్రి-ఛించ్వాడ్ మునిసిపల్ కార్పొరేషన్ (పీసీఎంసీ), నయా రాయ్‌పూర్, నామ్చి లాంటి కొన్ని నగరాలు కూడా కస్టమర్లుగా ఉన్నాయి. ఇవన్నీ భారతదేశంలోని 100 స్మార్ట్ సిటీ మిషన్‌లలో అగ్రగామి నగరాలే. వీటితో పాటు అవెవాకు స్థానిక, అంతర్జాతీయ కస్టమర్లు అనేకమంది ఉన్నారు.

## 2.59 లక్షలకే పియాజియో ఎలక్ట్రిక్ 3-వీలర్



పూణే, - పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పియాజియో గ్రూప్ యొక్క అనుబంధ సంస్థ మరియు ప్రముఖ భారతీయ చిన్న వాణిజ్య వాహనాల తయారీ మరియు ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్గదర్శకులు, దాని అపేఎలక్ట్రిక్ ఎలక్ట్రిక్ 3వీలర్స్ కోసం ఒక అద్భుతమైన "బ్యాటరీ సబ్‌స్క్రిప్షన్ మోడల్"ని ప్రకటించింది. ఈ మార్గదర్శక కార్యక్రమం బ్యాటరీ నుండి వాహనం యొక్క ముందస్తు చెల్లింపు ధరను వేరుచేయడం ద్వారా ఎలక్ట్రిక్ వెహికల్ యాజమాన్యాన్ని మార్చడానికి ప్రయత్నిస్తుంది. కస్టమర్‌లు ఇప్పుడు 2.59 లక్షలకు (ఎక్స్-షోరూమ్) కొనుగోలు చేసే అవకాశం ఉంది మరియు డీలర్‌షిప్‌ల ద్వారా నెలవారీ రుసుముతో అగ్రశ్రేణి పియాజియో-ఆమోదిత బ్యాటరీ ప్యాక్‌కు సభ్యత్వాన్ని పొందండి. సబ్‌స్క్రిప్షన్ మోడల్ స్థోమతను పెంచడమే కాకుండా ఒక ముఖ్యమైన ఆందోళనను కూడా పరిష్కరిస్తుంది - బ్యాటరీ ఆందోళన. ఈ మోడల్‌తో, వినియోగదారులు బ్యాటరీ నిర్వహణ, జీవితకాలం లేదా భర్తీ ఖర్చులను నిర్వహించే భారం లేకుండా ఎలక్ట్రిక్ మొబిలిటీ యొక్క ప్రయోజనాలను స్వీకరించగలరు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు
## పేజాప్ సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డు




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మొబైల్ యాప్ పేజాప్ సెలెం ట్ మోడల్ బ్యాంక్ అవార్డును అందుకుంది. సెలెంట్ మోడల్ బ్యాంక్ అవార్డ్స్ వేడుకలో పేమెంట్ ఇన్నోవేషన్ కేటగిరీలలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పేజాప్ అవార్డులను దక్కించుకుంది. బ్యాంకింగ్‌లో సాంకేతికత వినియోగంలో అత్యుత్తమ అభ్యాసాలను గుర్తించి, ప్రోత్సహించేందుకు సెలెంట్ వార్షిక మోడల్ బ్యాంక్ అవార్డులను అందిస్తుంది. ప్రపంచంలోని 36 దేశాల నుంచి 140ం నామినేషన్ల రాగా, 19 విజేతలలో పేజాప్ ఒకటి. అత్యంత గౌరవనీయమైన ఈ అవార్డుకు సంబంధించిన న్యాయనిర్ణేతలు ప్రమాణాలలో ప్రదర్శించదగిన వ్యాపార ప్రయోజనాలు, పరిశ్రమకు సంబంధించి ఆవిష్కరణ స్థాయి మరియు సాంకేతిక నైపుణ్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.

పేజాప్‌ని జెటా మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. జెటా తదుపరి తరం ప్రాసెసింగ్ ప్లాట్‌ఫారమ్, జెటా టచ్యాన్మరియు దాని బెస్పోక్ ఇంజినీరింగ్ ఆఫరింగ్ జెటా స్టూడియోస్ని ర్వహణలో పని చేస్తాయి. మార్చి 2023లో ప్రారంభించినప్పటి నుంచి పేజాప్ వేగంగా 6ం మిలియన్ల వినియోగదారులను సంపాదించుకుంది మరియు ఐఓఎస్‌లో 4.8 మరియు ఆండ్రాయిడ్‌లో 4.3 రేటింగ్‌లతో దాదాపు అర మిలియన్ల మంది వినియోగదారుల నుంచి రేటింగ్ దక్కించుకుంది. ఇది భారతీయ ఆర్థిక విభాగంలోని యాప్ స్టోర్‌లో అగ్రశ్రేణి యాప్‌గా నిలిచింది. అవార్డును స్వీకరించిన సందర్భంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ హెడ్ - డైరెక్ట్ టు కన్స్యూమర్ బిజినెస్, గ్రూప్ హెడ్ రవి సంతానం మాట్లాడుతూ, "అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా వినియోగదారులకు ప్రపంచ స్థాయి డిజిటల్ బ్యాంకింగ్ పరిష్కారాల ను అందించడంలో మా నిబద్ధతకు సెలెంట్ అందించిన గుర్తింపు నిదర్శనం. పేజాప్ అనేది మా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రయాణంలో కీలక స్తంభం మరియు నెక్స్ట్-జెన్, క్లౌడ్-నేటివ్ ఇష్యూయ ఎర్ ప్రాసెసింగ్ స్టాక్‌పై నిర్మించిన ఆధునిక వినియోగదారుని అనుభవపు శక్తికి నిదర్శనం" అని వివరించారు.

## మిలాప్ వైద్య నిధుల సేకరణ




వరంగల్, భారతదేశంలో అతిపెద్ద క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫారమ్, మిలాప్.ఆర్గ్ భారతదేశంలో వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, స్మారక చిహ్నాలు మరియు ఇతర సామాజిక కారణాల సమయంలో ఆర్థిక సహాయం కోరే వ్యక్తులు మరియు కుటుంబాలకు విశ్వసనీయ పేరుగా మారింది. దాదాపు 9 లక్షలకు పైగా ఫండ్ రైజర్లు , ఇప్పటి వరకు రూ. 2400 కోట్లకు పైగా సేకరించడంతో, మిలాప్ సమాజంలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతూనే ఉంది. క్రౌడ్‌ఫండింగ్‌ని ఉపయోగించి ఆర్థిక సహాయం కోరే ధోరణిలో వరంగల్ కూడా చేరింది. వరంగల్ నుండి దాదాపు 550 మంది ఫండ్ రైజర్లు రూ. 6 కోట్లకు పైగా సేకరించగలిగారు.

తరచుగా ఆరోగ్య బీమా కవరేజీ పరిమితం చేయబడిన దేశంలో, మిలాప్ ఒక ఆచరణీయ ఫైనాన్సింగ్ పరిష్కారంగా ఉద్భవించింది, ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సలను పొందడంలో మరియు ఇతర ఊహించని ఖర్చులను కవర్ చేయడంలో సహాయపడుతుంది.

మిలాప్ కమ్యూనికేషన్స్ హెడ్ సయంతీ రే మాట్లాడుతూ, "వరంగల్ నుండి ఏర్పాటు చేసిన ఫండ్ రైజర్లు మరియు సేకరించిన మొత్తం స్థానిక సమాజం యొక్క దాతృత్వానికి , సంఘీభావానికి నిదర్శనం. ఇది క్లిష్టమైన శస్త్రచికిత్సకు నిధులు సమకూర్చినా, విషాద సమయంలో కుటుంబాలను ఆదుకున్నా, లేదా సాంఘిక కారణాలకు సహాయం చేయడం అయినా అవసరమైన వ్యక్తులను మిలాప్ కలుపుతుంది" అని అన్నారు.

వరంగల్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ పటేల్ మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో కోమాలోకి జారుకున్నాడు. ఆర్థిక సహాయం కోసం అతని సోదరుడు మిలాప్‌లో నిధుల సేకరణ ప్రారంభించగా 100 మందికి పైగా ముందుకు రావడంతో, సుమారు రూ. 14 లక్షలను సేకరించగలిగారు. అలాగే రామకృష్ణ కుమారుడు నిహాల్ అనే బాలుడు పుట్టుకతోనే ప్రోగ్రెసివ్ ఫ్యామిలీ ఇంట్రాహెపాటిక్ కొలెస్టాసిస్ అనే కాలేయ రుగ్మతతో బాధపడుతుండగా రెయిన్ బో హాస్పిటల్ లో కాలేయ మార్పిడి చికిత్స కోసం సుమారు 1000 మందికి పైగా దాతల సహాయంతో రూ. 22 లక్షలు సేకరించి చిన్నారికి చికిత్స అందించగలిగారు.

# దుబాయ్‌లో మళ్లీ వర్షాలు

● దుబాయ్, షార్జా, అబుదాబీలో ప్రతికూల వాతావరణం ● పలు విమానాలు రద్దు ● ట్రావెల్ అడ్వైజరీ ఇచ్చిన భారత ఎయిర్‌లైన్స్ ● ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



దుబాయ్: తీవ్ర ఎండలతో ఎప్పుడూ ఉక్కిరిబిక్కిరయ్యే ఎడారి దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో ఇటీవల అనూహ్య వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత నెలలో ఈ ఎడారి దేశాన్ని కుంభవృష్టి వణికించగా.. తాజాగా మరోసారి ఇక్కడ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇప్పటికే పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం రాత్రి నుంచి యూఏఈ వ్యాప్తంగా వాతావరణం మారిపోయింది. దుబాయ్ అబుదాబీ సహా పలు నగరాల్లో ఈదురుగాలులు, ఉరుములు-మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఫలితంగా దుబాయ్ అంతర్జాతీయ ఎయిర్పోర్టులో పలు విమానాలు రద్దయ్యాయి. కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. శుక్రవారం వర్షాలు కొనసాగే అవకాశముందని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్కు చెందిన పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేశాయి. దుబాయ్, షార్జా, అబుదాబీలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా మా విమాన సేవలకు ఆటంకం కలుగుతోంది. ఎయిర్పోర్టులకు బయల్దేరేముందు మీ విమాన స్టేటస్ను చెక్ చేసుకోండి అని ఇండిగో వెల్లడించింది. అటు విస్తారా, స్పైస్జెట్ కూడా ఇలాంటి సూచనలు చేశాయి. మే 5 వరకు విమానాలు ఆలస్యం లేదా రద్దయ్యే అవకాశముందని, ఎప్పటికప్పుడు అప్డేట్లను అందిస్తామని పేర్కొన్నాయి.ఏప్రిల్ 14-15 తేదీల్లో యూఈఏని భారీ వర్షాలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ముఖ్యంగా దుబాయ్ నగరంలో ఏడాదిన్నరలో నమోదయ్యే వర్షపాతం.. కొన్ని గంటల్లోనే కురిసింది. 1949 తర్వాత గత నెలలోనే ఇక్కడ రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే, అప్పటితో పోలిస్తే తాజా వర్షాల ప్రభావం తక్కువే అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాహుల్‌ను పిఎం చేసేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు

● అందుకే పాకిస్తాన్ మాజీ మంత్రి ప్రశంసలు
● కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ అభిమాని అని తేటతెల్లం ● బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రువు కోరుకుంటోంది
● గుజరాత్‌లోని ఆనంద్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ ఆగ్రహం



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పాకిస్తాన్ మాజీ మంత్రి చౌదరి ఫవాద్ హుసేన్ ప్రశంసలు కురిపించడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ యువరాజు అయిన రాహుల్‌ని ప్రధానమంత్రి చేసేందుకు.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై పాకిస్తాన్ మాజీ మంత్రి చౌదరి ఫవాద్ హుసేన్ ప్రశంసలు కురిపించడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ యువరాజు అయిన రాహుల్‌ని ప్రధానమంత్రి చేసేందుకు పాకిస్తాన్ తహతహలాడుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ అభిమాని అని, ఇప్పుడు వారి మధ్య బద్ధం తేటతెల్లమైందని అన్నారు. గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.
భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ నానాటికీ బలహీనపడుతోంది. ఇక్కడ ఆ పార్టీ తన అస్థిత్వాన్ని కోల్పోతుంటే.. అక్కడ పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. కాంగ్రెస్ యువరాజుని (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) భారత ప్రధానమంత్రి చేయాలని ఆ దాయాది దేశం తహతహలాడుతోంది. పాకిస్తాన్‌కు కాంగ్రెస్ పార్టీ అభిమాని అని మనకు ముందు నుంచే తెలుసు. ఇప్పుడు వారి మధ్య ఉన్న బంధం పూర్తిగా బయటపడింది అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. మన దేశంలో బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రువులు కోరుకుంటున్నారని.. 26/11 ముంబయి దాడుల నాటి ప్రభుత్వం, 2014కు ముందున్న సర్కారు మళ్లీ అధికారంలోకి రావాలని వాళ్లు ఆశపడుతున్నారని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ కోస పాక్ నేతలు ప్రార్థిస్తున్నారని దుయ్యబట్టారు.
60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేయలేని పనిని తాము పదేళ్ల అధికారంలోనే చేసి చూపించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో దాదావు 60 శాతం మంది గ్రామీణ ప్రజలకు మరుగుదొడ్ల సదుపాయం లేదని, బీజేపీ పదేళ్లలోనే ఆ పని పూర్తి చేసిందని చెప్పారు. ముస్లింలకు షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) రిజర్వేషన్లు కల్పించేందుకు గాను.. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగాన్ని మార్చబోమని కాంగ్రెస్ లిఖితపూర్వకంగా ఇస్తుందా? అని ప్రధాని మోదీ సవాల్ విసిరారు. గత పదేళ్లలో బీజేపీ ఎన్నో విజయాలు సాధించిందని చెప్పుకొచ్చారు.
ఇదిలావుండగా.. పాకిస్తాన్ మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ ఇటీవల తన సోషల్ మీడియా ఖాతాలో రాహుల్ గురించి ఒక పోస్ట్ పెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. బీజేపీ, నరేంద్ర మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్ గాంధీ ప్రసంగించిన వీడియోని ఆయన షేర్ చేస్తూ.. రాహుల్ ఆన్ ఫైర్ అని రాసుకొచ్చారు. ఇదే ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ట్వీట్‌తో పాకిస్తాన్, కాంగ్రెస్‌కి మధ్య స్నేహం ఉందని మరింత స్పష్టమైందని బీజేపీ ఆరోపణలు గుప్పిస్తోంది.

# నాలుగు కంటైనర్లలో 2 వేల కోట్లు

● అనంత సరిహద్దులో పట్టుకున్న పోలీసులు
● విచారణ తరువాత ఆర్బీఐకి సంబంధించినదిగా వెల్లడి



అనంతపురం.. అసలే ఎన్నికల కాలం.. కొంచెం అనుమానం వచ్చినా ఆపి చెక్ చేయాల్సిందే.. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఫ్లయింగ్ స్క్వాడ్స్.. పోలీసుల బందోబస్తు, రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఇలా ఎన్నో ప్రాంతాల్లో పోలీసులు పకడ్బంధీగా డేగ కన్నుతో నిఘా పెట్టారు.. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ప్రలోభాలను నియంత్రించేందుకు ఎన్నికల సంఘం ఎక్కడికక్కడ చర్యలు చేపట్టింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నాటినుంచి వేలాది కోట్ల రూపాయల నగదు, మద్యం బాటిళ్లను పోలీసులు పట్టుకున్నారు.. అంతేకాకుండా.. లెక్కా పత్రాలు లేని బంగారం, వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. గతంలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పట్టుబడిన డబ్బుతో పోలిస్తే.. ఈ సారి భారీగా నగదు పట్టుబడుతోంది.. 19 ఏప్రిల్ నుంచి జూన్ 1 2024 వరకు ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇప్పటికే రెండు విడతల పోలింగ్ పూర్తయింది.. నాలుగో విడతలో మే 13న ఏపీ, తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. పోలింంగ్ కు 10 రోజుల గడువు ఉండటంతో పోలీసులు డేగ కళ్లతో నిఘాపెట్టారు.
అనంతవురం జిల్లా గజరాంపల్లి దగ్గర తనిఖీల్లో పోలీసులు కంటైనర్లను ఆపి చెక్ చేయగా.. నగదు కనిపించింది. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కంటైనర్లపై పోలీస్ స్టిక్కరింగ్ అని ఉన్నప్పటికీ.. ఎన్నికల డబ్బు అని అనుమానంతో పోలీసులు ఆపారు..
చివరకు విచారణ తర్వాత ఆర్బీఐ డబ్బుగా పోలీసులు గుర్తించారు. కంటైనర్లు కేరళ నుంచి హైదరాబాద్ వస్తున్నాయని.. పక్కా ఆధారాల ధృవీకరణ తర్వాత వదిలేశామని పోలీసులు తెలిపారు.

# ప్రజ్వల్ ఓ మాస్ రేపిస్ట్

● 400 మంది మహిళలపై అఘాయిత్యం ● రాహుల్ సంచలన ఆరోపణలు
● అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరుతున్న ప్రధాన మంత్రి ● దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



శివమొగ్గ: మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదావు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్ను మాస్ రేపిస్ట్ గా పేర్కొన్నారు.ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి, వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార ఘటన . ఓట్ల గురించి వాళ్లు (భాజపా కూటమి) అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోదీ మద్దతు పలికారు అని రాహుల్ గాంధీ ఆరోపించారు.
ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని భాజపాకు చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోదీ, అమిత్ షా సహా భాజపా నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.
మరోవైవు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్మెల్యే రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. కేసు విచారణకు హాజరుకావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసివుచ్చిన దర్యాప్తు బృందం.. ఆయనపై తాజాగా లుక్అవుట్ నోటీసు జారీ చేసింది.

ప్రజ్వల్ రేవణ్ణపై లుక్అవుట్ నోటీసు

ప్రజ్వల్ లపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసు కర్ణాటక రాజకీయాల్లో పెను దుమారానికి దారితీసింది. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. విచారణకు హాజరవ్వాలని ఇటీవల వీరిద్దరికీ నోటీసులు జారీ చేసింది. అయితే, తనకు సమయం కావాలని ప్రజ్వల్ కోరారు. ఇందుకు తిరస్కరించిన సిట్ నేడు ఆయనపై లుక్అవుట్ నోటీసు జారీ చేసింది.హాసన సిట్టింగ్ ఎంపీగా ఉన్న ప్రజ్వల్ రేవణ్ణ.. ఈ కేసు వెలుగులోకి రాగానే దేశం విడిచి వెళ్లిపోయారు. ఈ కేసుపై నిన్న తొలిసారిగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. విచారణకు హాజరయ్యేందుకు వారం రోజులు గడువు కావాలని కోరారు. వాస్తవాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. ఆయన అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. ఈ క్రమంలోనే లుక్అవుట్ నోటీసు ఇచ్చింది. దీంతో ప్రజ్వల్ దేశంలో అడుగుపెట్టగానే పోలీసులు కస్టడీలోకి తీసుకునే వీలు ఉంటుంది. ప్రస్తుతం ఆయన జర్మనీలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైవు, విచారణకు సహకరిస్తానని తండ్రి హెచ్డీ రేవణ్ణ ఇప్పటికే వెల్లడించారు.

# మోదీ, రేవంత్ రెడ్డిలకు నోటీసుల్లేవు

● కేసీఆర్ గొంతు నొక్కారు : ఈసీపై కేటీఆర్ ఆగ్రహం
● శ్రీరాముడి ఫొటోతో ప్రచారం చేస్తున్న అరుణ్ గోవిల్‌పై చర్యలు లేవన్న కేటీఆర్
● మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న మోదీ, అమిత్ షాలకు నోటీసులు జారీ చేయడం లేదు ● ఈసీ బీజేపీ కనుసన్నుల్లో నడుస్తుంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీజేపీ నేతలు ఏం మాట్లాడినా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వడం లేదని, కానీ కేసీఆర్ గొంతును మాత్రం నొక్కారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన బీఆర్ఎస్ భవన్‌లో మాట్లాడుతూ... ఎన్నికల సంఘం కూడా బీజేపీ కనుసన్నల్లో పని చేస్తోందని ఆరోపించారు. తాము ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. శ్రీరాముడి ఫొటోతో ప్రచారం చేస్తున్న అరుణ్ గోవిల్‌పై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్న ప్రధాని మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు నోటీసులు జారీ చేయడం లేదని ఆరోపించారు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌పై మాత్రం 48 గంటల పాటు నిషేధం విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, దేశంలోని ప్రస్తుత ప్రిస్థితులు చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణ్యాలు దానికి అనుగుణంగా జ్రిగిన నియామ్కాలు, స్వ్యంప్రిప్తి సంస్థ్లు త్మ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్న్గా తెలిసిపోతోందన్నారు. ఈసీ బీజేపీ కనుసన్నుల్లో నడుస్తోందనే విషయంలో తమకు ఎలాంటి రెండో ఆలోచ్న, అభిప్రాయం లేవన్నారు. దేశంలో బీజేపీ వాళ్లు జాతులు, మ్తాల ఆధారంగా ప్ర్ధాని, హోంమంత్రి మ్తుష్యాలు రెచ్చొట్టేలా మాట్లాడినా, విద్వేషాన్ని రెచ్చొట్టేలా దారుణ్మైన వ్యాఖ్య్ చేసినా, ప్ర్త్య పార్టీల్ను బీజేపీ నాయ్కులు బండ్బూతులు తిడుతున్నా.. వాళ్ల బీజేపీ4ఇండియా అఫిషియ్ల్ ట్విట్ట్ ముస్లింల్పై విషం చిమ్ముతూ.. ప్ర్చారం చేస్తున్నా ఎలాంటి చర్యా లేదన్నారు. ముస్లింలే ఎక్కువ మంది పిల్లల్ని కంటారని ఇటీవల మోదీ వ్యాఖ్యానించారని, ఈ వ్యాఖ్యలపై 25 వేలమంది పౌరులు ఈసీకి ఫిర్యాదు చేస్తే కనీసం మోదీకి నోటీసులివ్వలేదన్నారు. మోదీకి ఎన్నికల సంఘం భయపడిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చిందని, దీనికి తమ లాయర్లు, నాయకులు స్పందించి లీగల్ సెల్ ద్వారా జవాబు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. సిరిసిల్లలో ఎండిన పంటలు చూసిన తర్వాత కేసీఆర్ ఆవేదనతో మాట్లాడినట్లు చెప్పారు. ఆవేదనలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసినందుకు... కొంత పరుషంగా మాట్లాడినందుకు 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారన్నారు.

# సీబీఐపై మా కంట్రోల్ లేదు..


● సుప్రీం కోర్టుకు తేల్చి చెప్పిన కేంద్రం ● సీబీఐ దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదు
● రాజ్యాంగంలో ఆర్టికల్ 131 ప్రకారం మా అనుమతి తప్పనిసరి ● పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్

ఢిల్లీ: సీబీఐపై తమ కంట్రోల్ ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తేల్చిచెప్పింది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 131 ప్రకారం ఈ కేసు వేసింది.
సీబీఐకి ఇచ్చిన సాధారణ సమ్మతిని రాష్ట్రం ఉపసంహరించుకున్నా దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమ రాష్ట్రంలో కేసులను దర్యాప్తు చేస్తోందని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం తరవున సుప్రీంకోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనానికి రాజ్యాంగంలోని 131వ అధికరణం రాజ్యాంగంలోని అత్యంత పవిత్రమైన అధికార పరిధి అని, అందులోని నిబంధనలు ఉండవని చెప్పారు. కేసులను భారత ప్రభుత్వం దాఖలు చేయలేదని, సీబీఐ నమోదు చేసిందని సొలిసిటరల్ జనరల్ తెలిపారు. సీబీఐ స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని.. కేంద్ర ప్రభుత్వ ప్రమేయం లేదని వివరించారు. ఆర్టికల్ 131 అనేది కేంద్రం, రాష్ట్రాల అధికార పరిధికి సంబంధించింది. బెంగాల్లోని మమతా బెనర్జీ ప్రభుత్వం 2018లోనే రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తు అనుమతిని ఉపసంహరించుకుంది. తద్వారా రాష్ట్రంలో సీబీఐ దాడులు ఆగిపోయాయి.ఈ మధ్య సందేశ్ ఖాలీ వివాదం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్న వేళ ఈడీ బృందంపై దాడి జరిగింది. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. దీంతో తమ రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తునకు అనుమతి లేకున్నా.. సందేశ్ ఖాలీ కేసును ఎలా విచారిస్తారని ప్రభుత్వ వాదన. దీంతో దీదీ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



# మండుతున్న ఎండలు
# భానుడి ప్ర‘కోపం’

● నిర్మానుష్యంగా హైదరాబాద్ రోడ్లు
● పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:రాష్ట్రంలో ఎండలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా పలు జిల్లాల్లో 46 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. సూర్యుడి ప్రతాపంతో హైదరాబాద్ నగరంలో రోడ్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రాష్ట్రంలో రోజురోజుకూ భానుడు భగ్గుమంటున్నాడు. ఇప్పటికే పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను దాటేయగా, తాజాగా పది జిల్లాల్లోని 20 మండలాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 46 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. పెరిగిన ఎండల కారణంగా హైదరాబాద్ నగరంలో పగటి వేళలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. సాధారణం కన్నా 2 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వాతావరణ శాఖ కొన్ని జిల్లాలకు రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.పగటి వూట ప్రజలు బయటకు రావాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో వడ దెబ్బ కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారు. అత్యవసరం అయితే తప్ప బయట తిరగొద్దని, శరీరంపై ఎండ పడకుండా పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలు ధరించాలని టోపీలు, గొడుగులు వాడాలని వాతావరణ శాఖ సూచించింది. ఇంటి పట్టున ఉండేవారు కూడా నీరు ఎక్కువగా తాగాలని, నీటి శాతం అధికంగా ఉండే దోస, వుచ్చకాయ, కర్బూజ, ద్రాక్ష, నిమ్మ జాతి పండ్లు తినడం, కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మ రసంలో కాస్త ఉప్పు కలువుకుని తాగాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆరు బయట పనులు చేయాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎండల తీవ్రత నమోదవుతోంది. గత సంవత్సరం మే నెలతో పోల్చితే, ఈసారి ఏకంగా 7.5 డిగ్రీలకు పైగా పెరిగింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 5వ తేదీ వరకు వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండల తీవ్రత దృష్ట్యా ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఎండ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

# బీజేపీకి వేసే ప్రతి ఓటు - రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది : సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఢిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆటలు, తెలంగాణలో సాగవని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతోనే 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని ఆయన దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు.రైతుల పోడు భూముల సమస్యలపై, కేసీఆర్ దృష్టి పెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఇక్కడి ప్రాంతంలో విద్యాభివృద్ధికి బీజేపీ ఎటువంటి కృషి చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో గోండులకు బీజేపీ స్థానం ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గోండులు, లంబాడ హక్కులను కాపాడలేదని మండిపడ్డారు. ఇంతవరకు ఆదిలాబాద్ లోక్‌సభ టికెట్‌ను మహిళలకు ఏ పార్టీ ఇవ్వలేదని, తొలిసారిగా ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను మహిళలకు కేటాయించినట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు.రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 1881 నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు లెక్కిస్తున్నామని, 2021లో జనాభా లెక్కించాల్సి ఉన్నా బీజేపీ లెక్కించలేదని పేర్కొన్నారు. 2021లో జనాభాను లెక్కించకుండా అమిత్‌షా కుట్ర చేశారని, రిజర్వేషన్లను రద్దు చేయాలనే అజెండాతో 2021లో జనాభాను లెక్కించలేదని సీఎం దుయ్యబట్టారు.రిజర్వేషన్లు రద్దు చేయాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలంటే 50 శాతం రాష్ట్రాలు ఒప్పుకోవాలని, రిజర్వేషన్ల రద్దు కోసమే 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాలను పడగొట్టారని మండిపడ్డారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు, రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుందని, రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేయాలని బీజేపీ చూస్తోందన్నారు.రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ మార్పుపై మాట్లాడుతున్నా అని తనపై అమిత్‌షా కేసు పెట్టించారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ తనపై 200 కేసులు పెట్టినా భయపడలేదని, కేసులుపెట్టి మోదీ నన్ను బెదిరించగలరా? ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ సుల్తాన్‌లు తెలంగాణపై దాడి చేయాలనుకుంటున్నారని, బీజేపీ ఆటలు సాగవని స్పష్టం చేశారు. బీజేపీ చేసే కుట్రలను అడ్డుకుంటానన్నారు. రాష్ట్రానికి బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగితే, మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని, తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు.

# రేవంత్ రెడ్డికి శిక్ష తప్పదు

● అమిత్ షా ఫేక్ వీడియో పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే... వదిలే ప్రసక్తే లేదు: కిషన్ రెడ్డి ● ఫేక్ వీడియోలో ఎవరి ప్రమేయం ఉన్నా ఊచలు లెక్కపెట్టక తప్పదని హెచ్చరిక ● కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు నాలుగు నెలల్లోనే విసిగిపోయారన్న కిషన్ రెడ్డి
● తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప ఏమీ ఇవ్వననే రేవంత్ రెడ్డి నెత్తిన పెట్టుకున్నారని ఎద్దేవా
● తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ అమిత్ షా ఫేక్ వీడియోను సృష్టించింది కాంగ్రెస్ పార్టీయేనని... దీనికి పూర్తి బాధ్యత సీఎంగా, టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిదేనని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఈ అంశంలో ఆయనే మొదటి ముద్దాయి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ఫేక్ వీడియో సృష్టిలో ఎవరు ఉన్నా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఫేక్ వీడియోలో ఎవరి ప్రమేయం ఉన్నా జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చాలు బుజ్జగింపు రాజకీయాలు, అవినీతి, అక్రమాలు, మాఫియా, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందన్నారు. తెలంగాణలో ప్రధాని మోదీకి ఆదరణ పెరుగుతోందన్నారు. దీనిని కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని అన్నారు. కేసీఆర్‌ను గద్దెదించడానికి పదేళ్లు పట్టిందని, కానీ నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిన్న అకస్మాత్తుగా... ఏమైందో తెలియదు కానీ ముఖ్యమంత్రి ఏ రకంగా గాడిద గుడ్డు పెట్టించాడో తనకు తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి గాడిదలకు కూడా గుడ్లు వుట్టిస్తున్నాడని చురక అంటించారు. గాడిద గుడ్డును తలపై పెట్టుకొని... నేను మీకు ఇచ్చేది ఇదే... ఇంకా ఏమీ లేదు.. ఈ గాడిద గుడ్డు తప్ప అని రేవంత్ రెడ్డి చెబుతున్నారని విమర్శించారు.
నిన్నా మొన్నా రాజ్యాంగం అన్నారని, నిన్న సాయంత్రం గాడిద గుడ్డు నెత్తిపై పెట్టుకొని ఊరేగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందన్నారు. అప్పుడే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. అమిత్ షా మార్ఫింగ్ వీడియోను రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్ పెత్తనం... తెలంగాణ పౌరుషం.. ఇవేం మాటలు అన్నారు. అసలు రేవంత్ రెడ్డి ఏ రోజైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. నాడు టీడీపీలో ఉండి ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో మేమే ఉన్నామని... ఇక్కడకు గుజరాత్ రావాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడి కాంగ్రెస్ పార్టీ వారికి తెలంగాణ బీజేపీ పౌరుషం చాలన్నారు. మీ కాంగ్రెస్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ బీజేపీ పౌరుషం చాలన్నారు. ఇక్కడ మమ్మల్ని దాటుకుంటూ పోతేనే గుజరాత్ వెళతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ డీఎన్ఏనే ఇటలీది... విదేశీ పార్టీ అని విమర్శించారు. ఐఎన్‌సీ అంటేనే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని చురక అంటించారు. రాహుల్ గాంధీ పని అయిపోయిందన్నారు. అందుకే ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి పారిపోయాడని ఎద్దేవా చేశారు.
లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ గడ్డ మీద కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను పాతర వేయడం ఖాయమన్నారు. ఓటుకు నోటు కేసులో మీరు నాకు మద్దతిచ్చారు... మీ హయాంలో జరిగిన కేసుల్లో నేను మద్దతిస్తాను... మనిద్దరికి మధ్య మజ్లిస్ పార్టీ ఉందని రేవంత్ రెడ్డి... కేసీఆర్‌తో డూప్ ఫైట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది రేవంత్ రెడ్డి వల్ల కాదన్నారు. కేసీఆర్ అవినీతి, కుటుంబపాలన, దుర్మార్గపు చర్యల వల్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు.
తమకు అవకాశం వచ్చినప్పుడల్లా ముస్లిం, దళిత, ఆదివాసీ బిడ్డలను వరుసగా మూడుసార్లు రాష్ట్రపతులుగా చేశామన్నారు. ఓ బీసీ బిడ్డను ప్రధానిగా చేశామన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే యూపీఏ పదేళ్ల కాలంలో తెలంగాణకు ఏమి ఇచ్చారు? ఈ పదేళ్ల మోదీ హయాంలో మేం ఏమిచ్చామో చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. మోదీ ప్రభుత్వం ఇస్తామంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చుకోలేదని మొన్నటి వరకు అసెంబ్లీలో కూడా కాంగ్రెస్ నేతలు పలికారన్నారు. కానీ ఇప్పుడు ఎన్నికలు రాగానే గాడిద గుడ్డు పెట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

# మలుపులు తిరుగుతున్న మార్ఫింగ్ కేసు

## మరోసారి గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాదు:కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు మరోసారి హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వచ్చారు. ఈ కేసులో ఇప్పటికే సీఎం రేవంత్ సహా పలువురికి నోటీసులు ఇవ్వగా, తాజాగా మరో నలుగురికి నోటీసులు ఇచ్చేందుకు వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసుకు సంబంధించి మరో నలుగురికి నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీసులు మరోసారి గాంధీభవన్‌కు వచ్చారు. పీసీసీ లీగల్ సెల్ నాయకులతో మాట్లాడి నోటీసులు ఇస్తామన్న ఢిల్లీ పోలీసులు, లీగల్ సెల్ నాయకులు లేకపోవడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు.



# గుంపు మేస్త్రీ బాండ్ పేపర్ బౌన్స్ అయింది : హరీశ్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గుంవుమేస్త్రీ బాండ్ పేపర్ బౌన్స్ అయిందని, వారికి శిక్ష పడాల్సిందేనని... అందుకే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి బీజేపీతో చేతులు కలిపారని ఆరోపించారు. అహంకారం వచ్చిందని మండిపడ్డారు. నర్సాపూర్ నియోజ్కవ్గం దౌల్తాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోలో ముఖ్యమంత్రిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రజల తరువున కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తుంటే... చెడ్డి ఊడగొడుతానని ముఖ్యమంత్రి అంటున్నారని... కానీ ఆ స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడుతారా? అని నిలదీశారు. పంట కొనుగోలు ఎందుకు చెయ్యడం లేదు? రైతుల జీవితాలతో ప్రభుత్వం ఎందుకు ఆడుకుంటోంది? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారును గెలిపించాలన్నారు. గుంవు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరాల్సి వ్చ్చింది? రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసినం దుకు కాంగ్రెస్ పార్టీలో చేరారా? లేక చెప్పుతో రైతులను కొడుతా అన్నం దుకు కాంగ్రెస్‌లో చేరారా? అని నిలదీశారు. కష్టకాలంలో పార్టీని వదిలి పెట్టడం న్యాయమా? అని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఆయనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మోసం చేసి వెళ్లాడన్నారు. పార్టీల కోసం జ్రుగుతున్న ఎన్నిక్లు కాదని తెలంగాణ భవిష్యత్తు కోసం అని అన్నారు.

# సీతక్క రిక్వెస్ట్‌తోనే ఆదిలాబాద్ టికెటిచ్చారు

● సామాన్య మహిళా ప్రభుత్వ ఉద్యోగి సుగుణకు టిక్కెట్ ఇచ్చామన్న రేవంత్ రెడ్డి ● పోడు భూముల సమస్యపై కేసీఆర్ దృష్టి పెట్టలేదని ఆరోపణ ● బీజేపీ, బీఆర్ఎస్ లంబాడ, గోండుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శ ● ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సుగుణను గెలిపించాలని విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :ఆదిలాబాద్ నుంచి తాము మహిళకు, సామాన్య ప్రభుత్వ ఉద్యోగికి ఎంపీ టిక్కెట్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి సీతక్క రిక్వెస్ట్‌తో సోనియా గాంధీ ఆత్రం సుగుణ అనే ఆడబిడ్డకు టిక్కెట్ ఇచ్చారని తెలిపారు. మీ తరవున సీతక్క ఉంటారని.. మీ తరవున సుగుణ నిలబడ్డారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సుగుణకు అందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆమెకు డబ్బులు ఉన్నాయని టిక్కెట్ ఇవ్వలేదని, చదువుకున్నారని, ఆదిలాబాద్ సమస్యలపై అవగాహన ఉందని ఇచ్చామన్నారు. గురువారం ఆయన ఆసిఫాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పోడు భూముల సమస్యపై కేసీఆర్ దృ‌ఎష్టి పెట్టలేదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో విద్యాభివృ‌ఎద్ధికి బీజేపీ కృ‌ఎషి చేయలేదన్నారు. కేంద్రమంత్రివర్గంలోనూ గోండులకు స్థానం దక్కలేదని విమర్శించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గోండులు, లంబాడ హక్కులను కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు ఆదిలాబాద్ లోక్ సభ టిక్కెట్ను మహిళలకు ఇవ్వలేదన్నారు. కానీ కాంగ్రెస్ సామాన్య మహిళా ఉద్యోగికి టిక్కెట్ ఇచ్చిందన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో సోయం బావురావును గెలిపిస్తే ఆదిలాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. చివరకు ఈ ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రస్తుత బీజేపీ అభ్యర్థి నగేశ్, బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు చేసిందేమీ లేదన్నారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టును కేసీఆర్ నిర్లక్ష్యం చేశారన్నారు. సీసీఐ మూతపడితే కేసీఆర్, మోదీ పట్టించుకోలేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చాలా వనరులు ఉన్నప్పటికీ ఎలాంటి అభివృ‌ఎద్ధి జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తోందన్నారు. విద్యా, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.

# బండి సంజయ్ రాముడి ఫొటోతో ఓట్లు అడుగుతున్నారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌పై ఇన్నాళ్లు తన నియోజకవర్గంలో తిరగలేదని, ఎక్కడా అభివృ‌ఎద్ధి చేయలేదని ఇప్పుడు వచ్చి అక్షితలు పంచి రాముడి ఫొటో పెట్టి ఓట్లు అడుగుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. గురువారం మంత్రి హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుండ మండలం నాగంపేట గ్రామంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ తరవున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు ఇచ్చిందని, వాటిని అమలు చేస్తున్నామన్నారు. తాము అమలు చేస్తున్నప్పటికీ ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని అడుగుతున్నారని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి రాకముందు నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చెప్పిందని మరి ఆ డబ్బులు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పారని, రైతులకు పెన్షన్ ఇస్తానని చెప్పారని... కానీ అవేమీ నెరవేరలేదన్నారు. తెలంగాణకు విభజన హామీలు కూడా అమలు చేయలేదన్నారు. పైగా నల్లచట్టాలు తెచ్చి అందర్నీ ఇబ్బంది పెట్టారన్నారు. మరి బీజేపీ వాళ్లు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు? అని నిలదీశారు. మనమంతా హిందువులం కాదా? కానీ వారు రాముడి ఫొటోతో ఓట్లు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు బీజేపీ అధికారంలో ఉందని బండి సంజయ్ అయిదేళ్లు ఎంపీగా ఉన్నాడని కరీంనగర్‌కు ఏం చేశాడని నిలదీశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు జమ్మికుంట మండలానికి మోడల్ స్కూల్, కస్తుర్బా స్కూల్, రైల్వే స్టేషన్, ఫైర్ స్టేషన్ తెచ్చానని గుర్తు చేశారు. తిరుపతికి రైలు కూడా తీసుకువచ్చానన్నారు. ఇలాంటి అభివృ‌ఎద్ధి మళ్లీ జరగాలంటే ఇక్కడ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్‌లోనే పుట్టాను... కాంగ్రెస్ పార్టీలోనే చస్తాను

● సినీ నిర్మాత బండ్ల గణేశ్ ● పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు ● తెల్లారి లేస్తే తలుచుకునే తామే అసలైన హిందువులం ● కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చెప్పుకోవడానికి గర్వపడతానని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తాను కాంగ్రెస్ పార్టీలోనే వుట్టానని... కాంగ్రెస్ పార్టీలోనే చస్తానని ప్రముఖ సినీ నిర్మాత, కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేశ్ అన్నారు. గురువారం మంథనిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో పద్నాలుగు లోక్ సభ స్థానాలు పక్కాగా గెలవాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృ‌ఎష్ణ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. తాను మంథనికి వచ్చినప్పుడు కొందరిని ఎవరికి ఓటు వేస్తావని అడిగితే... సర్ మేం హిందువులం బీజేపీకి ఓటేస్తామని చెప్పారని పేర్కొన్నారు. దీంతో అసలైన హిందుత్వ పార్టీ కాంగ్రెస్ అని వారికి చెప్పానన్నారు. బాబూ, నాకు 50 సంవత్సరాలు. 34 ఏళ్లు శబరిమలై వెళ్లి వచ్చాను. నువ్వు నాకంటే గొప్ప హిందువు కాదు. మీరు శ్రీరామ్ శ్రీరామ్ అంటూ పేరెత్తుతున్నారు. కానీ నేను బతికేదే శ్రీరాముడిని నమ్ముకొని మేం నమ్ముకునేదే ఆంజనేయుడిని. మేం ఉదయం నిద్రలేస్తే అంజనేయుడిని, వెంకటేశ్వరస్వామిని, అయ్యప్పను తలుచుకుంటాం. ముస్లిం, క్రైస్తవులను గౌరవిస్తాం.. మా కంటే హిందువులు ఎవరూ లేరు. మీరు హిందువు పేరు చెప్పుకుంటున్నారు.. మా అణువణువునా హిందుత్వం ఉంది. కాంగ్రెస్ పార్టీయే హిందూ పార్టీ' అని వారికి సమాధానం ఇచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎంత సేవ చేసిందో అందరికీ తెలుసునన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్, అంబేద్కర్ ఆశయాలను నిలబెడుతున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. అందరినీ అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేయడమే ధర్మమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చెప్పుకోవడం గర్వకారణమన్నారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

● ఈ నెల 6వ తేదీకి వాయిదా వేసిన రౌస్ అవెన్యూ కోర్టు
● సీబీఐ, ఈడీ కేసుల్లో బెయిల్ కోసం పిటిషన్
● ఇరువర్గాల వాదనల పూర్తి.. సోమవారం వెలువడనున్న తీర్పు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి :తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై తీర్పును కోర్టు వాయిదా వేసింది. కవిత బెయిల్ పిటిషన్లపై ఇప్పటికే వాదనలు పూర్తికాగా.. గురువారం (నేడు) తీర్పు వెలువరించనున్నట్లు కోర్టు గత విచారణలో తెలిపింది. అయితే, నేటి ఉదయం మరోమారు తీర్పును వాయిదా వేసింది. ఈ పిటిషన్లపై ఈ నెల 6న (సోమవారం) తీర్పు వెలువరిస్తామని జడ్జి వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత జైలుపాలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న కవిత.. తనను సీబీఐ అరెస్టు చేయడంపై న్యాయపోరాటం చేస్తున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మార్చి 15 న అరెస్టు చేశారు. ఢిల్లీ కోర్టు కస్టడీ విధించడంతో ఆమెను తీహార్ జైలుకు పంపించారు. జైలులో ఉన్న కవితను ఇదే కేసులో ఈ నెల 11న సీబీఐ కూడా అరెస్టు చేసింది. కోర్టు అనుమతితో అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ అరెస్టులపై కోర్టులో కవిత పోరాడుతున్నారు. ఈడీ, సీబీఐ కేసులలో బెయిల్ కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తొలుత మధ్యంతర బెయిల్ కోసం కవిత దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు తోసివుచ్చింది. దీంతో పూర్తిస్థాయి బెయిల్ కోసం కవిత మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ఈడీ, సీబీఐ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. కవితకు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను బెదిరించే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసులో ఆధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేస్తూ బెయిల్ పిటిషన్ తిరస్కరించాలని కోర్టును అభ్యర్థించారు. అటు కవిత తరవున వాదనలు కూడా విన్న న్యాయస్థానం.. నేడు (గురువారం) తీర్పు వెలువరిస్తుందని భావించగా మరోసారి వాయిదా వేసింది. దీంతో కవితకు బెయిల్ వస్తుందా రాదా అని బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# పచ్చని పుడమి కోసం వృక్ష వేద్ అరణ్య

● పద్మశ్రీ జాదవ్ పాయంగ్.. సంతోష్ కుమార్‌ల ఆలోచనల్లోంచి కొత్త కార్యక్రమం
● అస్సాంలోని జోర్హట్ అడవిలో పదివేల మొక్కలు నాటే కార్యక్రమం మొదలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా మొక్కల పెంపకం, పర్యావరణహిత కార్యక్రమాలను చేపట్టిన రాజ్యసభ మాజీ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అస్సాంకు చెందిన ప్రముఖ ప్రకృ‌ఎతిప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహిత జాదవ్ పాయంగ్‌తో కల్సి అస్సాంలో వృ‌ఎక్ష వేద్ అరణ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. పచ్చని భవితకు బాటలు వేసేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు వృ‌ఎక్ష వేద్ అరణ్య ఉపయోగపడాలన్ ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అస్సాంలోని జోర్హట్ అటవీ ప్రాంతంలోని అరుణాచల ద్వీపంలో మొలాయి కథోని అటవీ ప్రాంతంలో గురువారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వృ‌ఎక్ష వేద్ అరణ్యలో భాగంగా తాము పదివేల మొక్కలు నాటబోతున్నట్టు జాదవ్ పాయంగ్ వెల్లడించారు. అస్సాంలోని మొలాయి కథోని అటవీ ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ కరుణాకర్ రెడ్డి, రితిరాజ్ వుకాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాదవ్ పాయంగ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మనం అందించే అత్యంత విలువైన సంపద వృ‌ఎక్ష సంపదనే అని, వృ‌ఎక్షాలను కొట్టివేయకుండా పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు. వృ‌ఎక్షాలు కూడా మనుషులలాగే జీవాలని, అవి తాము బతుకుతూ.. మనకు బతుకును ఇస్తున్నాయని, వాటిని కాపాడుకోవడం ప్రతీ మనిషి బాధ్యత అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పర్యావరణానికి చేస్తున్న కృ‌ఎషికి వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటాలంటూ సంతోష్ చేస్తున్న ప్రయత్నం విజయవంతమైందని, దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు.



సంతోషం వ్యక్తం చేసిన సంతోష్..

ప్రకృ‌ఎతి ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహిత జాదవ్ పాయంగ్ వృ‌ఎక్ష వేద అరణ్య కార్యక్రమాన్ని మొదలు పెట్టడంపై మాజీ ఎంపీ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జె.సంతోష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. చెట్లపై జాదవ్ పాయంగ్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనం ఈ కార్యక్రమం అని అభివర్ణించారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని సంతోష్ పిలువునిచ్చారు. ఈమేరకు ఆయన ట్విట్టర్(ఎక్స్) ద్వారా కార్యక్రమం ప్రారంభించిన వారికి అభినందనలు చెప్పారు..

# సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్...



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా దీని బాధితులేనని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు, రిమాండ్‌లు జరిగాయన్నారు. ఈ కేసును నీరుగార్చేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు చూస్తున్నారని, ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం కూడా ఉందని ఆరోపించారు. చాలా ఆరోపణలపై సిట్‌లు వేయడం, మూసివేయడం సాధారణంగా మారిందన్నారు. ఇది దేశభద్రతకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో రాధాకిషన్ రావు చెప్పారని వెల్లడించారు. తన కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. 317 జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో తనను అరెస్ట్ చేయడానికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందు వాస్తవాలను ఎందుకు పెట్టడం లేదు? అని ప్రశ్నించారు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇందులో కాంగ్రెస్ పార్టీ హస్తం ఉన్నట్లేనని ప్రజలు అర్థం చేసుకుంటారన్నారు.

# రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లపై రఘునంద్ రావు తీవ్ర విమర్శలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లపై మెదక్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం కుక్నూరుపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కేసీఆర్‌ను టీవీలో చూసి సంతోషపడాల్సిందే తప్ప ఇంతవరకు ఆయన మన వద్దకు వచ్చింది లేదన్నారు. బతుకమ్మ ఆడితే పైసలు రావడం లేదని చెల్లె ఢిల్లీకి పోయి సారా దుకాణం తెరిచి దందా మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. అందుకే ఆమె ఇప్పుడు జైల్లో ఉన్నారన్నారు. సూట్‌కేసుల ఆశతో వెంకట్రామిరెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు వెంట తిరుగుతున్నారని ఆరోపించారు.

# ఇంతకంటే సిగ్గుమాలిన చర్య లేదు

ఇంద్రకరణ్ రెడ్డిపై బాల్క సుమన్ తీవ్ర విమర్శలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంద్రకరణ్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు మంత్రి పదవులు అనుభవించి, ఇప్పుడు కష్టకాలంలో పార్టీ మారడం అంటే తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇంతకన్నా నీతిమాలిన, సిగ్గుమాలిన చర్య మరొకటి ఉండదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆయనకు రెండుసార్లు మంత్రిగా కేసీఆర్ అవకాశమిచ్చారన్నారు. ఓ పార్టీ అంతకంటే ఎక్కువ అవకాశం ఏమి ఇస్తుంది? అని ప్రశ్నించారు.సావుదలకు (చావుకు) ముందు అందులోకి (కాంగ్రెస్) వెళ్లి చేసేది ఏముంటుంది? అని నిలదీశారు. కేసీఆర్ రెండుసార్లు ఆయనకు అంతగా ప్రాధాన్యత ఇస్తే ఇలా చేశారన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న తమలాంటి వారికి, సీనియర్లకు, కేసీఆర్ కుటుంబంతో సన్నిహితంగా ఉన్నవారికి కూడా మంత్రిగా అవకాశం రాలేదని, కానీ ఇంద్రకరణ్‌కు కేసీఆర్ ఆ అవకాశం ఇచ్చారన్నారు. అందుకే నిర్మల్ నియోజకవర్గ ప్రజలు ఇంద్రకరణ్ రెడ్డికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. ఇంద్రకరణ్ పార్టీ మారిన ప్రభావం ఆదిలాబాద్, పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గాలపై పడి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు తగ్గుతాయన్నారు. ఇంద్రకరణ్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సరైనది కాదన్నారు.నాలుగు సీట్లలో కాంగ్రెస్ తమ పార్టీ నుంచి తీసుకున్న అభ్యర్థులనే నిలబెట్టిందని విమర్శించారు.

# బ్యాలెట్ పేపర్‌లో మార్పులపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిటిషన్

● త్వరగా నిర్ణయం తీసుకోండి: ఈసీకి హైకోర్టు సూచన
● చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుతో ఇద్దరు నామినేషన్
● బ్యాలెట్ పేపర్‌లో రెండు పేర్ల మధ్య 10 నెంబర్ల వ్యత్యాసం ఉండేలా ● ఈసీని ఆదేశించాలని బీజేపీ అభ్యర్థి పిటిషన్
● ఈ దశలో మార్పులపై ఉత్తర్వులు ఇవ్వలేమన్న న్యాయస్థానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకే పేరుతో ఉన్న ఇద్దరు నామినేషన్ వేసినందున ఒక్కో పేరు మధ్య కనీసం 10 నెంబర్ల వ్యత్యాసం బ్యాలెట్‌లో ఉండేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. బ్యాలెట్ పేపరులో మార్పులపై ఆయన వినతి పత్రాన్ని పరిశీలించి, వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికలసంఘాన్ని న్యాయస్థానానికి సూచించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గం నుంచి విశ్వేశ్వరరెడ్డితో పాటు 46 మంది నామినేషన్ దాఖలు చేశారని, పిటిషనర్ పేరు పోలిన మరో వ్యక్తి కూడా నామినేషన్ వేశారని బీజేపీ ఎంపీ అభ్యర్థి తరవు న్యాయవాది కోర్టుకు తెలిపారు. బ్యాలెట్‌లో నెంబర్ 2గా పిటిషనర్ పేరు ఉందని, ఐదో పేరుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి తండ్రి కాంతారెడ్డి పేరు ఉందన్నారు. పిటిషనర్ ప్రచారానికి వెళుతుంటే 5వ నెంబర్ అభ్యర్థి కదా? అని అడుగుతున్నారని, కాబట్టి ఈ రెండు పేర్ల మధ్య వ్యత్యాసం కనీసం 10 నెంబర్లు ఉండేలా ఈసీకి సూచించాలని కోర్టును కోరారు. దీనికి సంబంధించి గత నెల 30న ఎన్నికల సంఘానికి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. వినతిపత్రంపై నిర్ణయం తీసుకునే వరకు సీరియల్ నెంబర్లు కేటాయించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఈసీ తరవున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమల్లో ఉన్నందున పిటిషనర్ వినతి పత్రాన్ని పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఇరుపక్షాల వాదనలు న్యాయస్థానం బ్యాలెట్ పేపర్‌లో మార్పులు చేయాలని ఈ దశలో ఉత్తర్వులు ఇవ్వలేమని తెలిపింది. అయితే పిటిషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈసీకి సూచించింది.

# బీఆర్ఎస్‌కు ఒక్కసీటు రావడమూ కష్టమే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు రావడం కూడా కష్టమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ మతాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తోందని ఆయన విమర్శించారు.కేంద్రంలో ఆ పార్టీకి మరోసారి అవకాశమిస్తే రిజర్వేషన్లకు తూట్లు పడతాయని హెచ్చరించారు. రిజర్వేషన్ల పరిరక్షణ, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా కలిసి ఉంటున్న భారతీయుల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆరోపించారు.

రేవంత్ రెడ్డిని కలిసిన ఇంద్రకరణ్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎవడయ్యా వెంకట్రామిరెడ్డి.. ఏ ఊరోడు... ఎక్కడికి వచ్చి నిలబడ్డాడు?

● రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు ● నీలం మధుకు మద్దతుగా ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం ● వెంకట్రామిరెడ్డి ఎక్కడి వాడు? ఏం చేశాడు? అని నిలదీత ● డబ్బులు చూసి కేసీఆర్ ఆయనకు టిక్కెట్ ఇచ్చారని విమర్శ ● మీ భూములు గుంజుకొని... వ్యాపారం చేసుకున్నాడంటూ మండిపాటు ● ఇంతపెద్ద మెదక్‌లో స్థానికులు ఒక్కరూ లేరా? అని ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని బీఆర్ఎస్ నాయకులపై విమర్శల వర్షం కురిపించారు. ఎన్నాళ్లీ దొరతనమని ప్రశ్నించారు.

'ఎవడయ్యా ఆ వెంకట్రామిరెడ్డి? ఏ ఊరి వాడు? ఎక్కడి నుంచి వచ్చాడు? ఎవడు వాడు? ఎక్కడికి వచ్చిండు? ఎక్కడ నిలబడ్డాడు? ఏం చేసిండు మీకు? ఏం పెట్టిండి మీకు? మల్లన్న సాగర్‌లో ముంచినోడు కాదా? రంగనాయక సాగర్‌లో మిమ్మల్ని పాతరేసినోడు కాదా? వేలాదిమంది పోలీసులను దించి ఏటిగడ్డ, కిష్టావూర్, మల్లన్నసాగర్ ప్రాంతంలో రైతులను బందిపోట్లను చూసినట్లు చూసి... బందిపోట్ల దొంగల్లా రైతులకు బేడీలు వేసి పట్టుకొని పోలేదా? ఏటిగడ్డ కిష్టావూర్, మల్లన్నసాగర్ రైతులు ఈ విషయం మరిచిపోయారనుకుంటున్నారా? కేసీఆర్, హరీశ్ రావు ఏం చూసి ఆయనకు టిక్కెట్ ఇచ్చారు? నగదే కదా... ఎక్కడివి ఇవన్నీ? మీ భూములు గుంజుకొని... మీ భూముల మీద వ్యాపారం చేసి... మీ ప్రాంతాన్ని కొల్లగొట్టి... మీ ప్రాంతంలో వందల ఎకరాలు ఆక్రమించుకున్న వాడు ఎవడయ్యా... వెంకట్రామిరెడ్డి కాదా? వారి కంపెనీ పేరు రాజ్ వుష్ప కాదా? కూతవేటు దూరంలో వందల ఎకరాలను కొల్లగొట్టి... కలెక్టర్‌గా ఉండి మీ ఉసురు తీసినోడు... మిమ్మల్ని హింసించినోడు... మిమ్మల్ని చెట్టుకొకరిని కట్టి కొట్టినవాడు.. నాడు నిజాం వద్ద ఖాసీం రిజ్వీ ఎట్లనో... ఈ కేసీఆర్, హరీశ్ వద్ద వెంకట్రామిరెడ్డి మీ జీవితాలతో చెలగాటం ఆడినోడు కాదా? ఇవాళ అలాంటి వాడిని కరీంనగర్ నుంచి దించి మీ వద్ద ఎంపీగా నిలబెడితే... మీరు అమాయకులా... మీకు ఆలోచన లేదా? ఇంతపెద్ద మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో నిలబెట్టగలిగే ఒక్క సన్నాసి లేడా? అని నేను అడుగుతున్నాను. ఈ సన్నాసులు.. ఈ సోయిలేనోళ్లు... ఈ దద్దమ్మలు.. ఈ నీచులు మీమీద పెత్తనం చేస్తున్నారు.. అలాంటి వెంకట్రామిరెడ్డికి డిపాజిట్ గల్లంతు చేయాలని సిద్దిపేట సోదరులను అడుగుతున్నాన'ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

రంగనాయకసాగర్‌లో మీ భూములు గుంజుకొని రంగనాయకసాగర్‌లో ఫామ్ హౌస్ కట్టుకున్నోళ్లు మీకు కావాలా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురాలని పిలువునిచ్చారు. ఇక్కడ కౌన్సిలర్‌గా నామినేషన్ వేయాలన్నా, సర్పంచ్‌గా పోటీ చేయాలన్నా, ఎమ్మెల్యేగా నిలబడాలన్నా భయపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురాలన్నారు. సిద్దిపేటను 45 ఏళ్లుగా పాపాల భైరవుల్లా మామ, అల్లుడు పట్టి పీడిస్తున్నారని విమర్శించారు. వారి నుంచి ఈ ప్రాంతానికి విముక్తి కలిగించేందుకే తాను వచ్చానన్నారు. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చారన్నారు. సిద్దిపేట గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురువేయకపోతే శాశ్వతంగా బానిసత్వంలోకి వెళతామని హెచ్చరించారు. మొదటిసారి ఇక్కడ గడీల పాలనను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందన్నారు.

# నేడు కాంగ్రెస్ ప్రత్యేక మేనిఫెస్టో

● సన్నాహాలు పూర్తిచేసిన టిపిసిసి
● పార్లమెంటుకు ఎన్నికల తగ్గట్టుగా రూపకల్పన చేసిన నేతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలు 2024 - తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయనున్న కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి, కేంద్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ, అందుకనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఇటీవల 'న్యాయ్ పత్ర' పేరుతో జాతీయ స్థాయిలో మేనిఫెస్టోను విడుదల చేసిన ఆ పార్టీ, రేవు తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టోను రిలీజ్ చేయనుంది.పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో ఇటీవల జాతీయ స్థాయిలో మేనిఫెస్టో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే కేంద్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏం చేస్తామో చెప్పేందుకు రేవు తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఎన్నికల ప్రణాళికను రిలీజ్ చేయనున్నారు. రాష్ట్రంలో మాదిరిగా కేంద్రంలోనూ అధికారంలోకి వస్తే ఏమేం చేస్తారో వివరించనున్నారు. విభజన హామీలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం.

# రసవత్తర పోరులో నెల్లూరు పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల పోటీ


## సింహపురి కోటలో

# ఏ జెండా ఎగిరేను?

*నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గానికి రాజకీయంగా చాలా ప్రాధాన్యం ఉంది. ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువమంది ఉన్నారు. నెల్లూరు లోక్‌సభలో జెండా ఎగరేయాలని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కోవూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలు నెల్లూరు లోక్‌సభ స్థానం పరిధిలోకి వస్తాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని ఏడుకు ఏడు నియోజకవర్గాలు వైసిపి క్లీన్ స్వీప్ చేసింది. ప్రస్తుతం ఆ పరిస్థితి కాన రావటం లేదు. ఒకటి రెండు నియోజకవర్గాలకు పరిమితం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక్కడ లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థుల బలా బలాలు బలహీనతలు ఓ సారి బేరీజు వేసుకుంటే....*

**నెల్లూరు లోక్‌సభ అభ్యర్థిగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో ఉండగా ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.**





### వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

వ్యాపార వేత్తగానే కాక స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకునిగా కూడా ప్రజలలో పేరుంది. వైసిపిలో ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలలో చాలా ముందు న్నారు. దీనికి తోడు వేమిరెడ్డి బాట లో చాలా మంది వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీలో చేరటం. ఇప్పటికే బలంగా ఉన్న తెలుగు దేశం శ్రేణులు సైతం వేమిరెడ్డితో కలసి పని చేస్తుండటం కలసి వచ్చే అంశం. . ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. వైకాపా అభ్యర్థులు ఓడిపోతామని భయపడి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో అనుభవం ఉన్న విజయసాయి రెడ్డి. దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించిన వేమిరెడ్డి ఈ ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో ప్రతి స్థానం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. దీంతో తెలుగుదేశం జెండా 90శాతం ఎగరేస్తామన్న ధీమా వేమిరెడ్డిలో కనిపిస్తోంది.

### విజయసాయిరెడ్డి

వైసిపి అభ్యర్థిగా బరిలో వేణుం బాకం విజయసాయిరెడ్డి నెల్లూరు స్థానికుడైనా రెండు పర్యాయాలు ఈ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్య డిగా ఉన్నప్పటికీ పెద్దగా చేసింది లేదని. ఇక్కడ పార్టీ పరంగానూ చేసిందేం లేదన్న అపవాదు ప్రజలలో బలంగా ఉంది. అలాగే వేమిరెడ్డి తో పాటుగా వైసిపి కేడర్ చాలా వరకు వెళ్లిపోవటంతో పాటు జగన్ అక్రమాస్తుల కేసులో విజయ సాయి రెడ్డి ఏ2గా ఉండటం కూడా ఆతని ప్రచారానికి కొంత ఆటంకం కలిగిస్తోంది. నెల్లూరు సమగ్రాభివృద్ధి పేరుతో నెల్లూరు మేనిఫెస్టో ని ప్రకటించారాయన. 100 శాతం కమిట్మెంట్‌తో రూపొందించినదే . మన నెల్లూరు అని ప్రతి ఒక్కరూ సగర్వంగా చెప్పుకునేలా దేశంలోనే అగ్రగామి ప్రాంతంగా నెల్లూరును అభివృద్ధి చేస్తామని మాటిస్తూ ప్రచారం సాగిస్తున్నా...శాసనసభ్యులుగా కొందరు చేసిన దాష్టికాల ప్రభావం సాయి-ంరెడ్డి గెలుపు పడే ఆస్కారం ఉందని రాజకీయ పరిశీలకులు చెప్తున్న మాట.

## నెల్లూరు సిటీ గెలుపు జెండా ఎవరిదో?



### పొంగురు నారాయణ

మంత్రిగా పనిచేసిన అనుభవం, సేవా కార్యక్రమాలతో పాటు మంత్రి గా ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కువగా చూపిస్తూ తనదైన తీరుగా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతలు ఇక్కడి ప్రజలకు ఇసుక దొరక్కుండా చేసి, ఇతర రాష్ట్రాలకు తరలించడం, ఉపాధి కోల్పోయిన వారు అనేకమంది అధికార పార్టీ కి అండనిచ్చే పరిస్థితి లేక పోవటం నారాయణకు కలసి వచ్చే అంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిందని . ఎవరైనా అన్యా యా ్న ప్రశ్నిస్తే... వారిని జగన్ ప్రభుత్వం భయపెట్టి. వారిపై అక్రమ కేసు లు పెట్టి వేధిస్తోందంటూ తననే ఉదాహరణగా ఆయన ప్రచారం సాగిస్తున్నారు. నెల్లూరు సిటీని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి దిశగా పరుగులు తీయించి రాష్ట్రంలోనే మోడల్‌సిటీగా రూపొందిస్తానని హామీతో జనం ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు, లోకేష్‌ల ప్రచారం కలసివచ్చే అంశం. దీంతో తెలుగుదేశం పతాక ఎగరేస్తామన్న ధీమా తెలుగుతమ్ముళ్లలో కనిపిస్తోంది.

### షేక్ ఖలీల్ అహ్మద్



గతంలో పి అనీల్ కుమార్ యాదవ్ అరాచకాలు చేసారని తద్వారా ఆయ నని వేరో నియోజకవర్గానికి పంపి ఇక్కడ ఖలీల్‌ని అభ్యర్థిగా ప్రకటిం చింది. ఆయన కొత్త అభ్యర్థి అయినా జనంలో చొచ్చుకు లేకపోతున్నారు. పైగా మంత్రిగా పనిచేసిన అనీల్ కుమార్ యాదవ్ ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరపక పోవటం, ఆతని నోటి దురుసు ప్రజల ఇబ్బందుల ప్రభావం తీవ్రగా ఖలీల్‌పై పడుతోంది. కేవలం జగన్ ఇచ్చిన సంక్షేమమే తనని గెలిపిస్తుందన్న నమ్మకంతో ముందుకు సాగుతున్న ఆయన ప్రచార బాధ్యతనంతా అధిష్టానమే చూసుకున్నట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో నారాయణకే విజయావకా శాలున్నాయని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు.

## నెల్లూరు సిటీ గెలుపు జెండా ఎవరిదో?



### ఆత్మవిశ్వాసంతో ఆనం

వెంకటగిరిని టీడీపీ కంచుకోటగా భావిస్తున్న.. అయన అధిష్ఠానం పార్టీ నిర్ణయానికే ఓకే చెప్పి ఆత్మకూరు నుంచి పోటీ చేసేందుకు రామనారాయణరెడ్డి మొగ్గు చూపిం చారు. ఇది విధ్వంసకర ప్రభుత్వం. కొత్తవి కట్టడం చేతకాదు. ప్రభుత్వ భవనాన్ని ప్రభుత్వమే కూల్చేసింది అంటే.. ఎంత సైకోతనం. తన పతనాన్ని తానే కోరుకుంది. అందుకే, సైకో పోవాలి.. సైకిల్ రావాలి' అని ఆనం రామనారాయణరెడ్డి ప్రచారంలో ముందున్నారు. తెలుగుదేశం శ్రేణులు కూడా బాసటగా నిలవటంతో ఆయన ప్రచారం తారాస్థాయికి చేరి గెలుపు వైపు పరుగులు తీయిస్తోందన్న మాట స్థానికంగా వినిపిస్తోంది.

### మేక పాటి విక్రమ్ రెడ్డి



గత ప్రభుత్వంలో ఐటి మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్న మేకపాటి గౌతం రెడ్డి హఠాన్మరణంతో జరిగిన ఉప ఎన్నిక లో ఆతని సోదరుడు మేకపాటి విక్రమ్ రెడ్డి తొలిసారి శాసనసభ్యుడయ్యారు. తాజా ఎన్నికలలో మరోమారు వైసిపి టిక్కెట్ అందుకున్న విక్రమ్ రెడ్డి పోటీలో ఉన్నారు. అయితే పార్టీ కేడర్ ని పట్టించుకోని తీరు ఇప్పుడు ఆయన ప్రచారం తక్కువగా ఉ ందనిపిస్తోంది, కేవలం జగన్ సర్కారు పథకాలమీదే దృష్టి సారించి ప్రచారం చేస్తున్నారు. అయితే ఆతనిపై ఉన్న ఆరోపణలు ఓట్లకు గండీ కొట్టేలా కనిపిస్తోంది. ఆతనితో పాటు కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తుండటం కొంత కలచి వచ్చే అంశం. అయితే ఆనం వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నట్టు కనిపిస్తోంది.

## ఉదయగిరి లో ఉదయించేదెవరు?



### కాకర్ల సురేష్


మాజి శాసనభ్యుడు మేకపాటి చంద్రశేఖర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా క్రాస్ ఓట్ వేసారంటూ సస్పెండ్ అయ్యాక టిడిపిలో చేరారు. తనకు కచ్చితంగా చంద్రబాబు టిక్కెట్ ఇస్తాడంటూ ప్రచారం చేసుకున్నా, టిడిపి మాత్రం కాకర్ల సురేష్ అనే ఎన్నారైకి టిక్కెట్ ఇచ్చి ఉదయగిరిలో నిలిపింది. దీంతో అలక బూనిన చంద్రశేఖర్ రెడ్డి టిడిపి ప్రచారానికి దూరంగా ఉండటమే కాకుండా తన అన్న రాజమోహన్‌రెడ్డి వైసిపి తరపున బరిలో ఉండటంతో పరోక్షంగా ఆతనికి మద్దతుగా తన అనుచరగణాన్ని తిప్పుతున్నట్టు కనిపిస్తోంది. ఎన్నారైగా సురేష్ డబ్బులు కర్చు పెడుతున్నా బొల్లినేని రామారావు టిక్కెట్ ఆశించి భంగడి ఇప్పుడు సురేష్‌కు మద్దతుగా ప్రచారంలో కనిపించక పోవటం ఓ మైనస్. ప్రజాగళం, ఉమ్మడి మేనిఫెస్టో అద్భుతమని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఇళ్లలో సంతోషాలు వెల్లి విరుస్తాయని ఎన్డీఏ కూటమి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రచారం వేగవంతం చేసారు. సూపర్ సిక్స్‌తో పాటు అభివృద్ధి నినాదం అందుకుని ప్రచారం చేస్తున్నారు.



### మేకపాటి రాజగోపాల్ రెడ్డి

రాజకీయాలలో తనదైన మార్కు చూపించే మేకపాటి రాజగోపాల్ రెడ్డికి వైసిపి టిక్కెట్ కేటాయించింది. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసిన వారెవ్వరినీ ఊర్లో ఉండనివ్వనంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వివాదం అవుతున్నాయి. కాగా రాజగోపాల్ సోదరుడు తెలుగుదేశం నేత చంద్రశేఖర్ రెడ్డి పరోక్ష సహకారంతో పాటు గ్రామాలలో విస్తృతంగా తామిచ్చిన పథకాల అబ్ది దారులే తమని గెలిపిస్తారన్న నమ్మకంతో ప్రచారం చేస్తున్నారు. అర్థికంగా ఇబ్బందులు లేక పోవటం స్థానికంగా ఉన్న కార్యకర్తలకు తోడు ఎంపి అభ్యర్థి సాయి రెడ్డి కలసి కట్టుగా ప్రచారానికి రావటం కొంత కలసి వచ్చే అంశం

## కావలి కి కావలి ఎవ్వడు?



### రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి

ప్రస్తుత శాసనసభ్యుడిగా ఉన్న రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేరు చెప్పగానే స్థానికంగా జరిగిన అవినీతి, దందాలు , అరాచకాలు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అధికార పార్టీ అండతో ఆతని అనుచరులు చెలరేగిపోవటం ఇప్పుడు ఎన్ని కలలో పెద్ద మైనస్‌గా మారింది. అయితే సంక్షేమ పథకాలే తనని గెలిపిస్తాయన్న ధీమాలో ఉన్నారాయన.

### కావ్య కృష్ణ రెడ్డి



సాధారణ కాలేజీ లెక్చరర్ గా ప్రయాణాన్ని ప్రారంభించి ప్రస్తుతం మైనింగ్ కింగ్ గా ఎదిగారు డివి కృష్ణారెడ్డి అలియాస్ కావ్య కృష్ణారెడ్డి, ఎలా ఓలలా తెలుగుదేశం టిక్కెట్ సాధిం చారు.. సామాజిక సేవ చేసిన దాఖలాలు లేవు అయితే నిన్న మొన్నటి వరకు టిడిపి టిక్కెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే కాటం రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలుగు దేశం వీడి వైసిపిలో చేరిపోవటం కొంత ఆందోళన కలిగించే అంశం. ఆతని చూపించే ప్రభావం తెలుగుదేశం ఓటు బ్యాంకుపై చూపించే అవకాశం చాలా ఉంది. కానీ వ్యక్తిగా మంచి పేరు ఉన్న కావ్య కృష్ణ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా మారడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు అయితే ఇండిపెండెంట్లు కూడా ఇరు పార్టీల భవితను మార్చే స్థాయిలో ప్రభావం చూపే ఆస్కారం కనిపిస్తోంది.

## కోవూరు కొత్త అభ్యర్థికే పట్టం



### వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నియోజకవర్గంలో తొలిసారి మహిళా అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పోటీ చేస్తున్నారు. భర్తతో కలసి చేసిన సేవాకార్యక్రమాలు తనకి కలసి వచ్చే అంశం. ఇంటిపేరులో, ఒంటి పేరులో రెడ్డి ఉన్న వారెవరైనా తొలిసారి పోటీ చేస్తే గెలిపించడం ఇక్కడ ప్రజల ఆనవాయితీ కావటం విశేషం

### నల్లప రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి



వరుస విజయాలందుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి వైసిపి సర్కారు వచ్చింది లగాయితూ దందాలు, మట్టి, మాఫియాలను వెనకుండి నడిపించదారన్న అపప్రద ఉంది. ఈ సారి ఓటమినుంచి తప్పించుకోలేరన్నది జనం మాట.


## నెల్లూరు గ్రామీణంలో సైకిల్ పరుగులు



### కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి

కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అనంతరం తెలుగుదేశం పార్టీ లో చేరి టిక్కెట్ సంపాదించి ఈ సారి ఎన్నికలలో పోటీకి దిగారు. సేవా కార్యక్రమాలతో పాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న నేతగా పేరున్న శ్రీధర్ రెడ్డి ప్రచారంలోనూ అందరి అభ్యర్థులకన్నా ముందు ఉన్నారనే చెప్పాలి. అవినీతి మరకలు అంటని నేతగా మంచి పేరు సంపాదించుకున్న శ్రీధర్‌రెడ్డి వైపే ప్రజలు మొగ్గుచూపిస్తున్నారని అనేక సర్వేలు విస్పష్టంగా చెపుతుండటం గమనార్హం. వైసీపీ నేతలు ఎన్ని శవరాజకీయాలు, విన్యాసాలు చేసినా.. ప్రజలు నమ్మే పరిస్థితి లేదంటూ ప్రచారం సాగిస్తున్న ఆయన గెలుపు ఖాయం మెజార్టీపైనే లెక్కలేసుకుంటున్నారు.

### ఆదాల ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్ రెడ్డి ని రంగంలోకి దించాలని వైసిపి భావించినా ఆయన ఎమ్మెల్యే కావటంపై మొగ్గుచూపడంతో ఓటమెరుగని నేతగా ఉన్న ఆయనకి వైసిపి శాసనభకు పోటీ చేసే చాన్సిచ్చింది. ఆర్థికంగా బలమైన నేత అయినప్పటికీ . రాత్రికి రాత్రి యంత్రాలతో లే అవుట్లు. కాలువలు, గుంటలూ పుడ్చివేస్తూ ఆదాల ప్రభాకర్ రెడ్డి అనుచరులు హల్‌చల్ చే యటం.ఇదేమని ప్రశ్నించిన స్థానికులని తీవ్రస్థాయిలో బెదిరించడం. నగరంలోని ముఖ్య కూడళ్లలో విలువైన స్థలాలు ఆక్రమించి విజయ డైరీ పార్లర్లు ఏర్పాటు చేచేసుకోవటం వంటివి ఇబ్మంది పెట్టే అంశాలు. కానీ జగనన్న పథకాలు తనని గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారు. అయితే ఓటమెరగని ఆదాలకు తొలి సారి ముంగిట ఓటమి ఎదురుకాబోతోందన్నది కొందరి మాట.

## కందుకూరులో పాగా వేసేదెవరో?

### ఇంటూరి నాగేశ్వరరావు



బెదిరించడం, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వానికి చరమగీతం పాడి ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిని చేయడమే లక్ష్యం అని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అ భ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ప్రచారం సాగుతోంది.



### అరవింద యాదవ్

కందుకూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మహీధర్‌రెడ్డిని, మార్చి వారం కిందటే పార్టీలో చేరిన పెంచలయ్య యాదవ్ కుటుం బం లో టికెట్ ఇచ్చారు. ఆయన కుమార్తె అరవింద యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. వైసిపి పథకాల మీదే పూర్తిగా ఆధారపడి ఆయన ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా ఇక్కడ నెక్ టు నెక్ ఫైట్ ఉంటుందనిపిస్తోంది.



# చరిత్ర సృష్టించిన రుతురాజ్.. ఒకే ఒక్కడు

సొంతమైదానంలో చెన్నై సూపర్ కింగ్స్కు మరో ఓటమి. చెపాక్ వేదికగా పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో సీఎస్కే ఏడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. గత నాలుగు మ్యాచ్లో చెన్నైకి ఇది మూడో ఓటమి కావడం గమనార్హం. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 162 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (62; 48 బంతుల్లో; 54, 26) టాప్ స్కోరర్.పంజాబ్ స్పిన్నర్లు రాహుల్ చాహర్ (2/16), హర్ప్రీత్ బ్రార్ (2/17) చెరో రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ మూడు వికెట్లు కోల్పోయి 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని సాధించింది. రొసో (43; 23 బంతుల్లో, 54, 26), బెయిర్స్టో (46; 30 బంతుల్లో, 74, 16) మెరువు ఇన్నింగ్స్ ఆడారు. సీఎస్కే బౌలర్లలో శార్దూల్, గ్లీసన్, దూబె తలో వికెట్ తీశారు. కాగా, ఈ మ్యాచ్లో అర్ధశతకం సాధించిన రుతురాజ్ ఆరెంజ్ క్యాప్ను అందుకున్నాడు. పది మ్యాచ్లో 63 సగటుతో 509 పరుగులు చేసి ఈ సీజన్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అయితే ఈ క్రమంలో అతను అరుదైన రికార్డు సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో 500+ స్కోరు సాధించిన చెన్నై సూపర్ కింగ్స్ తొలి కెప్టెన్గా రుతురాజ్ రికార్డులకెక్కాడు.ఈ సీజన్లో సీఎస్కే కెప్టెన్సీ బాధ్యతలను రుతురాజ్ అందుకున్న విషయం తెలిసిందే. అయిదు టైటిళ్లు గెలిచిన ఎంఎస్ ధోనీ స్థానంలో రుతురాజ్ జట్టు పగ్గాలను అందుకున్నాడు. అంచనాలను అందుకుంటూ కెప్టెన్, బ్యాటర్గా నిలకడగా ప్రదర్శన చేస్తున్నాడు. కాగా, సీజన్ ఫస్ట్ హాఫ్లో సత్తాచాటిన సీఎస్కే సెకండ్ హాఫ్లో తడబడుతోంది.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ ప్లేఆఫ్స్ కోసం సీఎస్కే తీవ్ర పోటీ ఎదుర్కొంటుంది.

## టీ20 ప్రపంచ కప్.. టీమిండియాకు

# అమితాబ్ ప్రత్యేక సందేశం




ఐసీసీ టీ20 వరల్డ్కప్ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ టీమిండియాకు ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. ప్రస్తుతం ఆయన తెలుగులో నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' మూవీలోని అశ్వత్థామ అవతారంలో టీ 20 ప్రపంకప్ 2024 కోసం శంఖానాదం మోగింది అంటూ ప్రత్యేక వీడియో ద్వారా భారత క్రికెట్ జట్టుకు స్పెషల్ మెసేజ్ ఇచ్చారు. స్టార్స్పోర్ట్స్ తో కలిసి కల్కి చిత్రం యూనిట్ విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట హల్చల్ చేస్తోంది. క్రికెట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోకండి. విజయం ముందు తలొగ్గొద్దు. ఇది మహా యుద్ధం. ధైర్యంగా ఉండండి. మీ సామర్థ్యాన్ని ప్రదర్శించండి. ప్రతి ఒక్కరూ గర్వపడేలా చేయండి. శత్రువు కళ్లలోకి కళ్లు పెట్టి చూడండి. అప్పుడు దేశం కోసం మీరు సిద్ధమవుతారు అంటూ భారత క్రికెటర్లకు అమితాబ్ పిలుపునిచ్చారు.

## కోహ్లీ, రోహిత్లపై స్టార్స్పోర్ట్స్ ప్రోమో...

# ఓ లుక్కేయండి..!




ఐసీసీ టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై స్టార్స్పోర్ట్స్ ప్రోమో విడుదల చేసింది. వీరిద్దరినీ లెజెండ్స్ అంటూ ప్రశంసిస్తూ వదిలిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో చూసిన క్రికెట్ ఫ్యాన్స్ 'సింప్లీ సూపర్బ్' అంటూ కామెంట్ చేస్తున్నారు.

ఇక జూన్లో జరిగే టీ20 వరల్డ్కప్ కోసం ఇప్పటికే బీసీసీఐ భారత జట్టును ప్రకటించిన విషయం తెసిందే. అయితే, సెలక్టర్లు మ్యాచ్ విన్నర్లను ఎంపిక చేయలేకపోయారని కొందరు మాజీ క్రికెటర్లు, క్రికెట్ అనలిస్టులు పెదవివిరుస్తున్నారు. ముఖ్యంగా రింకూ సింగ్, నటరాజన్ను జట్టులో తీసుకునే ఉంటే బాగుండేదని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

జూన్ 2వ తేదీ నుంచి అమెరికా, వెస్టిండీస్లలో వరల్డ్కప్ జరగనుంది. మొత్తం 20 జట్లు, 5 గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. గ్రూప్-ఏలో భారత్తో పాటు కెనడా, అమెరికా, ఐర్లాండ్, పాకిస్థాన్ ఉన్నాయి. టీమిండియా తన తొలి మ్యాచ్ను న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్తో ఆడనుంది. ఆ తర్వాత జూన్ 9న భారత్-పాక్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. అలాగే 12న అమెరికాతో, 15న కెనడాతో భారత్ తలపడనుంది.

## చరిత్ర సృష్టించిన పంజాబ్..

### ముంబై సరసన!



పంజాబ్ కింగ్స్ సత్తాచాటుతోంది. కాస్త ఆలస్యమైనా ఎట్టకేలకు తిరిగి గెలువు బాట పట్టింది. వరుసగా రెండు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి ఎగబాకింది. ప్లేఆఫ్స్ అవకాశాలను పంజాబ్ సజీవంగా ఉంచుకుంది. అయితే చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో గెలిచిన పంజాబ్ అరుదైన రికార్డు సాధించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 162 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (62; 48 బంతుల్లో; 54, 26) టాప్ స్కోరర్. పంజాబ్ స్పిన్నర్లు రాహుల్ చాహర్ (2/16), హర్ప్రీత్ బ్రార్ (2/17) చెరో రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ మూడు వికెట్లు కోల్పోయి 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని సాధించింది.

రొసో (43; 23 బంతుల్లో, 54, 26), బెయిర్స్టో (46; 30 బంతుల్లో, 74, 16) మెరువు ఇన్నింగ్స్ ఆడారు. సీఎస్కే బౌలర్లలో శార్దూల్, గ్లీసన్, దూబె తలో వికెట్ తీశారు. కాగా, ఈ క్రమంలో సీఎస్కేపై నెగ్గిన పంజాబ్ కింగ్స్ అరుదైన ఘనత అందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్పై వరుసగా అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా ముంబై ఇండియన్స్తో సమంగా పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. 2021 సీజన్ నుంచి సీఎస్కేతో ఇప్పటివరకు అయిదు మ్యాచ్లు ఆడిన పంజాబ్ అన్నింట్లోనూ విజయఢంకా మోగించింది. 2018-19 మధ్య సీఎస్కేపై ముంబై ఇండియన్స్ కూడా వరుసగా అయిదు మ్యాచ్లో నెగ్గింది. ముంబై, పంజాబ్ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ క్యాపిటల్స్ (వరుసగా 4 విజయాలు, 2020-21), రాజస్థాన్ రాయల్స్ (వరుసగా 4 విజయాలు, 2021-23) ఉన్నాయి. అంతేగాక పంజాబ్ కింగ్స్ మరో రికార్డు నెలకొల్పింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ను అత్యధిక సార్లు ఓడించిన రెండో జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ (5), పంజాబ్ కింగ్స్ (4), కోల్కతా నైట్ రైడర్స్ (3) టాప్లో ఉన్నాయి.

# ధోనీ..ఇది కరెక్ట్ కాదు! అతను కూడా ఓ స్టార్ ప్లేయరే

చెపాక్ వేదికగా పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ ఏడు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. గత నాలుగు మ్యాచ్లో చెన్నైకి ఇది మూడో ఓటమి కావడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 162 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (62; 48 బంతుల్లో; 54, 26) టాప్ స్కోరర్.


పంజాబ్ స్పిన్నర్లు రాహుల్ చాహర్ (2/16), హర్ప్రీత్ బ్రార్ (2/17) చెరో రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ మూడు వికెట్లు కోల్పోయి 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని సాధించింది. రొసో (43; 23 బంతుల్లో, 54, 26), బెయిర్స్టో (46; 30 బంతుల్లో, 74, 16) మెరువు ఇన్నింగ్స్ ఆడారు. సీఎస్కే బౌలర్లలో శార్దూల్, గ్లీసన్, దూబె తలో వికెట్ తీశారు.

అయితే సీఎస్కే ఇన్నింగ్స్లో ఎంఎస్ ధోనీ వ్యవహరించిన తీరు తీవ్రచర్చకు దారి తీసింది. స్టార్ క్రికెటర్ డారిల్ మిచెల్ను ధోనీ అవమానించాడని నెట్టింట విమర్శలు వస్తున్నాయి. అసలేం జరిగిందంటే.. 11 బంతులు ఎదుర్కొన్న ధోనీ 15 పరుగులు చేసి ఇన్నింగ్స్ చివరి బంతికి రనౌటయ్యాడు. అయితే అర్షదీప్ సింగ్ వేసిన ఆఖరి ఓవర్లో అన్ని బంతుల్ని ధోనీనే ఎదుర్కొన్నాడు. సింగిల్కు అవకాశం వచ్చినా ప్రయత్నించలేదు.మూడో బంతికి ధోనీ డీప్ కవర్ మీదుగా షాట్ ఆడాడు. దీంతో మరో ఎండ్లో ఉన్న డారిల్ మిచెల్ సింగిల్ కోసం అవతల క్రీజు వరకు వచ్చాడు. కానీ ధోనీ సింగిల్కు నిరాకరించాడు. వెంటనే మిచెల్ తిరిగి నాన్స్ట్రైకింగ్కు పరుగు తీశాడు. ఫీల్డర్ బంతిని త్రో వేసే సమయంలోపే మిచెల్ రెండు పరుగులు పూర్తి చేసినా, ధోనీ సింగిల్కు రాకపోవడం గమనార్హం. ఆ తర్వాత నాలుగో బంతికి పరుగులేమి చేయని ధోనీ అయిదో బంతికి సిక్సర్ బాదాడు.దీనిపై మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు.

"ఎంఎస్ ధోనీకి అభిమానులు ఎక్కువగా ఉంటారు కాబట్టి, కచ్చితంగా సిక్సర్ గురించి మాట్లాడతారు. అతన్ని ప్రజలు ఎంతో ప్రేమిస్తారు. అతను ఆడిన ఇన్నింగ్స్ను చూస్తే తన నుంచి మరిన్ని ఆశించాలనిపిస్తుంది. అయితే ధోనీ సింగిల్కు నిరాకరించాల్సింది కాదు. ఇది టీమ్ గేమ్. జట్టు ఆటలో అలా చేయకూడదు. మరో ఎండ్లో ఉన్న వ్యక్తి అంతర్జాతీయ క్రికెటర్. అతను బౌలర్ అయితే, ఫర్వాలేదనకుకోవచ్చు. జడేజా, మిచెల్తో ధోనీ ఇలా చేశాడు. అలా చేయాల్సిన అవసరం లేదు" పఠాన్ అన్నాడు.



## ఆ వ్యూహమే ధోనీకి వరంగా మారింది



42 ఏళ్ల వయసులోనూ మహేంద్ర సింగ్ ధోనీ ధనాధన్ షాట్లతో, మెరువు వికెట్ కీపింగ్తో అలరిస్తున్నాడు. అంతేగాక ఆఖర్లో బ్యాటింగ్కు వచ్చి మ్యాచ్ను మలువుతిప్పే పరుగులు సాధిస్తున్నాడు. ఐపీఎల్-2024లో బెస్ట్ బ్యాటింగ్ ఏవరేజ్ బ్యాటర్గా మహీ 110 సగటుతో టాప్లో ఉన్నాడు. ఇక అత్యుత్తమ బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ జాబితాలోనూ 229తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.అయితే ధోనీ ఇలా గొప్ప ప్రదర్శన చేయడానికి గల కారణాలను మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ విశ్లేషించాడు. చెన్నై సూపర్ కింగ్స్ వ్యూహాలతో ధోనీకి స్వేచ్ఛ వచ్చిందని అన్నాడు. ఓ బ్యాటర్ 20-25 బంతులు ఎదుర్కొంటే బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాలని, కానీ పది బంతులు ఆడితే స్వేచ్ఛగా బ్యాటును ఝుళిపించవచ్చని గంభీర్ చెప్పాడు. ఈ ప్రణాళికతోనే ధోనీ ఇంపాక్ట్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడని వివరించాడు. "ధోనీ ఎనిమిది నుంచి పది బంతులు ఎదుర్కోవడం సీఎస్కే వ్యూహం. ఇది ధోనీకి స్వేచ్ఛను ఇస్తుంది. ప్రతి జట్టుకు భిన్నమైన ప్రణాళికలు ఉంటాయి. ఈ వ్యూహాన్ని చెన్నై సూపర్ కింగ్స్ గత రెండు-మూడేళ్లుగా అమలు చేస్తోంది. ఈ ఫ్రీడమ్ ధోనీని ఇంపాక్ట్ ఇన్నింగ్స్ ఆడేలా చేస్తోంది. మీరు 20-25 బంతులు ఎదుర్కొంటే బాధ్యతాయుతంగా ఆడాల్సి ఉంటుంది. కానీ కేవలం ఎనిమిది నుంచి పది బంతులు ఆడాల్సి వస్తే.. మనకు నచ్చిన శైలిలో స్వేచ్ఛగా ఆడవచ్చు" అని గంభీర్ పేర్కొన్నాడు. ఓ ఆటగాడు విఫలమవ్వడానికి కారణం తన స్థానంపై అభద్రత భావమే అని గంభీర్ అన్నాడు. "ఆటగాళ్ల వైఫల్యానికి ప్రధాన కారణం అభద్రత అని భావిస్తాను. అంతేకానీ సామర్థ్యం గురించి కాదు. మీకు సామర్థ్యం లేకపోతే ఫస్ట్ క్లాస్ క్రికెట్, ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్ స్థాయికి చేరుకోలేరు. కాబట్టి ఆటగాళ్లకు భద్రతా భావంతో ఉండే డ్రెస్సింగ్ రూమ్ ఉండాలి. అంటే సంతోషంగా ఉండే డ్రెస్సింగ్ రూమ్ ఉండాలి. అలా ఉంటే విజయాలు సాధించవచ్చు" అని గంభీర్ తెలిపాడు. కాగా, గంభీర్ కేకేఆర్ జట్టుకు మెంటార్గా బాధ్యతలు వహిస్తున్నాడు.

# విరాట్ కోహ్లీని విమర్శించే స్థాయి మీకు ఉందా..? ఏబీ డివిలియర్స్ ఫైర్!




ఐపీఎల్ 2024 సీజన్లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడుతూ విమర్శలు గుప్పిస్తున్న క్రికెట్ విశ్లేషకులపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అసలు విరాట్ కోహ్లీని విమర్శించే స్థాయి ఉందా? అని ప్రశ్నించాడు. అతను ఆడిన మ్యాచ్లో సగం అయినా ఆడారా? అని నిలదీసాడు.

ఐపీఎల్ 2024 సీజన్లో నిలకడగా ఆడుతున్న విరాట్ కోహ్లీ 10 మ్యాచ్లో 500 పరుగులు చేశాడు. అయితే ఆర్సీబీ మాత్రం వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ స్ట్రైక్రేట్పై విమర్శలు వచ్చాయి. అతని స్లో బ్యాటింగ్ కారణంగానే ఆర్సీబీ విజయాలు అందుకోలేకపోయిందని కొందరు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. ఈ విమర్శలకు కోహ్లీ తన బ్యాట్తోనే బదులిచ్చినా.. తాజా డివిలియర్స్ ఘాటుగా స్పందించాడు.

'ఈ సీజన్లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్ విరాట్ కోహ్లీ. రుతురాజ్ గైక్వాడ్ ఆరెంజ్ క్యాప్ అందుకునే వరకు విరాట్ కోహ్లీనే అగ్రస్థానంలో ఉన్నాడు. అలాంటి కోహ్లీ స్ట్రైక్రేట్పై విమర్శలు రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సీజన్ ప్రారంభం నుంచి ఇవే మాటలు విని విసిగిపోయా. ఈ విమర్శలపై ఘాటుగా స్పందించాలని భావించా. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లలో విరాట్ కోహ్లీ ఒకడు.

అతని గణంకాలను చూస్తేనే ఈ విషయం స్పష్టమవుతోంది. కానీ అతని స్ట్రైక్రేట్ను విమర్శిస్తున్న చాలా మంది క్రికెట్ విశ్లేషకులు.. కోహ్లీ ఆడిన మ్యాచ్లో పావు వంతు కూడా ఆడి ఉండరు. ఆట పట్ల వారికి సరైన అవగాహన లేదు. అసలు ఎన్ని మ్యాచ్లు ఆడారు? ఐపీఎల్లో ఎన్ని శతకాలు చేశారు?' అని డివిలియర్స్ ప్రశ్నించాడు.ఐపీఎల్ 2024 సీజన్లో ఆర్సీబీ 10 మ్యాచ్లు ఆడి మూడు మాత్రమే గెలిచింది. అత్యంత తక్కువ రనట్ ఉండటంతో పాయింట్స్ టేబుల్లో అట్టడుగు స్థానంలో నిలిచింది.

## లక్నోకు బ్యాడ్ న్యూస్: స్టార్ ప్లేయర్ దూరం

లక్నో సూపర్ జెయింట్స్కు బిగ్ షాక్. తమ జట్టు స్పీడ్గన్ మయాంక్ యాదవ్ ఈ సీజన్ మొత్తానికి దూరం కానున్నాడని తెలుస్తోంది. పొత్తి కడుపు కండరాల గాయం కారణంగా అతను మిగిలిన మ్యాచ్లకు అందుబాటులో ఉండడని సమాచారం. అరంగేట్ర మ్యాచ్లోనే 155 కి.మీ వేగం, వైవిధ్యంతో బంతులు సంధిస్తూ మయాంక్ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్లో ఆడింది నాలుగు మ్యాచ్లే అయినప్పటికీ భవిష్యత్ స్టార్గా మంచి గుర్తింపు పొందాడు.

పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్లో మయాంక్ యాదవ్ మూడు వికెట్ల చొప్పున పడగొట్టి సత్తాచాటాడు. కానీ ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో అతను గాయపడ్డాడు. ఒకే ఓవర్ బౌలింగ్ వేసి మైదానాన్ని వీడాడు. పొత్తి కడువు కండరానికి గాయమవ్వడంతో దాదాపు మూడు వారాల పాటు ఆటకు దూరమయ్యాడు.

తిరిగి కోలుకుని ఇటీవల ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో పునరాగమనం చేశాడు. కానీ మయాంక్ మరోసారి గాయపడ్డాడు. దీంతో మయాంక్ ఈ సీజన్లో మిగిలిన మ్యాచ్లకు అందుబాటులో ఉండటం అనుమానమే అని తెలుస్తోంది. అయితే మయాంక్కు ఫాస్ట్ బౌలింగ్ కాంట్రాక్ట్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. బీసీసీఐ కాంట్రాక్ట్ పొందితే అతను ఎన్సీఏలో మెరుగైన చికిత్స తీసుకోవచ్చు. ఉమ్రాన్ మాలిక్, విద్వత్ కావేరప్ప, వైశక్ విజయ్కుమార్, యశ్ దయాల్, ఆకాశ్ దీప్ వంటి పేసర్లకు బీసీసీఐ ఫాస్ట్ బౌలింగ్ కాంట్రాక్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే.

ప్లేఆఫ్స్ రేసు ఆసక్తికరంగా సాగుతున్న ఈ సమయంలో మయాంక్ దూరమవ్వడం లక్నోకు తీవ్ర ఎదురుదెబ్బే. పరుగులను కట్టడి చేయడంతో పాటు వికెట్లను పడగొట్టే మయాంక్ జట్టు లేకపోవడం ఎల్ఎస్జీ ప్రతికూలాంశమే. కాగా, ఈ సీజన్లో ఇప్పటివరకు 10 మ్యాచ్లు ఆడిన లక్నో సూపర్ జెయింట్స్ ఆరింట్లో నెగ్గి 12 పాయింట్లు సాధించింది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికీ లక్నో టాప్-4లోనే ఉన్నప్పటికీ ప్లేఆఫ్స్కు చేరాలంటే టఫ్ ఫైట్ ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# ఇదెక్కడి పిచ్చిరా అయ్యా.. కోహ్లీని అధిగమించాడని తిడుతారా..?

ఐపీఎల్ 2024 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దుమ్మురేపుతున్నాడు. సూపర్ బ్యాటింగ్తో ఇప్పటికే 509 పరుగులు చేసిన అతను ఆరెంజ్ క్యాప్ హోల్డర్గా కొనసాగుతున్నాడు. పంజాబ్ కింగ్స్తో బుధవారం జరిగిన మ్యాచ్లో రుతురాజ్ గైక్వాడ్(48 బంతుల్లో 5 ఫోర్లతో 2 సిక్సతో 62) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.

ఈ ఇన్నింగ్స్తో విరాట్ కోహ్లీ(500)ని వెనక్కినెట్టి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. పంజాబ్తో మ్యాచ్లో రుతురాజ్ 53 పరుగులు చేసేవరకు విరాట్ కోహ్లీ ఆరెంజ్ క్యాప్ హోల్డర్గా కొనసాగాడు. అతన్ని వెనక్కినెట్టి రుతురాజ్ అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పటి వరకు 10 మ్యాచ్లు ఆడిన రుతురాజ్ గైక్వాడ్ 63.62 యావరేజ్ 146.68 స్ట్రైక్రేట్తో 509 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ 10 మ్యాచ్లో 71.42 సగటు 147.49 స్ట్రైక్రేట్తో 500 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

అయితే కోహ్లీని అధిగమించి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్న రుతురాజ్ గైక్వాడ్పై సోషల్ మీడియా వేదికగా కొందరు ఆకతాయిలు బండ బూతులు తిడుతున్నారు. తమ అభిమాన ఆటగాడైన కోహ్లీనే అధిగమిస్తావా? అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. ఇన్స్టాగ్రామ్ వేదికగా అతని పోస్ట్ కింద కామెంట్ సెక్షన్లో బండబూతులు తిడుతున్నారు. ఫిక్సర్, అంటూ రాయలేని పదాలతో కామెంట్ చేస్తున్నారు.ఈ కామెంట్స్ను చూసిన ఫ్యాన్స్.. 'ఇదెక్కడి పిచ్చిరా అయ్యా.. కోహ్లీని అధిగమించాడని తిడుతారా..? 'అంటూ మండిపడుతున్నారు. విరాట్ కోహ్లీ పరువు తీయకండని సూచిస్తున్నారు.

ఐపీఎల్ చరిత్రలో 500+ స్కోరు సాధించిన చెన్నై సూపర్ కింగ్స్ తొలి కెప్టెన్గా రుతురాజ్ గైక్వాడ్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్లో సీఎస్కే కెప్టెన్సీ బాధ్యతలను రుతురాజ్ అందుకున్న విషయం తెలిసిందే. అయిదు టైటిళ్లు గెలిచిన ఎంఎస్ ధోనీ స్థానంలో రుతురాజ్ జట్టు పగ్గాలను అందుకున్నాడు. అంచనాలను అందుకుంటూ కెప్టెన్, బ్యాటర్గా నిలకడగా ప్రదర్శన చేస్తున్నాడు. కాగా, ఈ సీజన్ ఫస్ట్ హాఫ్లో సత్తాచాటిన సీఎస్కే సెకండ్ హాఫ్లో తడబడుతోంది.



## మే3న ఆ ఒక్కటీ అడక్కు
## థియేటర్స్‌లో చూద్దాం హాయిగ్వాకుందాం



కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తున్నారు. స్టార్ రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరో అడివి శేష్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. అల్లరి నరేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ స్టేజ్ లో, ఇన్ని సంవత్సరాలు పరిశ్రమలో ఉన్నానంటే కారణం మా నాన్నగారు. ఆయన వున్నన్ని రోజులు నాతో సినిమాలు చేసి, హిట్లు ఇచ్చి, నన్ను సక్సెస్ ఫుల్ యాక్టర్ ని చేశారు. ఆయన లేనప్పుడు కూడా ఆయన టైటిల్ ఇచ్చి ఈ సినిమాతో బ్లెస్ చేస్తున్నారు. ఇది బరువుగా, భాధ్యతగా ఫీలౌతున్నాను. తప్పకుండా ఆ మంచి పేరుని కాపాడతానని మాటిస్తున్నాను. ఈ వేడుకు వచ్చిన శేష్ గారికి, రవిగారికి, విజయ్ కనకమేడల, విజయ్ బిన్నీ, దేవాకట్టా గారికి పేరుపేరునా ధన్యవాదాలు. దర్శకుడిగా మల్లి అంకంకు ఇది మొదటి సినిమా. చాలా కాలంగా దర్శకుడు కావాలనే కలగని, ఎంతో హార్డ్ వర్క్ చేసి ఈ సినిమా చేశారు. చాలా మంది కొత్త దర్శకులతో పని చేశాను. దాదాపు 32 మంది కొత్త దర్శకులని పరిచయం చేశాను. 31 మంది రిలీజ్ కి ముందు టెన్షన్ పడ్డారు. ఒక్క మల్లి గారు మాత్రం చాలా కూల్ గా నవ్వుతూ వున్నారు( నవ్వుతూ). అసలు టెన్షన్ అనే మాటే ఆయన డిక్షనరీలో లేదు. నిజంగా అది గ్రేట్ గిఫ్ట్. ఈ సినిమాతో పరిశ్రమకి రాజీవ్ గారు లాంటి మంచి నిర్మాత పరిచయం అవుతున్నారు. ఇలాంటి నిర్మాతలు పరిశ్రమకు చాలా అవసరం. ఈ సినిమా పెద్ద విజయం సాధించి, ఆయన మరో పది చిత్రాలు నిర్మించి, మరో పదిమందికి పని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

## ది ఇండియన్ స్టోరి ప్రీ రిలీజ్



రాజ్ భీమ్ రెడ్డి, జరా ఖాన్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా ది ఇండియన్ స్టోరి. చమ్మక్ చంద్ర, ముక్తార్ ఖాన్, రామరాజు, సమీర్, సి.వి.ఎల్ నరసింహారావు, అనంత్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ది భీమ్ రెడ్డి క్రియేషన్స్ బ్యానర్ పై రాజ్ భీమ్ రెడ్డి నిర్మించారు. మన సమాజంలో మత సామరస్యం ఉండాలనే మంచి సందేశంతో అన్ని కమర్షియల్ అంశాలు కలిపి ఈ సినిమాను రూపొందించారు దర్శకుడు ఆర్ రాజశేఖర్ రెడ్డి. రేపు ఈ సినిమా గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ మెంబర్స్ కు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఆర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ – అన్ని మతాలూ సమానమే. మనుషులంతా ఒక్కటే అనే మంచి కాన్సెప్ట్ తో ది ఇండియన్ స్టోరి సినిమాను రూపొందించాం. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థంతో మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈ విషయాన్ని మా మూవీలో చర్చించాం. దీంతో మేము చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మా టీమ్ కు హెచ్చరికలు చేశారు. మాపై కేసులు పెట్టారు. దాడులు చేసేందుకు ప్రయత్నించారు. అయినా మేము భయపడకుండా సినిమాను రిలీజ్ కు తీసుకొస్తున్నాం. మా సినిమాలో సందేశం ఉన్నా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయి.

## విడుదలకు సిద్ధంగా
## కౌసల్య తనయ రాఘవ

ఫీల్ గుడ్, వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి ఓ మంచి గ్రామీణ ప్రేమ కథా చిత్రంగా రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి హీరో హీరోయిన్ల గా నటించిన కౌసల్య తనయ రాఘవ అనే మూవీ రాబోతోంది. ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై కుటుంబమంతా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది . ఒక మనిషికి మనిషి ఇచ్చే విలువలు మీద, ఒక మనసుకి ఇంకొక మనసు మీద ఉండే నిజమైన ప్రేమ మీద 1980 వ సంవత్సరం నేపథ్యంలో జరిగే ఓ అందమైన కుటుంబ ప్రేమ కథే ఈ కౌసల్య తనయ రాఘవ. అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పాటలను మ్యాంగో మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్లో రిలీజ్ చేయగా మంచి స్పందన వచ్చింది. ఈ కౌసల్య తనయ రాఘవ షూటింగ్ అంతా పాలకొండ పరిసర ప్రాంతాల్లో పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చివరి దశలో ఉంది. మరి కొన్ని రోజుల్లో ఈ సినిమాకి సంబంధించి రిలీజ్ డేట్ని మేకర్లు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి రాజేష్ రాజ్ తేలు సంగీతమందించగా.. యోగి రెడ్డి కెమెరామెన్గా పని చేశారు. శ్రీ కృష్ణ ప్రసాద్ ఎడిటర్గా బాధ్యతలు నిర్వర్తించగా.. అర్జిత్ అజయ్ సాహిత్యాన్ని అందించారు.



## హరి హర వీర మల్లు మొదటి భాగం టీజర్



భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన కథనాయకులలో పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన నటించిన సినిమా వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో ఉండే సందడే వేరు. పవన్ కళ్యాణ్ చిత్రానికి సంబంధించిన చిన్న వార్త కూడా పండుగ వాతారణాన్ని తలపిస్తుంది. అలాంటి పవన్ కళ్యాణ్ తన కెరీర్లో మొదటిసారిగా 'హరి హర వీర మల్లు' అనే పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ సినిమాలో నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట మరియు మచిలీపట్నం ఓడరేవు వంటి భారీ సెట్లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. వీరమల్లుగా వెండితెరపై పవన్ కళ్యాణ్ సాహసాలను చూడటం కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులు ఫలించాయి. తాజాగా నిర్మాతలు ఓ తీపి కబురు చెప్పారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రానుందని ప్రకటిస్తూ, మొదటి భాగం నుండి టీజర్ను విడుదల చేశారు. మొదటి భాగం హరి హర వీర మల్లు పార్ట్–1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ధర్మం కోసం యుద్ధం అనేది ఉపశీర్షిక.పేదలు దోపిడీకి గురవుతూ, ధనవంతులు మరింత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో.. న్యాయం కోసం యుద్ధం చేసే ఒంటరి యోధుడుగా పవన్ కళ్యాణ్ పోషిస్తున్న 'హరి హర వీర మల్లు' పాత్రను టీజర్ లో చూపించారు. హరి హర వీర మల్లు పాత్ర తీరుని తెలుపుతూ బలమైన సంభాషణలు, ఆ సంభాషణలకు తగ్గట్టుగా అద్భుతమైన దృశ్యాలతో టీజర్ ను రూపొందించిన తీరు కట్టిపడేసింది. కళ్ళు చెదిరే విజువల్స్, భారీ సెట్లు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అద్భుతమైన నేపథ్య సంగీతంతో థియేటర్లలో ఒక గొప్ప అనుభూతిని అందించనున్నట్లు టీజర్ స్పష్టం చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఇప్పటికే కంచె, గౌతమిపుత్ర శాతకర్ణి, మణికర్ణిక వంటి చిరస్మరణీయ విజయవంతమైన చిత్రాలను అందించారు. అణచివేతదారులకు వ్యతిరేకంగా, తమ దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడిన యోధులను ఆయా చిత్రాలలో చూపించారు. హరి హర వీర మల్లు కూడా అలాంటి యోధుడి కథే. అతడు సంపన్నులు, కుటిల పాలకుల నుండి దోచుకొని.. పేద ప్రజలకు న్యాయం చేయడానికి సహాయం చేస్తాడు. అందుకే అతను పేదల పాలిట దేవుడయ్యాడు.

## ఓ మంచి ఘోస్ట్ కాన్సెప్ట్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్

దెయ్యం సినిమా అంటే జనాల్లో ఓ రకమైన ఇంట్రెస్ట్ చూస్తుంటాం. అన్ని వర్గాల ఆడియన్స్ ఘోస్ట్ సినిమాలను ఇష్టపడుతుంటారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా హార్రర్ మూవీస్ ఎంజాయ్ చేస్తుంటారు. ఇక హార్రర్ సినిమాల్లో కూడా వైవిద్యం చూపిస్తే ఆ మూవీ సూపర్ హిట్ సాధించి నట్లే. సరిగ్గా అదే ఫార్ములాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది మూవీ. హార్రర్ సన్ని వేశాలకు హాస్యం జోడించి నేటితరం ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్తగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. మార్కెట్ నెట్వర్క్స్ బ్యానర్పై హాస్యభరితమైన హార్రర్ సినిమాగా ఓ మంచి ఘోస్ట్ రానుంది. ఈ చిత్రంలో ప్రముఖ కమెడియన్ వెన్నెల కిషోర్, నందితా శ్వేత, షకలక శంకర్, నవమి గాయక్, నవీన్ నేని, రజత్ రాఘవ్, హాస్యనటుడు రఘుబాబు కీలక పాత్రల్లో నటిస్తుండగా.. శంకర్ మార్తాండ్ దర్శక త్వం వహిస్తున్నారు. డా.అబినికా ఇనాబతుని నిర్మాణ బాధ్యతలు చేపట్టగా.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తు న్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ సాంగ్ లిరికల్ వీడియో ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ తెచ్చుకోగా.. తాజాగా వదిలిన గ్లింప్స్, కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేశాయి. ఓ మంచి ఘోస్ట్ కాన్సెప్ట్ పోస్టర్ లో సినిమా థీమ్ ఎలా ఉంటుందనే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రధాన నటులు దెయ్యాన్ని చూడటం, వారి ముఖాల్లో ఏదో తెలియని భయం కనిపిస్తుండటం చూపించి సినిమాపై ఆసక్తి రేకెత్తించారు. ఈ పోస్టర్లో దెయ్యం యొక్క నీడ కూడా మనం చూడొచ్చు.



## 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ నటి అవార్డును సొంతం చేసుకున్న కామాక్షి భాస్కర్ల

ప్రతిష్టాత్మకంగా న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో ఉత్తమ నటి అవార్డును సొంతం చేసుకోవటంపై హీరోయిన్ డా.కామాక్షి భాస్కర్ల సంతోషంగా ఉన్నారు. గత ఏడాది విడుదలై ఘన విజయం సాధించిన మా ఊరి పొలిమేర 2లో లక్ష్మీ అనే పాత్రలో ఆమె చూపించిన ఇన్టెన్స్ నటన కుగానూ ఆమెకు ఈ గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా కామాక్షి భాస్కర్ల ఇంతటి విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు, అవకాశం ఇచ్చిన చిత్ర యూనిట్కు ధన్యవాదాలను తెలియజేశారు. అలాగే అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన ఈ సినిమా ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఎంపిక కావటం విశేషం. మా ఊరి పొలిమేర 2 సినిమాలో నట నకుగానూ నాకు ఉత్తమ నటిగా అవార్డు రావటం నాకు థ్రిల్లింగ్గా అనిపించింది. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన జ్యూరీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ అవార్డ్ నటిగా నా బాధ్యతను మరింతగా పెంచింది. ఈ సంద ర్భంగా సమహార థియేటర్ లో నాకు నటనను నేర్పించిన నా గురువుగారు రత్న శేఖర్గారికి, నీజర్ కబిగారికి ధన్య వాదాలు తెలియజేసుకుంటున్నాను. నాపై ఇంత ప్రేమాభిమానాలు చూపించిన ప్రేక్షకులకు థాంక్స్. నాకు సపోర్ట్ చేసి, ఈ అవార్డు రావటానికి కారణమైన ప్రతీ ఒక్కరికీ దీన్ని అంకితమిస్తున్నాను అని పేర్కొన్నారు కామాక్షి భాస్కర్ల. ఇదే సంద ర్భంలో మా ఊరి పొలిమేర 2లో తను చేసిన పాత్ర గురించి, సినిమా గురించి కామాక్షి మాట్లాడుతూ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధి స్తుందనే నమ్మకం మాకుంది. అయితే అవార్డులు వస్తాయని మేం ఊహించలేదు.



## కృష్ణమ్మ సమర్పకుడిగా కొరటాల శివగారికి పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను

వెర్సటైల్ హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం కృష్ణమ్మ. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మించారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్మెంట్స్ సినిమాను మే 10న



భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, స్టార్ డైరెక్టర్స్ కొరటాల శివ, అనీల్ రావిపూడి, గోపీచంద్ మలినేని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజమౌళి, కొరటాల శివ, అనీల్ రావిపూడి, గోపీచంద్ మలినేని చేతుల మీదుగా కృష్ణమ్మ ట్రైలర్ విడుదలైంది. ఈ సందర్భంగా.... చిత్ర సమర్పకుడు కొరటాల శివ మాట్లాడుతూ రాజమౌళిగారికి స్పెషల్ థాంక్స్. గోపీ, అనీల్కి థాంక్స్. కృష్ణమ్మ సినిమా కథ వినమని నిర్మాత కృష్ణ చెప్పగానే డైరెక్టర్ గోపాలకృష్ణ వచ్చి కథ చెప్పాడు. వినగానే ఈ సినిమాలో నేను భాగం అవుతానని చెప్పాను.

## ఫిలిం ఛాంబర్ లో సర్పంచ్ ప్రారంభోత్సవం

జ్ఞాన ఆర్ట్స వారి ప్రేక్షక ఫిలిమ్స్ బ్యానర్ పై జట్టి రవికుమార్ .. దర్శకుడిగా వ్యవహరిస్తూ నిర్మిస్తున్న చిత్రం సర్పంచ్ ప్రారంభోత్సవ వేడుకలు నేడు ఫిలిం ఛాంబర్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయినపల్లి హనుమంతరావు గారు సీతారామస్వామి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ పెండ్యాల సత్యనారాయణ గారు, హైకోర్టు అడ్వకేట్ కుడికాల ఆంజనేయులుగారు, బి. రమేష్, అంజనీ, జట్టి రజిత, అక్షర జ్ఞాన, అనోగ్న, జ్ఞాన సిద్ధార్థ, అంబేద్కర్ శాస్త్రి, బంటు ప్రవీణ్, పోతరాజు, ప్రశాంత్, సంపత్, బంటు ఆశ్రీత, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నిర్మాత, దర్శకుడు జట్టి రవికుమార్ మాట్లాడుతూ : మనిషిని ముందుండి నడిపించేది జ్ఞానం అందుకని జ్ఞాన ఆర్ట్స అని అదేవిధంగా సినిమా సక్సెస్ కి కారణం ప్రేక్షకుడు అందుకని జ్ఞాన ఆర్ట్స వారి ప్రేక్షక ఫిలింస్ అని పెట్టాం.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044